సాక్షి 24|7

మంచిర్యాల

సోమవారం 21-8-2017

“మంచిర్యాలలో భూ సమస్యల పరిష్కారానికి కొంత సమయం పడుతుంది. ఒక వ్యక్తి పేరు మీదనే 57 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిసింది. ప్రభుత్వ భూములను కాపాడేందుకు యంత్రాంగం కృషి చేస్తోంది. వారం రోజుల్లో ఫలితాలు కనిపిస్తాయి

– ఈ నెల 18న ఆదిలాబాద్ జెడ్పీ సమావేశంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్”

నడిపెల్లి లక్ష్మణ్‌రావు @ 57.04 ఎకరాలు

- సర్కారీ భూమి 324 సర్వే నంబరులో పేరు.. పట్టాభూమిగా రికార్డు
- గ్రామ పహాణిలో వెల్లడి.. ఇదే అంశాన్ని జెడ్పీలో ప్రస్తావించిన కలెక్టర్
- ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో 324లోని సర్కారీ, లావాని పట్టా భూములు
- మునిసిపాలిటీలోని కీలక నేత హస్తం.. కొనసాగుతున్న విజిలెన్స్ విచారణ
- త్వరలోనే నిజాలు తెలుస్తాయంటున్న రెవెన్యూ అధికారులు

సాక్షి ఎక్స్‌క్లూజివ్




ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు

సాక్షి, మంచిర్యాల:

ఒకే వ్యక్తి పేరిట ప్రభుత్వానికి చెందిన 57 ఎకరాల భూమి ఉన్నట్లు స్వయంగా కలెక్టర్ ఆర్.వీ.కర్ణన్ చేసిన వ్యాఖ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో చర్చనీయాంశమైంది. ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై చర్చిస్తున్న సమయంలో ఆయన చెప్పిన మాటలతో ఆక్రమణదారుల గుండెల్లో గుబులు మొదలైంది. జిల్లా వ్యాప్తంగా వందలాది ఎకరాల సర్కారు భూమి గత దశాబ్దకాలంగా ఆక్రమణలకు గురై చేతులు మారిన పరిస్థితుల్లో భూ ఆక్రమణలపై కలెక్టర్ దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమే. ఈ నేపథ్యంలో కలెక్టర్ చెప్పిన 57 ఎకరాల భూమిపై ‘సాక్షి’ జరిపిన క్షేత్రస్థాయి పరిశీలనలో పలు ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. సర్కారు స్థలంగా పేరున్న 324 సర్వే నంబర్‌లోని 57 ఎకరాలు చనిపోయిన ఓ వ్యక్తిని పట్టాదారుగా చూపిస్తూ రికార్డులకు ఎక్కడం ఇక్కడ విచిత్రం.

పాత మంచిర్యాలకు చెందిన దివంగత ప్రముఖుడి పేరుతో...

తెలంగాణలో భూ యజమానులను తేల్చేది పహాణీ రికార్డులే. భూమి రికార్డుల వివరాల ప్రకారం మంచిర్యాల గ్రామ పరిధిలోని ఫస్లి 1427 కింద ‘324అ’ సర్వే నంబర్‌లో 57.04 ఎకరాల భూమి పాత మంచిర్యాల - మిగతా 2లో▶


తెలంగాణ ప్రభుత్వం

Print Date

సర్వేనంబర్ ‘324 అ’లో నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద 57.04 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లు చూపుతున్న గ్రామ పహాణి

గనిలో కార్మికుడి దుర్మరణం


రత్న రాజయ్య మృతదేహం ►

- ఎస్సార్పీ–3లో మీద పడ్డ టబ్బులు
- అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం : కార్మిక సంఘాలు

శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఎస్సార్పీ 3 గని ప్రమాదంలో కోల్‌ఫిల్లర్ రత్న రాజయ్య(57) దుర్మరణం చెందాడు. అండర్‌గ్రౌండ్‌లోని 6సీమ్ 17 లెవల్ 20 డిప్ 16 క్రాస్ కట్ వద్ద ఖాళీ టబ్బులు మీద పడ్డాయి. రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు.

- వివరాలు 10లో▶

7లో▶ మినీ FOCUS

ఇంకెన్నాళ్లు నిరీక్షణ..!

- ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల కోసం లబ్ధిదారుల ఎదురుచూపులు
- రాష్ట్రం ఏర్పడక ముందు గృహ నిర్మాణాలు
- అక్రమాలు జరిగాయని విచారణ.. బిల్లులు నిలిపివేసిన తెలంగాణ ప్రభుత్వం
- 44,603 మంది అర్హులని తేల్చి ఏడాదైనా అందని వైనం..
- తుది విచారణ పరంగా తహసీల్దార్, పీఆర్ ఏఈల నిర్లక్ష్యంతోనే..

సాక్షి, ఆదిలాబాద్:

హౌసింగ్ బిల్లులు ఇక వస్తాయని కళ్లలో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నిరీక్షణ తప్పడం లేదు. గృహ నిర్మాణ అక్రమాల్లో ఈ లబ్ధిదారులకు ప్రమేయం లేదని, బిల్లులు పొందేందుకు వారు అర్హులని ప్రకటించి ఏడాది గడుస్తున్నా ఇంకా మొండి చెయ్యే ఎదురవుతోంది. ప్రభుత్వం బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా.. తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఏఈలు తుది విచారణ జరిపి లబ్ధిదారుల ఇంటి దశ, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డు అనుసంధానం విషయంలో తేల్చకపోవడంతో బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతోంది. ప్రధానంగా పని ఒత్తిడి కారణంగానే ఆ అధికారులు ఈ పరిశీలన చేయలేకపోతున్నారనే అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో జిల్లాల కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహిస్తే పరిష్కారం - మిగతా 2లో▶



ఆదిలాబాద్ పట్టణ శివారులోని కేఆర్‌కే కాలనీలోని ఇందిరమ్మ ఇళ్లు (ఫైల్)

నడిపెల్లి లక్ష్మణ్‌రావు @ 57.04 ఎకరాలు

▶మొదటిపేజీ తరువాయి

గ్రామానికి చెందిన నడిపెల్లి లక్ష్మణ్‌రావు అనే వ్యక్తి పేరు మీద ఉంది. 27-07-2017న రెవెన్యూ శాఖ నుంచి ఓ వ్యక్తి తీసుకున్న గ్రామ పహాణిలో ఈ విషయం వెల్లడైంది. దీని ప్రకారం 57.04 ఎకరాలకు పట్టాదారుగా లక్ష్మణ్‌రావు ఉంటే 'అనుభవదారు'గా నంది మల్లయ్య(నంబయ్య) ఉన్నట్లు ఆ రికార్డులు వెల్లడిస్తున్నాయి. దశాబ్దం క్రితమే దివంగతుడైన నడిపెల్లి లక్ష్మణ్‌రావు పేరు మీద 57.04 ఎకరాల పట్టా భూమి ఉన్నట్లుగా 2017-18 రికార్డులు (గ్రామ లెక్క నంబర్.3) వెల్లడించడం గమనార్హం. సాగుకు పనికి వచ్చేదిగా ఈ భూమి వివరాలు గ్రామ రికార్డుల్లో ఉండడం ఆశ్చర్యపరిచే అంశం. వివాదాస్పదమైన ఈ సర్కార్ భూమికి సంబంధించి చనిపోయిన లక్ష్మణ్‌రావు పేరు తాజాగా రికార్డుల్లో చోటు చేసుకోవడమే మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆశ్చర్యానికి కారణమని తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే ఆదిలాబాద్ జిల్లా పరిషత్ సమావేశంలో కలెక్టర్ కర్ణన్ స్వయంగా ఈ విషయాన్ని వెల్లడించారు . ఇటీవల తహసీల్దార్ కార్యాలయంలో ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఎకరాల కొద్దీ భూములను ఇతరుల పేర్ల మీద మారుస్తూ దొరికిపోయాడు. లక్ష్మణ్‌రావు పేరు మీద ఏకంగా 57 ఎకరాల ప్రభుత్వ భూమి చేరడం వెనుక కంప్యూటర్ ఆపరేటర్ హస్తం ఏమైనా ఉందా? లేక భూకబ్జాదారులు తమ రక్షణ కోసం లక్ష్మణ్‌రావు పేరును పహాణిల్లోకి ఎక్కించారా...? ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనేది విచారణలో తేలాల్సి ఉంది. కాగా ఈ భూమి చుట్టూనే గత కొన్నేళ్లుగా వివాదాలు చోటు చేసుకున్నాయి. సాగుకు పనికి వచ్చేదిగా పేర్కొంటున్న ఈ 57.04 ఎకరాల భూమిలో 34.15 ఎకరాలను 2000 సంవత్సరంలోనే 8 మందికి ప్రభుత్వం అసైన్ చేయడం గమనార్హం.

324 సర్వేనంబర్‌లో లావాని పట్టా(అసైన్డ్) భూములెన్ని... సర్కారు భూములెన్ని?

రెవెన్యూ రికార్డుల ప్రకారం మంచిర్యాల పట్టణం పరిధిలోని 324 సర్వే నంబర్‌లో 117.04 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో జంగు సిపాయికి ఇచ్చిన 60 ఎకరాల భూమిని ప్రభుత్వం వెనక్కి తీసుకుని ఏసీసీకి అప్పగించింది. మిగిలిన 57.04 ఎకరాల భూమి నుంచి 34.15 ఎకరాలను 2000 సంవత్సరంలోనే 8 మందికి లావాని పట్టా(అసైన్డ్) చేశారు. అసైన్ చేయగా మిగిలిన మరో 22.29 ఎకరాల భూమి మిగిలి ఉండాలి. కానీ దానిని అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు కబ్జా చేసి విక్రయించగా, గత ఏడాది ముఖ్యమంత్రి కార్యాలయానికి ఫిర్యాదులు వెల్లడంతో అప్పటి ఆర్డీఓ అయిషా మస్రత్ ఖానం సర్వే చేసి ఆ భూమిని స్వాధీనం చేసుకున్నారు. 34.15 ఎకరాల అసైన్డ్ భూమిని కూడా అధికార పార్టీ నాయకులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ప్లాట్లు చేసి విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ సాగిస్తున్నప్పటికీ, అధికార పార్టీ నేతల కారణంగా ముందుకు సాగడం లేదు.

బినామీల పేర్లతో పట్టాలు.. ప్లాట్లుగా విక్రయాలు

324 సర్వేనంబర్‌లోని ప్రభుత్వ భూమిలో ప్రస్తుతం నివాసాలు ఏర్పాటయ్యాయి. లావాని పట్టా పొందిన వ్యక్తుల నుంచి తక్కువ ధరకు భూములను కొనుగోలు చేసిన పట్టణ పురపాలక మండలిలోని ఓ ముఖ్య నేత 2014లో బినామీల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేయించి ప్లాట్లుగా విక్రయించినట్లు ఆరోపణలున్నాయి. సుమారు 20 ఎకరాలకు పైగా ఈ సర్వేనంబర్‌లోని భూములు సదరు నాయకుడి చేతిలోనే ఉన్నట్లు పట్టణంలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇక్కడ 324/అ1/1 సర్వే నంబర్‌లో 2 ఎకరాలు, 324/ఎలో 10.30 ఎకరాలు ఆయనకు చెందిన ఒక బినామీ పేరు మీద రిజిస్టర్ అయిన పహాణీలు 'సాక్షి' సంపాదించింది. మరో బినామీ పేరున కూడా ఈ సర్వే నంబర్‌లోనే కాకుండా కాసిపేట మండల పరిధిలోని పెద్దనపల్లిలో కూడా ఎకరాల కొద్దీ భూములు రిజిస్టర్ అయి ఉండడం గమనార్హం.

345 సర్వేనంబర్‌లోని సర్కారు భూమి సైతం..

పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఉన్న 345 సర్వేనంబర్‌లోని 310 ఎకరాల ప్రభుత్వ భూమిలో గతంలో 120 ఎకరాలను జంగు సిపాయికి ఇచ్చారు. మిగతా భూమి నుంచి ఇందిరమ్మ ఇళ్లకు, డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కేటాయించగా మిగిలిన 40 ఎకరాలు కూడా అన్యాక్రాంతం అయినట్లు తెలుస్తోంది. ఇటీవలే మంచిర్యాల తహసీల్దార్ ఆఫీసులోని ఓ కంప్యూటర్ ఆపరేటర్ ఇందులోని 11.20 ఎకరాలను ముగ్గురు వ్యక్తుల పేర్ల మీదికి మార్చారు. ఈ విషయం బయటపడి భూమి పరాధీనం కాకుండా ఆగిపోయింది. 324 సర్వే నంబర్‌లోని 3 ఎకరాలను కూడా ఇదే విధంగా కోయిల్‌కార్ బాలయ్య పేరున రికార్డుల్లో మార్చారు.

ఇందారం వైన్‌షాపులో చోరీ..

- 5వేల నగదు, మద్యం బాటిళ్ల అపహరణ



రేకులను ధ్వంసం చేసిన దృశ్యం

జైపూర్(చెన్నూర్): జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని వినాయక వైన్‌షాపులో గుర్తు తెలి యని దుండగులు శనివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. వైన్‌షాపు నిర్వహకులు రాత్రి షాపునకు తాళం వేసి వెళ్లగా అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాప్‌పైన రేకులను ధ్వంసం చేసి చోరబడ్డారు. రూ.5వేల నగదు, మద్యం ఎత్తుకెళ్లినట్లు షాప్ నిర్వాహకులు తెలిపారు. పోలీసులు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

ఓపెన్ పది, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

మంచిర్యాలసిటీ: 2017-18 విద్యాసంవత్సరంలో తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా పదోతరగతి, ఇంటర్ చదవాలనే ఆసక్తి ఉన్న వారి కోసం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని మంచిర్యాల డీఈఓ డాక్టర్ కె.రవికాంత్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాల కోసం స్టడీ సెంటర్లలో సంప్రదించాలని కోరారు.

చికిత్స పొందుతూ ఒకరి మృతి

లక్సెట్టిపేట(మంచిర్యాల): లక్సెట్టిపేట మండల కేంద్రంలోని సత్యసాయినగర్ కాలనీకి చెందిన కలీల్(40) అనే వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. కలీల్ స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నాడు. ఈనెల 16న ఉదయం పట్టణానికి వస్తుండగా ఎదురుగా వస్తున్న బైక్ ఢీకొట్టింది. ఈప్రమాదంలో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబీకులు కరీంనగర్‌కు తరలించి చికిత్స అందించారు. చికిత్స పొందుతూ కలీల్ ఆదివారం ఉదయం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు లక్సెట్టిపేట ఎస్సై సమ్మయ్య తెలిపారు.

ఇంకెన్నాళ్లు నిరీక్షణ..!

▶మొదటిపేజీ తరువాయి

లభించే అవకాశం ఉంది.

మిగిలిన గృహాలు 62,442..

గతంలో గృహ నిర్మాణ పథకం ద్వారా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు గూడు కల్పించేందుకు ఇళ్ల నిర్మాణం చేపట్టింది. జిల్లాలో 2004-06 వరకు హౌసింగ్ పరిధిలో నియోజకవర్గానికి వెయ్యి ఇళ్ల చొప్పున రెండేళ్లలో 18వేలు నిర్మించారు. 2006-07 నుంచి ఇందిరమ్మ మొదటి విడత కార్యక్రమం ప్రారంభమైంది. మూడు విడతల్లో గృహాలు నిర్మించారు. 2010-11 నుంచి 2012-13 వరకు రచ్చబండ కింద ఇళ్లు మంజూరయ్యాయి. జీఓ 20 కింద 2013-14లో ఇళ్లు మంజూరు చేశారు. అప్పట్లో జనరల్ లబ్ధిదారులకు రూ.70వేలతో, ఎస్సీ, ఎస్టీలకు రూ.లక్షతో ఇందిరమ్మ గృహాలు నిర్మించారు. ఉమ్మడి జిల్లాలో 2లక్షల 82వేల 886 గృహాలు ఈ పథకం కింద మంజూరు చేయగా, అందులో 2లక్షల 20వేల 444 గృహాలు రూ.987.83 కోట్ల ఖర్చుతో పూర్తి చేశారు. 62,442 ఇళ్లు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం, టీఆర్‌ఎస్ సర్కార్ అధికారంలోకి రాగానే జీఓ ఆర్‌టీ 9 ప్రకారం 2004 నుంచి 2014 వరకు నిర్మాణం పూర్తయిన ఇళ్లలో అక్రమాలు చోటుచేసుకున్నాయని సీబీసీఐడీ దర్యాప్తుకు ఆదేశించింది. సీబీసీఐడీ అప్పటి డీఎస్పీ రవికుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలో ఆగస్టు 2014లో దర్యాప్తు ప్రారంభించి తొమ్మిది నెలల పాటు విచారణ చేపట్టారు. ర్యాండమ్‌గా ఖానాపూర్ నియోజకవర్గ కేంద్రం, రెబ్బెన మండలం కిష్టాపూర్, ఆసిఫాబాద్ మండలం బాబాపూర్, ఇంద్రవెల్లి మండలం గిన్నెధరిలో 2,320 ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని 415 మందిపై కేసులు నమోదు చేశారు. అందులో లబ్ధిదారులు, రాజకీయ నాయకులు, వీఓ, ఐకేపీ సభ్యులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఏఈలు, డీఈలు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్లు బాధ్యులుగా ఉన్నారని పేర్కొంటూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. ఈ నివేదికపై ప్రభుత్వం ఇప్పటివరకు ఏమీ తేల్చలేదు. ఆ తర్వాత ఏడాది క్రితం మిగిలిపోయిన ఈ 62,442 ఇళ్లలో నుంచి 44,603 ఇళ్లకు మాత్రమే బిల్లులు చెల్లించేందుకు అర్హత గలవిగా ప్రభుత్వం గుర్తించింది.

తుది విచారణలో జాప్యం..

టీఆర్‌ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత గృహ నిర్మాణ శాఖ పరంగా ఇళ్ల నిర్మాణాల్లో అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, ఈ శాఖ నుంచి నిర్మాణాలను నిలిపివేసింది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ పథకాలను ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉంటే గృహ నిర్మాణ శాఖ సిబ్బంది డీఈలు, ఏఈలు, వర్క్ ఇన్‌స్పెక్టర్లను వివిధ శాఖలకు డిప్యూటేషన్‌పై తరలించారు. దీంతో ఆ శాఖలో ప్రస్తుతం కొత్త జిల్లాల వారీగా ఓ నోడల్ అధికారి, ఒకరిద్దరు సిబ్బంది మినహాయిస్తే గృహ నిర్మాణ శాఖకు పెద్దగా సిబ్బంది లేరు. ఇదిలా ఉంటే ఏడాది క్రితం 44,603 ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించాలని గృహ నిర్మాణ శాఖ అధికారులు తేల్చి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం బిల్లులు మంజూరుకు సిద్ధమైనప్పటికీ ఆ ఇళ్ల పరిస్థితి, లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డుల అనుసంధానం ప్రక్రియ చేపట్టి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పక్షంలో బిల్లులు అందజేస్తామని పేర్కొంది. ఈ తుది పరిశీలన క్షేత్రస్థాయిలో తహసీల్దార్లు, పంచాయతీరాజ్ ఏఈలు చేపట్టాలని ప్రభుత్వం పేర్కొంది. గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన పనిని తమపై మోపడంపై తహసీల్దార్లు, పంచాయతీ ఏఈలు విముఖత చూపుతూ పరిశీలనపై నిర్లక్ష్యం వహించడంతో బిల్లుల మంజూరు అలాగే ఉండిపోయింది. గృహ నిర్మాణ శాఖలో సిబ్బంది లేకపోవడం, ఈ అధికారులేమో పరిశీలన చేయకపోవడంతో లబ్ధిదారుల పరిస్థితి ఆగమ్యగోచరంగా తయారైంది.

ఏఈలు, తహసీల్దార్లతో సమావేశం

హౌసింగ్‌లో బిల్లుల చెల్లింపు కోసం తుది పరిశీలన జరుగుతోంది. కలెక్టర్ ఆదేశాల మేరకు త్వరలో పంచాయతీరాజ్ ఏఈలు, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించి ఈ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. లబ్ధిదారుల ఇంటి దశ, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఆధార్ కార్డు వివరాలను నోడల్ అధికారి లాగిన్‌కు పంపిన పక్షంలో దానిని గృహ నిర్మాణ శాఖ ఎండీకి పంపిస్తారు. అక్కడినుంచి నేరుగా ఆన్‌లైన్‌లోనే లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో బిల్లులు జమ చేస్తారు.

– బసవేశ్వర్, జిల్లా నోడల్ అధికారి హౌసింగ్

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

శ్రీరాంపూర్(మంచిర్యాల): రాబోయే రోజుల్లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని మాజీ ఎమ్మెల్సీ కే.ప్రేంసాగర్‌రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ జయంతిని పురస్కరించుకుని సీసీసీ కార్నర్ వద్ద రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తీగల్‌పహాడ్ గ్రామ పరిధిలోని సోనియానగర్‌లో ఇంటింటికీ తిరిగారు. కార్యకర్తలతో కలిసి లక్ష్మీగార్డెన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. రాజీవ్ చిత్రపటానికి నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని విమర్శించారు. ఎన్నికల్లో ఆయన ఇచ్చిన ఏ హామీ నెరవేర్చలేదని ఆరోపించారు. పూటకో హామీ ఇస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మహిళా నాయకురాలు సురేఖ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి.కమలాకర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ నేత బాకం నగేశ్, నాయకులు సయ్యద్‌ఖాసీం, కొండ్ర లింగయ్య, ధర్ని మధు, పెంచాల వేణు, గాండ్ల ఆంజనేయులు, జీ.రవి, రమేశ్, మహేందర్, కృష్ణారెడ్డి, యశోద రౌతు రజిత, పడాల మాధవి పాల్గొన్నారు.



రాజీవ్ చిత్రపటానికి పూల మాల వేస్తున్న మాజీ ఎమ్మెల్సీ ప్రేంసాగర్‌రావు

లక్ష్యం.. ఎవరెస్ట్



కిలిమంజారో పర్వతంపై జాతీయ పతాకం ప్రదర్శిస్తున్న బృందం

సాక్షి, ఆసిఫాబాద్: ఆఫ్రికాలోనే అత్యంత ఎత్తయిన పర్వత శిఖరం కిలిమంజారోపై భారత జాతీయ పతాకాన్ని రెపరెపలాడించిన గిరిజన ముద్దుబిడ్డ నాయిని.మల్లేశ్. తన తదుపరి లక్ష్యం ఎవరెస్టు అని ఎంతో ఆత్మవిశ్వాసం చెప్పన్నాడు. మార్గమధ్యలో ఎన్నో అవరోధాలు ఎదురైనా శిఖరం అంచుకు చేరాలనే దృఢ సంకల్పంతో ముందుకుసాగానని సాక్షితో తెలిపాడు.

- నాయిని మల్లేశ్
- పేదరికం నుంచి వచ్చిన విద్యార్థి
- కిలిమంజారో అధిరోహణ
- ప్రశంసల వెల్లువ

తీవ్రంగా కసరత్తు

గతేడాది తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలల నుంచి ఒక్కో స్కూల్ నుంచి ఇద్దరి చొప్పున మొత్తం 70 మందిని ఎంపిక చేశారు. వీరిలో ఆసిఫాబాద్ ప్రిమిటివ్ ట్రైబల్ గ్రూప్ స్కూల్ నుంచి ఇద్దరు ఎంపికయ్యారు. ఒకరు ఉమేశ్ (పదోతరగతి), రెండో విద్యార్థి మల్లేశ్(తొమ్మిదో తరగతి). వీరిలో మల్లేశ్ భువనగిరిలో రాక్ క్లైబ్లింగ్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో గత ఏప్రిల్‌లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని కులుమనాలీకి పంపించారు. అక్కడ పదిహేను రోజులు అటల్‌బిహారీ అడ్వెంచరీ స్పోర్ట్స్ ట్రైనింగ్ సెంటర్‌లో కోచ్ భాస్కర్ ఆధ్వర్యంలో శిక్షణ పొందాడు. శిక్షణ సమయంలో పెద్దపెద్ద గుట్టలు ఎక్కడంతో చేతి గోళ్ల నుంచి రక్తం కారేదని మల్లేశ్ గుర్తుచేసుకున్నాడు. ఇక అప్పటి నుంచి ఇక్కడ స్కూల్‌లో రోజు పీఈడీ శ్రీనివాస్, పీఈటీ సారంగపాణి ఉదయం, సాయంత్రం పర్వహాతారోహణకు అనుగుణంగా హాస్టల్‌లోని గ్రౌండ్‌లో వ్యాయామాలు చేయించారు.

అందరిలో చిన్నవాడు ...

దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి మొత్తం 15 మంది టాంజానియాలోని కిలిమంజారో పర్వతం ఎక్కేందుకు సిద్ధమయ్యారు. తెలంగాణ నుంచి వనపర్తి జిల్లాలోని గురుకులానికి చెందిన విద్యార్థి సునిత, జిల్లా నుంచి మల్లేశ్. వీరిద్దరికీ చిన్న వయస్సులోనే ఎవరెస్టు ఎక్కి చరిత్ర సృష్టించిన పూర్వ గురుకుల విద్యార్థి ఆనంద్ వీరికి గైడ్‌గా వ్యవహారించారు. మొత్తం ఈ బృందానికి పర్వత అధిరోహణ శిక్షకుడు రఘు నాయకత్వం వహించాడు. ఈ పదిహేను మంది బృందం ఈనెల 7న శంషాబాద్ విమానాశ్రయం నుంచి 9న ఇథియోపియా రాజధాని అడిస్‌అబాబాకు చేరుకుంది. అక్కడ నుంచి రోడ్డు మార్గాన టాంజానియా పర్వతానికి చేరుకున్నారు. ఈ నెల 10న పర్వతం ఎక్కడం ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6గంటలకు వరకు పైకి ఎక్కుతూ నాలుగు రోజుల్లో 38 కిలోమీటర్ల దూరం వెళ్లారు. రాత్రి పూట ట్రెక్కింగ్ చేసేవారు. ఆగస్టు 14న అంటే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఒక్క రోజు ముందు 5,895 మీటర్ల ఎత్తులో ఉన్న కిలిమంజారో పర్వతం అంచున భారత పతాకాన్ని రేపరేపలాడించాడు మన మల్లేశ్. అనంతరం కుమురంభీం, అంబేద్కర్, కేసీఆర్‌ల చిత్రపటాలను ప్రదర్శించాడు. బృందం మొత్తం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ బృందం మొత్తంలో అతిచిన్న వయస్సుగల వాడు మల్లేశ్.



మల్లేశ్ తల్లిదండ్రులు అర్జయ్య, పున్నక్క

తలనొప్పి. వాంతులు

పైకి ఎక్కేకొద్దీ శరీరమంతా ఒళ్లు నొప్పులతో పాటు త్రీవంగా తలనొప్పి ఉండేదని మల్లేశ్ చెప్పాడు. అంతేకాక అక్కడి ఆహారం తిని వాంతి చేసుకున్నాడని తెలిపాడు. అక్కడ తాగేందుకు కొద్ది పాటి నీరు, కాల్చిన చికెన్, చేప మాంసమే ఆహారంగా లభించిందని పేర్కొన్నాడు. అన్ని కష్టాలకోర్చి తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టానని పేర్కొంటున్నాడు. తనతో వచ్చిన వారిలో ఐదుగురు వెళ్లిపోగా తనకూ వెళ్లాలనించిందని, దృఢ సంకల్పం తో ముందుకు సాగానని వెల్లడించాడు.


నాచావుకు ఎవరూ బాధ్యులు కారు

ఇంటి వద్ద నుంచి బయలు దేరేముందే ఏదైనా అనుకుని ప్రమాదం జరిగితే తన ప్రాణాలకు ఎవరూ బాధ్యులు కారని మల్లేశ్ తల్లితండ్రులనుంచి బాండ్‌పై సంతకం తీసుకున్నారు. మల్లేశ్ తల్లిదండ్రులు మొదట ఒప్పుకోలేదు. పీడీ శ్రీనివాస్, గ్రామానికి చెందిన నారాయణ వారిని ఒప్పించారు. ఇదంతా ఒక ఎత్తయితే పర్వత అంచున లక్ష్యం చేరుకునే దశలో తోటి వాళ్లు వెనకడుగు వేయడంతో కొంత భయం కలిగిందని పేర్కొన్నాడు. అక్కడ చేతిలో ఉన్న రూ.50 నోటుపై నాకు ఏమైనా అయితే ఎవరూ బాధ్యులు కారని రాసి, ఎట్టిపరిస్థితిల్లోనూ పర్వతం ఎక్కి తీరాలని నిశ్చయించుకున్నానని తెలిపాడు.



పర్వతంపై జాతీయ జెండాతో మల్లేశ్

హాస్టల్‌కు వెళ్లాలంటే డబ్బులు ఉండేవి కావు..



కుమురంభీం జిల్లాలోని బెజ్జూరు మండలం రెబ్బెన మా స్వగ్రామం. నాన్న అర్జయ్య. అమ్మ పున్నక్క. నాన్న మేకల కాపరి. అమ్మ, అక్కలు, అన్నయ్య వ్యవసాయ పనులకు వెళ్తారు. నేను కూడా వెళ్తాను. పండగకు ఇంటికి వెళ్తే తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు డబ్బులు ఉండేవి కావు. నాన్న ఎవరినైనా అడిగి తెచ్చి ఇస్తే మల్లా హాస్టల్‌కు వచ్చేవాడిని. ఇంతకు ముందు ఇదే స్కూల్ నుంచి భగవంతరావు పదోవిద్యార్థి హిమాలయాల్లోని రేనాక్ పర్వతం ఎక్కడంతో నాకు కూడా ఇలాంటి ఏదైనా చేయాలని స్ఫూర్తి కలిగింది. ఈ సాహస యాత్రకు అవకాశం కల్పించిన గురుకుల విద్యాలయాల సొసైటీ కార్యదర్శి ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు. స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, స్నేహితులకు ధన్యావాదాలు.

- నాయిని మల్లేశ్, పర్వతారోహకుడు

ప్రతి రోజూ శిక్షణ ఇచ్చా..



రోజూ ఉదయం 4.30 గంటల నుంచి మల్లేశ్‌కు శిక్షణ ఇచ్చేవాడిని. ఇదివరకే ఖోఖో, కబడ్డీ ఆటల్లో ముందుండేవాడు. రోజూ గ్రౌండ్‌లో 5 నుంచి 8 కిలోల బరువున్న ఇసుక బస్తా భుజంపై వేసి ప్రాక్టీసు చేయించేవాడిని. త్వరలో భువనగిరిలో క్యాంపు ఉంది. భవిష్యత్‌లో మరిన్ని సాధించేలా తీర్చిదిద్దుతా.

- శ్రీనివాస్, పీడీ, ఆసిఫాబాద్

ప్రోత్సాహం ఉంటుంది..



ఇలాంటి విద్యార్థులను ప్రొత్సహిచేందుకు మేం ముందుంటాం. శిక్షణ టైంలో మల్లేశ్ శారీరకరంగా దృఢంగా ఉండేందుకు ప్రత్యేకంగా పాలు, గుడ్లు, ఇచ్చాం. భవిషత్తులో కూడా మా సహకారం ఉంటుంది.

- ఉప్పలయ్య,
ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పీటీజీ స్కూల్ ఆసిఫాబాద్

పంట పొలంపై పిడుగు

- రెండెకరాల్లో పంట నష్టం
- కాలిన పరికరాలు
- నిలిచిన విద్యుత్ సరఫరా

కెరమెరి(ఆసిఫాబాద్): కెరమెరి మండలం సావర్‌కెడా గ్రామంలో సొనూలే హరికి చెందిన పంట పొలంలో శనివారం అర్ధరాత్రి పిడుగు పడింది. దీంతో రెండెకరాల మేర పత్తిపంట నల్లబడింది. ఈ ఏడాది హరి ఐదెకరాల్లో పత్తిపంట సాగు చేశాడు. రెండెకరాల్లో పిడుగు పడడంతో పంట నల్లబడింది. దీంతో సుమారు రూ. లక్ష నష్టం వాటిల్లినట్లు రైతు తెలిపాడు. పిడుగుపాటుతో గ్రామంలోని టీవీలు, ఫ్రిజ్‌లు, బల్బులు తదితర విద్యుత్ పరికరాలు కాలిపోయాయి. గ్రామంలో విద్యుత్ వైర్లు తెగిపడ్డాయి. 33కేవీ లైన్ విద్యుత్ స్థంభాలపై ఇన్సూలేటర్లు షార్ట్ సర్క్యూట్ అయ్యాయి. ఆదివారం ఉదయం 11 గంటల వరకు కెరమెరి మండలంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

సినిమా చూస్తుండగా జేబుకు కత్తెర

- రూ.లక్షా ఐదువేలు చోరీ
- నిందితుడి అరెస్టు

ఆదిలాబాద్: ఓ వ్యాపారి థియేటర్‌లో సినిమా చూస్తుండగా జేబులోంచి డబ్బులు కొట్టేశాడో వ్యక్తి. లబోదిబోమంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానితులను విచారించి నిందితుడిని వన్‌టౌన్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. విలేకరుల సమావేశంలో సీఐ వి.సురేష్ వివరాలు వెల్లడించారు. గత నెల 23న మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాకు చెందిన మహ్మద్‌గౌస్ అనే పశువుల వ్యాపారి ఆదిలాబాద్‌లోని ఓ థియేటర్‌లో సినిమా చూస్తున్నాడు. అతడి వెనకాలే కూర్చున్న ఆదిలాబాద్ పట్టణం తాటిగూడ కాలనీకి చెందిన షేక్ హమీద్ వ్యాపారి ప్యాంట్‌జేబులోని రూ.లక్ష 5 వేల నగదును ప్యాంట్ కత్తిరించి దొంగిలించాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. పోలీసులు ఆదివారం తాటిగూడ కాలనీలో షేక్‌హమీద్‌ను అరెస్టు చేశారు. దొంగిలించిన డబ్బులతో కొనుగోలు చేసిన రూ. 30 వేలతో ఒక ద్విచక్ర వాహనం, రూ. 37 వేలతో బంగారు నగలు, రూ. 6,500 వెండి పట్టీ, రూ. 25 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. గతంలో షేక్‌హమీద్‌పై కేసు ఉందని పేర్కొన్నారు. సీసీఎస్ డీఎస్పీ నర్సింహారెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో నిందితుడిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఇందులో ఎస్సై గుణవంత్‌రావు, సీసీఎస్ హెడ్‌కానిస్టేబుల్ ఎండీ.సిరాజ్‌ఖాన్, సిబ్బంది సయ్యద్‌జాకీర్ అలీ, మంగల్‌సింగ్, లక్ష్మణ్, రమణ, అసద్, రమేశ్, వెంకటస్వామి ఉన్నారు.



నిందితుడితో సీఐ సురేష్ (సర్కిల్‌లో)

డివైడర్‌కు ఢీకొని కానిస్టేబుల్ మృతి

ఆదిలాబాద్‌రూరల్: ఆదిలాబాద్ టూటౌన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాథోడ్ వసంత్‌రావు(48) శనివారం రాత్రి చికిత్స పొం దుతూ మృతి చెందాడు. ఉట్నూర్ మండలం హస్నాపూర్ గ్రామానికి చెందిన వసంత్‌రావు మావల గ్రామ పంచాయతీ పరిధిలోని సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. శనివారం మధ్యాహ్నం తన స్వగ్రామం హస్నాపూర్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. మార్గమధ్యలో దేవాపూర్ చెక్ పోస్టు సమీపంలో బైక్ అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో అతడికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ వసంత్‌రావు శనివారం రాత్రి మృతి చెందాడు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మావల ఎస్సై ఎల్.రాజు తెలిపారు.

విషజ్వరంతో చిన్నారి మృతి

భీమిని(బెల్లంపల్లి): కన్నెపల్లి మండల పరిధిలోని జజ్జరవెల్లి గ్రామంలో విషజ్వరంతో సహన్య(2) శనివారం మృతి చెందింది. ముల్కుట్ల చిరంజీవి, భాగ్యలక్ష్మీ దంపతుల కుమార్తె సహన్య వారం రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. చిన్నారిని బెల్లంపల్లిలోని ప్రైవేటు పిల్లల ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మంచిర్యాలకు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతి చెందింది. బెల్లంపల్లి పిల్లల ప్రైవేటు ఆస్పత్రి యాజమాన్యం అలసత్వంతోనే తమ కూతురు మృతిచెందిందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.



సహన్య(ఫైల్)

వాతావరణం

రానున్న 24 గంటల్లో అండమాన్ నికోబార్ దీవులు, పశ్చిమ తీరం, మధ్య మహారాష్ట్ర, పశ్చిమ మధ్యప్రదేశ్, తూర్పు గుజరాత్, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. వాయువ్య మైదానాలు, తూర్పు రాజస్తాన్, తూర్పు, మధ్య భారతంలోని మిగిలిన ప్రాంతాల్లో చిరుజల్లులు కురవచ్చు.

గుంటూరు/హైదరాబాద్ వాతావరణం
గరిష్టం కనిష్టం
28.2⁰/24.0⁰

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	29.6	26.0
కోల్‌కతా	32.7	27.2
బెంగళూరు	28.6	20.3
ముంబై	27.8	25.6
చెన్నై	34.3	24.6

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
నెల్లూరు	34.6/28.0	కర్నూలు	29.1/23.2
చిత్తూరు	34.4/26.2	నల్లగొండ	28.6/23.4
తిరుపతి	34.4/26.2	గుంటూరు	28.2/24.0
అనంతపురం	33.8/24.7	కాకినాడ	27.5/24.7
శ్రీకాకుళం	32.5/25.5	ఖమ్మం	27.0/19.4
విజయనగరం	32.5/25.5	కరీంనగర్	26.2/23.3
కడప	31.2/24.5	వరంగల్	26.1/24.0
ఒంగోలు	29.8/24.9	నిజామాబాద్	26.0/23.5
ఏలూరు	29.8/24.6	మహబూబ్‌నగర్	26.0/22.5
రాజమండ్రి	29.8/24.6	ఆదిలాబాద్	26.0/21.3
తాడేపల్లిగూడెం	29.8/24.6	హైదరాబాద్	25.7/21.9
విశాఖపట్నం	29.3/26.0	రంగారెడ్డి	25.7/21.1
విజయవాడ	29.1/24.1	మెదక్	25.4/21.5

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.45 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 బతుకు చిత్రం
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 జనపథం
మ.12.00 ఫస్ట్ హాఫ్ ప్రైమ్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
సా.06.30 క్రైమ్ స్టోరీ
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజైన్ స్టోరీ


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.07.00 సాగరసంగమం
ఉ.09.30 నాగ ప్రతిష్ఠ
మ.12.00 చిరునవ్వుతో
సా.06.00 వాసు
రా.09.00 మృగరాజు




మూవీస్ నౌ
ఉ.09.00 డెమాలిషన్ మ్యాన్
ఉ.11.15 సిటీ లైట్స్
మ.01.00 యాంట్-మ్యాన్
సా.06.20 మ్యాన్ ఆఫ్ స్టీల్
రా.11.50 సూపర్‌మ్యాన్ 2




హెచ్‌బీవో
ఉ.07.21 10.000 బి.సి.
ఉ.09.20 ద గాడ్‌ఫాదర్
మ.12.29 ద హ్యాంగోవర్-2
సా.04.15 ద డార్క్ నైట్ రైజెస్
రా.07.16 ఫైనల్ డెస్టినేషన్ 5



స్టార్ మూవీస్
ఉ.06.45 గాడ్జిల్లా
మ.01.17 లైఫ్ ఆఫ్ పై
సా.06.18 స్పైడర్ మ్యాన్ 2
రా.09.00 టామ్ యమ్ గూంగ్
రా.11.18 ఇండిపెండెన్స్‌డే



మా మూవీస్
ఉ.07.00 తీన్‌మార్
ఉ.09.00 మొదటి సినిమా
మ.12.00 అసాధ్యుడు
మ.03.00 కాయ్ రాజా కాయ్
సా.05.00 ఒక లైలాకోసం



జీ సినిమా
ఉ.04.45 బిన్ బులాయే బరాతి
ఉ.09.57 మైనే ప్యార్ కియా
మ.02.13 లింగా
సా.05.29 వీర్
రా.09.00 బిజినెస్‌మ్యాన్ 2

తిరుమల సమాచారం

తిరుమలలో ఆదివారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టుమెంట్లు నిండాం.

సాయింత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:

ఉచిత గదులు	–	ఖాళీ లేవు
రూ.50 గదులు	–	ఖాళీ లేవు
రూ.100 గదులు	–	ఖాళీ లేవు
రూ.500 గదులు	–	ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	–	ఖాళీ లేవు
వసంతోత్సవం	–	ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవం	–	ఖాళీ లేవు
సోమవారం ప్రత్యేక సేవ	:	**విశేష పూజ**



బాసర ఆలయ సమాచారం

బాసర: అన్నదానం.. రోజూ 12.30 గంటలకు ప్రారంభం

శ్రీసరస్వతీ అమ్మవారి ఆలయంలో నిత్యపూజలు, దర్శనవేళలు:

ఉదయం: 4గంటలకు ఆలయ ద్వారం తెరుచుట, 4.05 నుంచి 4.15 వరకు మేలుకొల్పు (గర్భాలయం శుభ్రంచేయడం), అభిషేకపూజ సామగ్రి, వాయిద్యాములతో గర్భలాయంలోనికి తీసుక రావడం, 4.15కు భక్తులకు అమ్మవారి ముఖమండప ప్రవేశం, 4.30కు అభిషేకం, తదుపరి అమ్మవారి మూలవిగ్రహదర్శనం, జలప్రాక్షణ, 6.30కు అమ్మవారికి ప్రాతఃకాల మహాహారతి, 7.30 నుంచి ఆర్జిత సేవలు.

మధ్యాహ్నం: 12.05 నుంచి 12.30 వరకు అమ్మవారికి నైవేద్య ఆరాధన, ఒంటిగంటకు ద్వార బంధనం, 2కు ద్వారం తెరుచుట, 2నుంచి సాయంత్రం 6వరకు సర్వదర్శనం, ఆర్జితసేవలు, 6.30కు అమ్మవారి ప్రదోశకాల పూజ నిర్వహించబడును.

రాత్రి: 7.05 నుంచి 7.25 వరకు అమ్మవారికి పూజలు... 7.30కు మహాహారతి, మంత్రపుష్పం, వేదస్వస్తి, 8.20కు అమ్మవారికి ఏకాంత సేవపూజ, 8.30కు ద్వారబంధనం.

ఫోన్ నంబర్లు

గదుల విచారణ	08752 255550
ఈవో	94910 00656
సూపరింటెండెంట్	94411 29737
వైశ్యసత్రం	08752 255521
బ్రాహ్మణసత్రం	08752 255522





Padi-Panta

వరిలో కాండం తొలుచు పురుగు

ఈ వారం వ్యవసాయ సూచనలు

వరి : పిలకలు వేసే దశలో ఉన్న వరిపంటను కాండం తొలుచు పురుగు ఆశించడం ద్వారా మొవ్వ చనిపోయి కంకి ఏర్పడదు.

దీంతో ఈ పురుగు ఉధృతిని గమనించేందుకు ఎకరానికి నాలుగు నుంచి ఐదు లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసి ప్రతి వారానికి బుట్టకు 25–30 మగ రెక్కల పు రుగులు గమనించినప్పుడూ లేదా చదరపు మీటరుకు ఒక తల్లి పురుగు లేదా గుడ్ల సముదాయం లేదా 10శాతం చనిపోయిన మొవ్వులు గమనించినప్పుడు మాత్రమే సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

ప్రధాన పొలంలో ఈ పురుగు సమస్యను తగ్గించడానికి ఎకరానికి 10 కేజీల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

మొక్కజొన్న...

- ప్రస్తుతం పూతదశలో ఉన్న మొక్కజొన్నను కాండం తొలుచుపురుగు ఆశించి నష్టపరుస్తోంది.
- ఈ పురుగు ఆశించడం ద్వారా విచ్చిన ఆకులపై రంధ్రాలు వరుసక్రమంలో గమనించవచ్చు. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం ద్వారా మొవ్వ చనిపోయి గొడ్డు మొక్కగా ఏర్పడును (డెడ్ హార్ట్).
- కాండం తొలుచు పురుగు నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మిల్లీలీటర్లు లేక క్లోరాంట్రానిలిప్రోల్ 20 ఎస్.సీ 0.3 గుళికలను ఎకరానికి 3 కిలోలు ఆకుల సుడుల్లో వేయాలి.

పత్తి...

- రసం పీల్చే పురుగుల నివారణకు ప్రత్యేక సూచనలు...
- నత్రజని ఎరువులను సరైన మోతాదులో సకాలంలో వేయాలి. లేకుంటే పురుగుల ఉధృతి ఎక్కువ అవుతుంది.
- రసం పీల్చే పురుగుల నివారణకు తొలిదశలో విచ్చల విడిగా రసాయన మందులను పిచికారీ చేయకుండా కాండానికి మందుపూసే పద్ధతిని పాటించాలి.
- కాండానికి మందు పూత మూడు సార్లు 30, 45 రోజుల్లో మోనోక్రోటోఫాస్, నీరు 1:4 నిష్పత్తిలో , 60రోజుల వయసులో ఇమిడాక్లోప్రిడ్, నీరు 1:20 నిష్పత్తిలో పూయాలి.
- కలుపు మొక్కలు ముఖ్యంగా వయ్యారిభామ, తుత్తురు బెండ లాంటి కలుపు మొక్కలు చేను చుట్టూ లేకుండా చూసుకోవాలి.
- తెల్లదోమ నివారణకు మందుల పిచికారీతోపాటు మార్కెట్‌లో లభించే పసుపు రంగు జిగురు పూసిన అట్టలను (ఎల్లోస్టికీ ట్రాప్స్) ఎకరానికి 10 చొప్పున అమరిస్తే తెల్లదోమలు ఆకర్షించబడి జిగురుకు అంటుకుని చనిపోతాయి.
- ఒకే గ్రూపునకు చెందిన పురుగు మందులను వెంట వెంటనే పిచికారీ చేయకుండా, వేర్వేరు గ్రూపులకు సంబంధించిన పురుగు మందులను మార్చిమార్చి పిచికారీ చేయాలి.

సోయచిక్కుడు..

- ఆకుముడత, ఆకుగూడు పురుగు ...
- ఈ పురుగులు ఆకుల అంచులను లేదా ఆకులను కలిపి గూడు కట్టుకుని ఆకుల్లోని పత్రహారితాన్నిగీకి తింటాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లేదా క్వినాల్‌ఫాస్ 2 మిల్లీలీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

కాండం తొలిచే ఈగ...

- ఆలస్యంగా విత్తిన సోయచిక్కుడులో కాండం తొలిచే ఈగ ఆశించి నష్టపరుస్తుంది. ఈ పురుగు యొక్క తల్లిపురుగులు లేత ఆకులపై చిన్న గుంటలు చేసి గుడ్లను పెడతాయి. గుడ్లనుంచి వెలువడిన లార్వాలు కాండంలోనికి చేరి తినడం ద్వారా మొక్కలు వడలిపోయి పూర్తిగా ఎండిపోతాయి. దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా క్లోరిఫైరిఫాస్ 2.5 మి.లీ, డైక్లోరోవాస్ 1.మి.లీ లీటరు నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే ఎకరాకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 5 కిలోలు వేసుకోవాలి.

విస్తరణ సంచాలకులు
ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్

భవిష్యం

మేషం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. బంధువర్గంతో తగాదాలు. అనారోగ్యం. వ్యాపారాలు, ఉద్యోగాలలో గందరగోళంగా ఉంటుంది. దేవాలయదర్శనాలు.

వృషభం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. నూతన పరిచయాలు. అందరిలోనూ గుర్తింపు. యత్నకార్యసిద్ధి. పరపతి పెరుగుతుంది. వ్యాపార, ఉద్యోగాలలో చికాకులు తొలగుతాయి.

మిథునం: ఆదాయానికి మించి ఖర్చులు. కొత్త బాధ్యతలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్య సూచనలు. ఆస్తి వివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.



కర్కాటకం: నూతన ఉద్యోగ ప్రాప్తి. చిన్ననాటి స్నేహితులతో ఆనందంగా గడుపుతారు. మీ సేవలకు గుర్తింపు లభిస్తుంది. ప్రముఖులతో పరిచయాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఉత్సాహవంతంగా ఉంటుంది.

సింహం: ప్రయాణాలలో ఆటంకాలు. కార్యక్రమాలు వాయిదా వేస్తారు. సోదరులతో భూవివాదాలు. వ్యాపారాలు, ఉద్యోగాలలో ఇబ్బందులు. అప్పులు చేయాల్సివస్తుంది.

కన్య: నూతన కార్యక్రమాలు ప్రారంభిస్తారు. ఆలోచనలు అమలు చేస్తారు. గత సంఘటనలు గుర్తుకొస్తాయి. వ్యాపార, ఉద్యోగాల్లో ఉత్సాహవంతంగా ఉంటుంది. దేవాలయ దర్శనాలు.

తుల: ఇంటిలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. హోదాలలో ఉన్న వారితో పరిచయాలు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార, ఉద్యోగాలలో ముందుకు సాగుతారు.

వృశ్చికం: దూరప్రయాణాలు. కార్యక్రమాలలో అవాంతరాలు. విలువైన వస్తువులు జాగ్రత్త. కష్టానికి తగ్గ ఫలితం ఉండదు. వ్యాపారాలు, ఉద్యోగాలలో మార్పులు ఉండవచ్చు.

ధనుస్సు: కొన్ని కార్యక్రమాలు వాయిదా వేస్తారు. బంధువులతో అకారణ వైరం. ఆరోగ్య, కుటుంబసమస్యలు. భూవివాదాలు నెలకొంటాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చికాకులు.

మకరం: కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆత్మీయుల నుంచి శుభవర్తమానాలు. అదనపు రాబడి ఉంటుంది. సన్నిహితులు, స్నేహితులతో ఉత్సాహంగా గడుపుతారు. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తొలగుతాయి.

కుంభం: కార్యజయం. శుభకార్యాలలో పాల్గొంటారు. పాత స్నేహితులను కలుసుకుంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల వాతావరణం.

మీనం: కార్యక్రమాలలో ఆటంకాలు. వృథా ఖర్చులు. దూరప్రయాణాలు. బంధువులు, స్నేహితులతో తగాదాలు. కాంట్రాక్టులు చేజారతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలలో చిక్కులు తప్పవు.

– సింహంభట్ల సుబ్బారావు



చికెన్ (సుగుణ)	స్కిన్	స్కిన్‌లెస్
	120	140

నామమాత్రంగా తనిఖీలు.!

- గూడెం చెక్‌పోస్టు వద్ద గేట్ తొలగింపు
- ఏర్పాటులో అధికారుల అలసత్వం
- ఏడాదిన్నరగా నిర్లక్ష్యం



గూడెం చెక్‌పోస్టు వద్ద కనిపించని దండ

దండేపల్లి: కలప అక్రమ రవాణా నివారించేందుకు గూడెం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్టు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మంచిర్యాల– జగిత్యాల జిల్లాల సరిహద్దులో దండేపల్లి మండలం గూడెం వద్ద ఏర్పాటు చేసిన అటవీచెక్‌పోస్టుకు గేట్(దండ,వాహనాలు ఆపేందుకు ఏర్పాటు చేసిన అడ్డుకర్ర) లేకపోవడం విడ్డూరంగా ఉంది. దండ తొలగించి ఏడాదిన్నర గడుస్తున్నా ఇంత వరకూ దాన్ని తిరిగి ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనాల తనిఖీలు నామమాత్రంగా మారాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

సిబ్బంది నిర్లక్ష్యం...

ఈ మార్గం గుండా నిత్యం వందలాది వాహనాలు ఉమ్మడి ఆదిలాబాద్, కరీంనగర్ జిల్లాలతో పాటు మహారాష్ట్రకు రాకపోకలు సాగిస్తుంటాయి. అటవీ ప్రాంతం కావడంతో కలప అక్రమ రవాణా అరికట్టేందుకు లక్సెట్టిపేట రేంజ్ కార్యాలయం ఆధ్వర్యంలో చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. గతంలో ఇటువైపుగా వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసేవారు. అయితే గోదావరి నదిపై నూతన వంతెన నిర్మించడం..రోడ్డు వెడల్పు పనులు చేపట్టడంతో కార్యాలయం మార్చాల్సి వచ్చింది. రోడ్డుకు ఇవతలివైపు మార్చారు. అదే సమయంలో దండ కూడా తొలగించారు. ఇది జరిగి ఏడాదిన్నర కాలం పూర్తయింది. అయినా తిరిగి ఏర్పాటు చేయడంలో చెక్‌పోస్టు సిబ్బంది అలసత్వం ప్రదర్శిస్తున్నారు.

ఏర్పాటు చేస్తే మేలు...

గేట్ లేకపోవడంతో తనిఖీలు సక్రమంగా జరగడం లేదు. ఏ వాహనంలో ఏమి తరలిస్తున్నారో కూడా తెలియని పరిస్థితి ఉంది. దీనిని ఆసరాగా చేసుకుంటున్న కొందరు స్మగ్లర్లు కలప యథేచ్ఛగా తరలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెక్‌పోస్టు అధికారులు వెంటనే స్పందించి దండ తిరిగి ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

వారం రోజుల్లో ఏర్పాటు చేస్తాం



రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చెక్ పోస్టు కార్యాలయం ముందుకు మార్చాం. గేట్‌ను ఆర్‌అండ్‌బీ అధికారులు తొలగించారు. ఏర్పాటు విషయమై గతంలో వారికి చాలాసార్లు చెప్పాం. ఇటీవల నోటీసు కూడా జారీ చేశాం. వారం రోజుల్లో ఏర్పాటు చేయిస్తాం.

– అనిత, ఎఫ్ఆర్వో, లక్సెట్టిపేట

బురద ఇక్కట్లు.!



నడవడానికి కూడా వీలులేకుండా అస్తవ్యస్తంగా మారిన కుందేళ్‌పహాడ్‌కు వెళ్లే దారి

దండేపల్లి: మండలంలోని చింతపల్లి నుంచి కుందేళ్‌పహాడ్‌కు వెళ్లే రోడ్డు చిన్నపాటి వర్షాలకే బురదమయంగా మారుతోంది. దీంతో రోడ్డుగుండా నడవాలంటే చాలా ఇబ్బంది అవుతుందని కుందేళ్లపహాడ్‌కు చెందిన హన్మంతు వాపోయారు. ద్విచక్రవాహనాలతో ఈ రోడ్డుగుండా రావడం కష్టమవుతుందని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9010204423

సీఎస్ఐ చర్చి ఆవరణలో 'హరితహారం'



మొక్క నాటుతున్న డీసీపీ జాన్‌వెస్లీ, తదితరులు

లక్సెట్టిపేట: మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చి ఆవరణలో ఆదివారం నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో డీసీపీ జాన్‌వెస్లీ పాల్గొన్నారు. చర్చి కమిటీ సభ్యులు, ఫాదర్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని కోరారు. అనంతరం పలువురికి మొక్కలు పంపిణీ చేసి చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కార్యక్రమంలో సీఐ ప్రతాప్, ఎస్సై సమ్మయ్య, ఎఫ్ఆర్వో అనిత, డీఆర్వో రవి, హేమలత, చర్చి ఫాదర్ శ్యామూల్, జైపాల్, సభ్యులు పాల్గొన్నారు.

లోకల్ వాయిస్

నీటి సమస్య తీర్చాలి



మంచిర్యాలఅర్బన్: మంచిర్యాల మున్సిపాలిటీకి తాగునీటి సమస్య తీర్చాలి. గోదావరి, ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీళ్లు ఉన్నా తీవ్ర నీటి ఎద్దడి వేసవిని తలపిస్తుంది. వాటర్ ట్యాంకులే దిక్కుగా మారుతున్నాయి. పైపులైన్ పగిలిందని ఓసారి, మోటార్ మరమ్మతు పేరిట మరోసారి నీటి సరఫరా నిలిపివేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలి.

– ముక్కెర రాజమౌళి, మంచిర్యాల

15 రోజులుగా రావడం లేదు



మంచిర్యాలఅర్బన్: పట్టణంలోని గౌతమినగర్‌కు 15 రోజులుగా తాగునీరు సరఫరా కావటం లేదు. దీంతో రోజూ ఇబ్బందులకు గురవుతున్నాం. వర్షకాలంలో నీటి కోసం తిప్పలు పడాల్సి వస్తోంది. నీరు రాకపోవటంతో వాటర్ క్యాన్లు కొనుగోలు చేయాల్సి వస్తోంది. నీళ్ల వచ్చినప్పుడు కూడా వేళపాళ లేకుండా వస్తున్నాయి.

– రాధ, గౌతమినగర్

మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో రక్తదానం



రక్తదానం చేస్తున్న అభిమానులు

మంచిర్యాలటౌన్: మెగాస్టార్ చిరంజీవి 62వ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా మెగా ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఆదివారం రక్తదానం చేపట్టారు. జనని వాలంటరీ బ్లడ్ బ్యాంక్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 62 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు మెగా ఫ్యాన్స్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు యం.డీ. తాజమ్ముల్ అహ్మద్ తెలిపారు. కార్యక్రమంలో మెగా ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు బుర్ర భూమాగౌడ్, పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షుడు ఎర్రోజు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె రమేష్, అల్లు అర్జున్ ఫ్యాన్స్ పట్టణ అధ్యక్షుడు పూరెల్ల సాయి, పట్టణ ప్రధాన కార్యదర్శి నందు, సాయిధరమ్ తేజ్ జిల్లా అధ్యక్షుడు మాసూరి శ్రీధర్, వెంకటేష్, మాజిద్, వీణవంకస్వామి పాల్గొన్నారు.

ఎన్టీఎస్ఎఫ్ నూతన నియామకాలు



కార్తీక్



నవీన్

మంచిర్యాలరూరల్(హాజీపూర్): నవతెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్(ఎన్టీఎస్ఎఫ్) డివిజన్ అధ్యక్షుడిగా శ్రీమంతుల కార్తీక్ నియమితులయ్యారు. జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి చంద్రశేఖర్ ఆదివారం నియామక ఉత్తర్వులు అందజేశారు.

లక్సెట్టిపేట: ఎన్టీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన బోరె నవీన్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ తెలిపారు. సంఘం నాయకులకు ఈ సందర్భంగా నవీన్ కృతజ్ఞతలు తెలిపారు.

న్యూస్ బాక్స్

కొలాంగూడలో వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న వైద్యురాలు

జన్నారం: మండల కేంద్రంలోని స్లేట్ హైస్కూల్ దత్తత గ్రామం ఇందన్‌పల్లి పంచాయతీ కొలాంగూడలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ చెటుపల్లి రాజేశ్వరి పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. మొత్తం 120 మంది గిరిజనులను వైద్యులు పరీక్షించారు. జ్వరాలు, విరేచనాలు, వ్యాధులు సోకిన వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏనుగు శ్రీకాంత్‌రెడ్డి, కవ్వాల్ ఎంపీటీసీ రియాజొద్దీన్, పాఠశాల వ్యవస్థాపకుడు సుభాష్‌రెడ్డి, నాయకులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మంచిర్యాలటౌన్: దండేపల్లి మండలం కాసిపేట గ్రామానికి చెందిన వేమునూరి అఖిల మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతుంది. ఆమె చికిత్స కోసం ఎమ్మెల్యే దివాకర్‌రావు స్పందించి రూ.4వేలు ఆర్థిక సాయం చేశారు. ఆదివారం ఆస్పత్రిలో అందజేశారు. ఖర్చును సీఎం సహాయనిధి నుంచి మంజూరు చేయిస్తానని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

అమ్మవారి సేవలో కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ


అమ్మవారికి మొక్కులు చెల్లిస్తున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ

ముథోల్: బాసర శ్రీజ్ఞాన సరస్వతి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశాంక్ గోయల్ ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక కుంకుమార్చన పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆల యంలో పనిచేస్తున్న ఔవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమను క్రమబద్ధీకరించాలని కోరారు. ఆలయంలో 80 మంది తాత్కాలిక ఉద్యోగులుగా గత 15 ఏళ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్పందించిన ఆయన దీనిపై ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తానన్నారు. అంతకు ముందు ఆలయ ఈవో అన్నాడీ సుధాకర్‌రెడ్డి పూలమాలలు, శాలువాతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వీరి వెంట నిర్మల్ జిల్లా లేబర్ కమిషనర్ ముత్యంరెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ సాయిలు, గిరిధర్, రాజేందర్, భీంరావు, విలాస్ పాల్గొన్నారు.

ఎల్లంపల్లి నీటిని తరలిస్తే ఖబడ్దార్

- ప్రాణహిత ప్రాజెక్టు పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్
- మన నీళ్లు మనకు దక్కాలంటే రైతులూ ఉద్యమించాలని పిలుపు


మాట్లాడుతున్న కేవీ ప్రతాప్, నాయకులు

జన్నారం(ఖానాపూర్): 'మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని ఇక్కడి రైతులకు కాకుండా ఇతర జిల్లాలకు తరలిస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోం.. ఈ విషయంలో రైతులు కూడా ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధం కావాలి.. మన నీళ్లను మనం దక్కించుకోవాలి' అని ప్రాణహిత ప్రాజెక్టు పరిరక్షణ వేదిక కన్వీనర్ కేవీ ప్రతాప్, జలసాధన సమితి రాష్ట్ర కన్వీనర్ నైనాల గోవర్ధన్ పేర్కొన్నారు. ఇక్కడి నీటిని తరలిస్తే ఖబడ్దార్ అని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మూడు సంవత్సరాలుగా 60 టీఎంసీల నీటిని ఏమి చేసిందని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదన్నారు. మన పక్కన ఉన్న నీళ్లను మనకు కాకుండా ఇతర జిల్లాలకు తరలిస్తూ ప్రభుత్వం ఆంధ్రపాలనను మరిపిస్తుందన్నారు. గతంలో ఎల్లంపల్లి నీటిపై మీరు ఆశలు పెంచుకోవద్దని, ఈ నీళ్లను సిద్దిపేట, మెదక్ జిల్లాల రైతుల అవసరాలకు ఉపయోగిస్తామని నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు పేర్కొనడం సిగ్గుచేటన్నారు. ప్రజల బాగోగులను, రైతుల అవసరాలను రక్షించడంలో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. మన నీళ్లు మన ప్రాంత ప్రజలకే దక్కాలని, నీళ్లను వేరే ప్రాంతాలను తరలిస్తే వ్యతిరేకంగా రైతులతో కలిసి ప్రజాచైతన్య యాత్రలు చేపడుతామని తెలిపారు. కడెం, ఎల్లంపల్లి నీటి తరలింపుతో పంటలు పండక కడుపు మండిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తే ప్రభుత్వం గద్దెదిగడం ఖాయమన్నారు. ప్రభుత్వం రైతులు మూడోకన్ను తెరవకముందే ఈ విషయంలో స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలన్నారు. కడెం ప్రాజెక్టు నీరు దండేపల్లి మండలం 28వ డిస్ట్రీబ్యూటరీ కాలువ వరకు ఇచ్చి, మంచిర్యాల వరకు గూడెం లిఫ్ట్‌ద్వారా వ్యవసాయానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జలసాధన సమితి నాయకులు రాజశేఖర్, అల్లం లచ్చన్న, నరేశ్, రాజన్న, రేండ్లగూడ సర్పంచ్ వెంకటరాజం, నాయకులు అశోక్, లింగన్న పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం


గురువులతో పూర్వ విద్యార్థులు

మంచిర్యాలరూరల్(హాజీపూర్): వారంతా చిన్ననాటి స్నేహితులు.. దాదాపు 31 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిశారు. విద్యార్థి దశలోని ఆట, పాటలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఇకపై ఏటా కలుస్తూ ఒక సంకల్పానికి శ్రీకారం చుట్టి సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని నిర్ణయించుకుని తీర్మానం చేసుకున్నారు. ఈ తీయని జ్ఞాపకానికి ఆదివారం హాజీపూర్ మండలంలోని పద్మావతి గార్డెన్స్ వేదికైంది. 1986–87 విద్యా సంవత్సరంలో మంచిర్యాలలోని కార్మెల్ కాన్వెంట్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుకున్న అప్పటి విద్యార్థులు కాగా నేడు పూర్వ విద్యార్థులుగా కలుసుకున్నారు. అప్పటి గురువులు మేరీ జార్జ్, సిస్టర్ ఆనీస్, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు. పూర్వ విద్యార్థులు అర్జున్, సంజయ్, సురేందర్ అశోక్‌శర్మ, డాక్టర్ రవిప్రసాద్, ఎం.శ్రీనివాస్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, సర్దార్‌ఖాన్, రాజేశ్వర్‌రావు, కల్యాణ్, దీపశ్రీ, ప్రవీణ పాల్గొని సంతోషాల మధ్య తీపి జ్ఞాపకాలను పంచుకున్నారు. గురువులను శాలువాలు, పూలమాలలతో సత్కరించి తమ ఎదుగుదలకు బంగారు బాటలు వేసి అభ్యున్నతికి కృషి చేసిన గురువులను మరచిపోలేమన్నారు.

సెమిస్టర్ విధానం అమలు

ఆసిఫాబాద్‌రూరల్: అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2017–18 విద్యాసంవత్సరంలో సెమిస్టర్ విధానాన్ని అమలు చేస్తున్నామని ఆసిఫాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కోఆర్డినేటర్ నాయిని శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

26న కవి సమ్మేళనం

ఆసిఫాబాద్‌అర్బన్: ప్రొఫెసర్ జయశంకర్, కాళోజీల జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఈ నెల 26న సాయంత్రం 4 గంటలకు ఆసిఫాబాద్‌లోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ బీఎడ్ కళాశాలలో కవి సమ్మేళనం నిర్వహిస్తున్నామని జాగృతి జిల్లా కన్వీనర్ పర్ష చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసక్తి గల కవులు ఈనెల 24లోపు పూర్తి వివరాలకు 9492368313, 9701554070లో సంప్రదించాలని తెలిపారు.

అండర్-17క్రికెట్ జిల్లా జట్టుకు ఎంపిక


ఎంపికైన క్రీడాకారులు


ఆదిలాబాద్‌స్పోర్ట్స్: జిల్లా కేంద్రంలోని లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌లో ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో అండర్ 17 క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో నుంచి పి.ఈశ్వర్, తరుణ్, రాజు, తుషార్, మనోజ్, ఉజేర్, సిద్దు, మణి, కాశీప్, అబాస్‌ఖాన్, రేహాన్, రాజేష్, గజానంద్, పి.శ్రీనివాస్, ఆర్.వెంకటసాయి, రవికిరణ్, స్టాండ్‌బాయ్స్ హరీశ్, కబ్రేజ్, అతిక్ అండర్17జట్టుకు ఎంపికయ్యారు. ఇందులో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి శ్రీనివాస్, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, జిల్లా పేటా సంఘం అధ్యక్షుడు పార్థసారథి, క్రీడా నిర్వాహకులు జయేంద్రపటాస్కర్ ఉన్నారు.

మోసాలు అరికట్టేందుకే ఉచిత వీసాలు

- గల్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి


బసంతరెడ్డి నుంచి ఉచిత వీసాలకు సంబంధించిన లెటర్ తీసుకుంటున్న కొమురయ్య

జన్నారం(ఖానాపూర్): గల్ఫ్ ఏజెంట్ల మోసాలను అరికట్టేందుకు ఉచిత వీసాలు ఇచ్చి, గల్ఫ్ దేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తెలంగాణ గల్ఫ్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాటేటి కొమురయ్య తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ వ్యాప్తంగా అనేక మంది గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారికి ఏజెంట్లు నకిలీ విసాలు ఇవ్వడంతో లక్షలాది రుపాయల అప్పులు అయ్యారన్నారు. వీరిని స్వయంగా చూసిన రాష్ట్ర అధ్యక్షుడు బసంతరెడ్డి ఇటీవల దుబాయ్ వెళ్లినప్పుడు అక్కడి కంపెనీతో ఒప్పందం కుదుర్చుకుని వెయ్యి మందికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఉచితంగా వీసాలు ఇచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. మొదటి విడతగా 50 మందిని మంచిర్యాల జిల్లా పరిధి నుంచి ఎంపిక చేసి వారితో దుబాయ్ వరకు వెళ్లి కంపెనీలో పని పెట్టించే వెంట ఉంటామన్నారు. మొదటి విడతగా ఉపాధి కోసం పంపిన అనంతరం మిగతా వారిని పంపిస్తామన్నారు. మొత్తం 1000 మందికి ఉపాధి కల్పించేందుకు కంపెనీ ఒప్పుకున్నందున విడతల వారీగా పంపిస్తామన్నారు.



సికింద్రాబాద్ 'గాంధీ'లో 17 పోస్టులకు 17 నింపారు.

ఆదిలాబాద్ నుంచి రొడ్డ దేవిదాస్:

తెలంగాణలోని నాలుగు ప్రభుత్వ బీఎస్సీ నర్సింగ్ కళాశాలలు నైరాశ్యంలో ఉన్నాయి. 2013లో ఆదిలాబాద్, జగిత్యాల, సికింద్రాబాద్, 2012లో వరంగల్ నర్సింగ్ కళాశాలలు ప్రారంభమయ్యాయి. కానీ ఇప్పటివరకు ఈ కళాశాలల్లో రెగ్యులర్ సిబ్బందిని నియమించలేదు. దీంతో సిబ్బంది కొరత వేధిస్తోంది. వరంగల్ కళాశాల ప్రిన్సిపల్ మినహా అన్ని కళాశాలల్లో ఇన్‌చార్జీలు, డిప్యుటేషన్‌లపైనే ఉన్నారు. దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడంలేదు. ఉన్న బోధన సిబ్బందిపైనే పనిభారం పెరిగిపోతోంది.

> **తెలంగాణలోని అన్ని కళాశాలల్లో కలిపి 248 టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులకు గాను 179 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.**



నర్సింగ్‌పై నజరేదీ?

> ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు.

నైరాశ్యంలో నర్సింగ్ కళాశాలలు

- **నాలుగు జిల్లాల్లో భర్తీకాని పోస్టులు**
- **248 పోస్టుల్లో 179 ఖాళీ.. 69 భర్తీ**
- **రెగ్యులర్ పోస్టుల్లేవు.. నిధులూ లేవు..**
- **విద్యార్థులకు అందని బోధన**
- **భవనాలులేక ఆస్పత్రి గదుల్లో వసతి**

ఒక్క రూపాయీ రాలె..

నాలుగు జిల్లాల్లోని నర్సింగ్ కళాశాలలకు ఇప్పటివరకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. దీంతో విద్యార్థులకు కావాల్సిన పరికరాలు, ఇతర సౌకర్యాలు కల్పించలేకపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అయినా పరిస్థితి మారుతుందనుకుంటే అదేతీరు కొనసాగుతోంది. గత, ప్రస్తుత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు నాణ్యమైన విద్యాబోధన అందడం లేదు. కళాశాల నిర్వహణకు నిధులు విడుదల చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా ఇంతవరకు విడుదల చేయలేదు. ప్రతి కళాశాలకు సుమారు రూ.10 కోట్లు అవసరం ఉంటాయని అధికారులు పేర్కొంటున్నారు. ఎన్నిసార్లు ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రావడం లేదు. కళాశాల మంజూరుతోనే నిధులు విడుదల చేయాల్సి ఉన్నా.. కేవలం నర్సింగ్ సీట్లు కేటాయించి విద్యార్థినులకు ప్రవేశాలు కల్పించారు.


ఒక్కపోస్టూ రెగ్యులర్ కాదు

నాలుగు జిల్లాలో వరంగల్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ మినహా మిగతా జిల్లాల్లో ఇప్పటి వరకు ఒక్క రెగ్యులర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు. రెగ్యులర్ ప్రిన్సిపల్ ఉంటేనే ప్రభుత్వం నుంచి నిధులు విడుదలవుతాయి. కానీ.. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విద్యార్థినులకు బోధన కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఆయా ఆస్పత్రుల్లో పనిచేస్తున్న సీనియర్ స్టాఫ్ నర్సులను డిప్యుటేషన్‌పై నర్సింగ్ కళాశాలలకు పంపించి బోధన చేయిస్తున్నారు. బోధన సమయంలో విద్యార్థినులకు అవసరమైన పరికరాలు, న్యూట్రిషన్, ప్రాక్టికల్ మెటీరియల్, లైబ్రరీ, ల్యాబ్‌లు, ఎంసీహెచ్ వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నా.. ఆ దిశగా ఆలోచన చేయడం లేదు.

రోగుల వార్డుల్లో వసతి



నాలుగు జిల్లాల్లో 850 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఆదిలాబాద్ నర్సింగ్ కళాశాల విద్యార్థినుల పరిస్థితి దారుణంగా ఉంది. కళాశాలలో ప్రస్తుతం నాలుగు బ్యాచ్‌లలో 160 మంది విద్యార్థినులు చదువుతున్నారు. ఏపీలోని శ్రీకాకుళం, కాకినాడ, కర్నూల్, విజయవాడ, తెలంగాణలోని వరంగల్, కరీంనగర్, ఖమ్మం, జిల్లాలకు చెందిన విద్యార్థులు ఇక్కడ ఉన్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన వీరికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. నర్సింగ్ కళాశాలకు ఇప్పటివరకు సొంత భవనం, వసతి గృహం లేవు. దీంతో రిమ్స్ ఆస్పత్రిలోని మూడో అంతస్తులో కళాశాల, రోగుల వార్డులను వసతికి ఉపయోగిస్తున్నారు. భోజనం సైతం మెడికల్ కళాశాల మెనూ నుంచే ఇస్తున్నారు. దీని కోసం రూ. రెండు వేలు తీసుకుంటున్నారు. జగిత్యాలలో కళాశాల భవన నిర్మాణం ఇంకా కొనసాగుతోంది. ప్రస్తుతం ఇక్కడ ఏరియా ఆస్పత్రిలో కళాశాల నడుస్తోంది.



ఈ పీడీఎస్‌లో వెనకంజలో ఉన్న జిల్లాలు..

ముందంజలో ఉన్నవి

> రాష్ట్రంలో తొలిసారిగా ఆహార భద్రత కార్డుల్లో మతాల వారీగా గణన చేశారు. ఈ పాస్ విధానానికి మతాలతో సంబంధం లేకున్నా ప్రభుత్వం ఈ వివరాలు సేకరించింది.

31 జిల్లాల్లో ఆహార భద్రత కార్డులు

85,42,213

నల్లగొండ నుంచి బొల్లం శ్రీనివాస్:

ప్రజాపంపిణీ వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం ఈ పాస్ విధానం అమల్లోకి తెస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో అమలు చేస్తున్న ఈ-పాస్ (ఎలక్ట్రానిక్ పోర్టల్ అస్సెస్ సర్వీసెస్) విధానం ఫలితాలను ఇస్తుండడంతో దీన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఆహారభద్రత పథకం కింద లబ్ధిపొందుతున్న కార్డుదారుల వివరాలు, ఫోన్ నంబర్లను రెవెన్యూ యంత్రాంగం సేకరిస్తోంది. వీటినన్నింటినీ ఈ పీడీఎస్ పోర్టల్‌లో నమోదు చేస్తున్నారు. జూలై 1 నుంచి రెవెన్యూ యంత్రాంగం ఈ కసరత్తు చేపట్టింది.

మతాలవారీగా కార్డుదారులు

తొలిసారిగా మతాలవారీగా ఆహార భద్రత కింద లబ్ధి పొందుతున్న కార్డుదారులను గణన చేశారు. మొత్తం 85.42 లక్షల కార్డుల్లో హిందువులవి 37,75,808, ముస్లింలు 5,21,933, క్రిస్టియన్లు 1,39,533, సిక్కులు 1,398, బుద్దిస్టులు 514, జైనులు 572, ఇతర మైనార్టీలు 2,331, ఇతరులవి 3,248 కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం ప్రచార కార్యక్రమానికి ఉపయోగించుకునేందుకు ప్రజాపంపిణీ కింద వీరి లెక్కలు తీసి పెట్టింది. అన్ని మతాలకు ఆహార భద్రత కల్పిస్తున్నామని చెప్పుకోవడానికి మతాలవారీగా కార్డులదారుల సంఖ్య వివరాలు తీసుకుంది.



ఇక పక్కా లెక్క!

రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఇలా కట్టడి చేస్తారు..

- నిరుపేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యం జిల్లాలు, రాష్ట్రాల సరిహద్దులు దాటి పక్కదారి పడుతోంది.
- దీనికి చెక్ పెట్టేందుకే ప్రభుత్వం ఈ - పాస్ విధానాన్ని పక్కాగా అమలు చేస్తోంది.
- ముందుగా ఈ పాస్ విధానంపై డీలర్లు, తహసీల్దార్లు, సివిల్ సప్లయీస్, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.
- ఈ పాస్ మిషన్లు దశలవారీగా రాష్ట్రంలోని అన్ని జిల్లాల రేషన్ దుకాణాలకు రానున్నాయి.
- ఈ విధానంతో ప్రజాపంపిణీ వ్యవస్థలో చోటుచేసుకుంటున్న అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లువుతుంది.
- లబ్ధిదారులు దుకాణాలకు వచ్చినప్పుడు వేలిముద్రలు తీసుకుని సరుకులు పంపిణీ చేస్తారు.
- కార్డుపైన ఉన్న కుటుంబ సభ్యుల్లో ఎవరైనా వేలిముద్ర వేసి సరుకులు పొందవచ్చు.
- రేషన్ దుకాణానికి సరుకులు వచ్చిన సమాచారం, కార్డుదారులు డీలర్ నుంచి సరుకులు తీసుకున్న సమాచారం వెంటనే కార్డుదారుల ఫోన్ నెంబర్‌కు వెళ్తుంది.
- డీలర్ వద్ద ఎం-రిజిష్టర్ అనేది ఇక ఉండదు. ఈ పాస్‌లోనే అన్ని వివరాలు నిక్షిప్తమై ఉంటాయి.
- దీంతో పాటే పోర్టబులిటీ విధానాన్ని కూడా ప్రవేశపెట్టనున్నారు.
- కార్డుదారులు రేషన్ సరుకులు తమకు కేటాయించిన దుకాణాల్లోనే కాకుండా అందుబాటులో ఉన్న ఏ దుకాణం నుంచి అయినా పొందవచ్చు.

31 జిల్లాల్లో 85,42,213 ఆహార భద్రత కార్డులున్నాయి.. 3,12,14,828 మంది లబ్ధిపొందుతున్నారు. మొత్తం కార్డుల్లో ఇప్పటివరకు 44,45,337 కార్డులు ఈ పీడీఎస్ పోర్టర్‌లో నమోదయ్యాయి. మిగతా 40,96,876 కార్డుదారుల వివరాల అప్‌డేట్ చేయలేదు.

గురువులకు ప్రణామం..

- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక
- మంచిర్యాల నుంచి యోగేశ్వర్ • ఖానాపూర్ నుంచి కిషన్ • రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు • సెప్టెంబర్ 5న ప్రదానం

విద్యార్థులకు బంగారు భవితనిస్తూ.. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ.. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. నిత్యం సమాజసేవలో భాగస్వాములవుతున్నారు.. ఆ ఉపాధ్యాయులు.. ప్రభుత్వం వారిని గుర్తించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. వారి సేవలకు తగిన గుర్తింపు లభించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

సేవ.. ఆయన తోవ

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వచ్చేనెల 5తేదీన అవార్డు అందుకోనున్నారు. జాతీమ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన యోగేశ్వర్‌కుడీఈవో డాక్టర్ కె.రవికాంత్‌రావు, ఎంఈఓ దాసరి శ్రీనివాస్, డీఈఓ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

కుటుంబ నేపథ్యం..

యోగేశ్వర్ స్వగ్రామం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్. తండ్రి బసవయ్య చేనేత కార్మికుడు. తల్లి సమ్మక్క గృహిణి. భార్య అరుణ మంచిర్యాల ఆర్‌అండ్‌బీ శాఖలో సీనియర్ అసిస్టెంట్. పెద్ద కుమారుడు సాహిత్ యుఎస్‌ఏలో ఉద్యోగం చేస్తున్నారు. రెండో కుమారుడు వినీత్ సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్నారు.

చదువు–ఉద్యోగం..

ఇంటర్ వరకు చెన్నూర్, డిగ్రీ (బీఎస్సీ–బీజెడ్సీ) మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టీటీసీ వికారాబాద్, బీఎడ్ అన్నామలై యునివర్శిటీ(88–89), ఎంఈడీ అన్నామలై యునివర్శిటీ(90–91)లో విద్యనభ్యసించారు. 1987న



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న యోగేశ్వర్

ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా రామకృష్ణాపూర్ బాలుర హైస్కూల్‌లో మొదటిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా 2001లో పదోన్నతితో బెల్లంపల్లి టేకులబస్తీ ఉన్నత పాఠశాలలో నియామకమయ్యారు.

అవార్డులు..

- 2008లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.
- 2006లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు.
- 2012లో జీవవైవిధ్య అంతర్జాతీయ అవార్డు.
- పర్యావరణంపై మానవ అభివృద్ధి శాఖచే 2014, 2017లో అవార్డు
- 2009లో ఉత్తమ గ్రీన్‌కోర్ అవార్డు.
- 2010లో ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ రంగస్థల నటుడి అవార్డు
- 2009లో హెచ్‌ఐవీ ప్రచారంపై జిల్లా స్థాయి అవార్డు
- 2008లో ఇండియన్ సైన్స్ కాంగ్రేస్ డెలిగేట్ అవార్డు
- ఎన్‌సీసీ ఉత్తమ అధికారిగా 2003లో అవార్డు
- 2008లో గోల్ట్‌మెడల్, స్కౌట్స్ అండ్ గైడ్స్ విభాగంలో 1991,1996లో వెండి పథకం అవార్డుతో ఉత్తమ అధికారిగా ఎంపిక.
- మన టీవీలో పర్యావరణ పరిరక్షణపై మట్టి వినాయకులనే పూజించాలనే అంశంపై ప్రసంగించే అవకాశం రావడం విశేషం.

బాధ్యత పెరిగింది..



గుండేటి యోగేశ్వర్

చేనేత కార్మికుడి కొడుకుగా జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా తల్లిదండ్రుల నాకోసం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చిందని భావిస్తున్నాను. అవార్డు నా వృత్తికి మరింత బాధ్యతను పెంచింది. విద్యార్థులకు సేవ చేయడంతోనే నాకు తృప్తి. నా వద్ద చదువుకుంటున్న విద్యార్థులు కూడా నాలాగే జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నాను.

సేవా దృక్పథం.. ఆయన నైజం



2014లో హోంమంత్రి చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న కిషన్



కిషన్, పాతఎల్లాపూర్ పాఠశాల

ఖానాపూర్: ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ మరోవైపు సామాజిక సేవా రంగంలో రాణిస్తున్నారు ఖానాపూర్ మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్. పాత ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కడెం మండలంలోని దేవునిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1998లో ఉపాధ్యాయుడిగా మొదటిసారి విధుల్లో చేరి అనంతరం జరిగిన బదిలీల్లో కడెం మండలంలోని కొండుకూరు, లక్ష్మీసాగర్, పాత మద్దిపడగ పాఠశాలలో పని చేసి ప్రస్తుతం ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

అవార్డులు..

2009 నుంచి 2017 వరకు కిషన్ 10 అవార్డులు పొందారు.

- 2009లో ఏయిర్ ఇండియా ముంబై వారిచే ఏయిర్ ఇండియా బోల్ట్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2010లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ రత్న అవార్డు.
- 2011లో రాష్ట్ర దళిత కళామండలి ఆధ్వర్యంలో ''ట్రూ ఇండియా '' అవార్డు.
- 2012లో తిరుపతికి చెందిన చెదలవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2013లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2014లో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2015లో 'గ్లోబల్ టీచర్ రోల్ మోడల్ ' అవార్డు.
- 2015లో సర్వేపల్లి సంస్థ వారి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2015 రాష్ట్ర అవతరణ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ సామాజిక ఉపాధ్యాయ అవార్డు.



శనివారం వరకు బాసర వద్ద గోదావరిలో నీటిమట్టం..




ఆదివారం సాయంత్రం ఉధృతంగా గోదావరి..

ఒక్కరోజులో ఎంత మార్పు..!

నిర్మల్‌రూరల్: కాలం కలిసి వస్తే.. క్షణంలో ఏదైనా జరగొచ్చు. ఇదిగో ఈ గోదారమ్మను చూడండి. మొన్నటిదాకా నీళ్లు లేక.. ఆకాశానికేసి ఆశగా చూసింది. రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఒక్కసారిగా నిండిపోయింది. ఒడ్డును తాకుతూ పరవళ్లు తొక్కుతోంది. శనివారం వరకు ఎండినట్లున్న నది.. ఆదివారం సాయంత్రానికి నిండుగా మారింది.

సారంగాపూర్‌లో భారీ వర్షం



సారంగాపూర్‌లోని పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు.. స్వర్ణ ప్రాజెక్టులో 1177 అడుగులకు చేరిన వరద నీరు(ఇన్‌సెట్లో)

సారంగాపూర్(నిర్మల్): సారంగాపూర్ మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని ప్రధాన చెరువులు, కుంటల్లో భారీగా వరదనీరు వచ్చి చేరింది. స్వర్ణ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు. ఎగువప్రాంతం మహారాష్ట్రలోనూ కురిసిన భారీ వర్షానికి 5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో నీటిమట్టం ప్రస్తుతం 1177 అడుగులకు చేరుకుంది. మరో ఆరు అడుగుల నీరు చేరితే పూర్తిస్థాయి నీటిమట్టంతో ప్రాజెక్టు కళకళలాడనుంది. మండలంలోని బోరిగాం, ఆలూరు చెరువులు పూర్తిగా నిండుకుని అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆయా గ్రామాల్లో చెరువులు జలకళను సంతరించుకున్నాయి.


భైంసా: గతేడాది పొలాల సందడి(ఫైల్)


కెరమెరి: ఎడ్ల అలంకరణ సామగ్రి కొనుగోలు చేస్తున్న రైతులు


జైనూర్: పొలాల సందర్భంగా మార్కెట్లో రైతుల సందడి..

ఎడ్ల పండుగ..

ఆరుగాలం వ్యవ'సాయం' చేస్తూ.. రైతాంగానికి తోడుగా ఉండే మూగ జీవం ఎద్దు.. సాగు పనుల్లో ఎద్దు పాత్ర కీలకం.. ఆ కష్టాన్ని గుర్తించిన రైతులు ఎడ్లను దైవంగా భావించి ఏటా శ్రావణమాసం బహుళ అమావాస్య రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సంప్రదాయం పురాతన కాలం నుంచి వస్తోంది. ఎద్దును పూజించే పండుగ పొలాల సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

• నేడు పొలాల అమావాస్య • ఎడ్లకు పూజలు, ప్రత్యేక అలంకరణ • గ్రామాల్లో ఊరేగింపు • మార్కెట్లో పండుగ సందడి

భైంసా(ముథోల్)/కెరమెరి(ఆసిఫాబాద్)/జైనూర్ (ఆసిఫాబాద్): శ్రావణమాసంలో వచ్చే చివరి పండుగ పొలాల. ఈ పండుగను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకుంటారు. పండుగకు ఒక రోజు ముందుగానే పల్లెల్లో ఎడ్లను శుభ్రంగా కడిగి ఇళ్లకు తీసుకవస్తారు. కొమ్ములకు రకరకాల రంగులు, వీపుపై రంగుల బొమ్మలు వేస్తారు. వీపుపై జూలు, మెడలో గంటలతో పాటు బహు సుందరంగా ఎడ్లను అలంకరిస్తారు. పొలాల పండుగ రోజు సాయంకాలం ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ ఎడ్లను ఐదు సార్లు తిప్పుతారు. గ్రామ పటేల్ తోరణం తెంపితే గానీ ఎడ్ల జతలు గ్రామాల్లోకి వెళ్లే అనుమతి ఉండదు.

ఎడ్లకు నైవేద్యంగా...

దేవాలయాల్లో ప్రదక్షిణల అనంతరం ఇళ్లకు తీసుకువచ్చిన ఎడ్ల జతలకు రైతులు పూజలు చేసి ఆ రోజు చేసిన వంటకాల్ని నైవేద్యంగా తినిపిస్తారు. ఎడ్లు తిన్న వాటిని కుటుంబ సభ్యులు ఆరగిస్తారు. ఇది పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారంగా పెద్దలు చెబుతున్నారు. ఎడ్లు లేని రైతులు కూడా తమతమ బంధువుల ఎడ్ల జతలను తీసుకవచ్చి పూజలు నిర్వహిస్తారు. మరికొన్ని చోట్ల మట్టితో చేసిన ఎడ్లను పూజిస్తారు.

వ్యాధులు తీసుకు పోరా 'బడిగ'..

పొలాల అమావాస్య మరుసటి రోజు బడిగ పండుగ చేయడం ఆనవాయితీ. శ్రావణమాసంలో నెల రోజులు మాంసాహారాన్ని భుజించకుండా నియమ నిష్టలు పాటించిన వారు మంగళవారం రోజు బడుగ పండుగ జరుపుకుని మాంసాహారం భుజిస్తారు. అనంతరం మాంసాహారం స్వీకరిస్తారు. ''ఈగలు, దోమలు, రోగాలు, తీసుకపోరా బడిగా'' అంటూ ఇంటి నుంచి కేకలు వేస్తూ.. రాత్రి చేసిన పిండివంటల నైవేద్యాన్ని తీసుకొని గ్రామ పొలిమెరకు వెళ్తారు. అక్కడ జమ్మిచెట్టుకు పూజలు చేసి నైవేద్యాన్ని ఆరగిస్తారు. ఆ రోజు నుంచి ఈగలు, దోమలు, వ్యాధులు పారిపోతాయని నమ్మకం.

బరువులు దించే కార్యక్రమం..

పొలాలకు ముందు రోజు భైంసా, నిర్మల్ ప్రాంతంలో బరువులు(ఉప్పులు) దించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బసవన్నలపై మోతుకనారలతో బరువులు దించుతారు. జీలకర్ర, ఎల్లిపాయలతో తయారుచేసిన కషాయాన్ని బసవన్నలకు తాగిస్తారు.

భువిపైకి శివుడు..

బసవన్నలను చూసేందుకు ఈ రోజు కైలాసనాథుడైన శివుడు, పార్వతీ, గంగాదేవీలతో భువిపైకి వస్తారని భక్తుల నమ్మకం. ప్రతీ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శివపార్వతులు ఉంటారని, బసవన్నలను చూసి వాటి బాధలను తొలగిస్తారని భక్తుల విశ్వాసం.

బసవన్నలకు హారతులు..

బసవన్నలను శుభ్రంగా కడిగిన తర్వాత గ్రామదేవతల చుట్టూ తింపుతూ 'హరహరమహాదేవ శంభోశంకరా'.. పార్వతీ ప్రతిహర మహాదేవ్'... అంటూ దేవుళ్లను రైతులు గుర్తుచేసుకుంటూ ముందుకువెళ్తారు. హనుమాన్ ఆలయాల వద్ద సామూహిక కల్యాణాలు జరిపించి బసవన్నలకు హారతులు ఇస్తారు. ఇళ్లలోనూ పూజలు చేస్తారు.

మార్కెట్‌లో సందడి...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మార్కెట్లో పండుగ సందడి కనిపిస్తోంది. బసవన్నలకు అలంకరించే సామగ్రిని రైతులు కొనుగోలు చేస్తున్నారు. రైతులతో మార్కెట్ కళకళలాడుతోంది.

ఆలయాల్లో జనసందోహం..

పొలాల పండుగ సందర్భంగా ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఆలయాలు కిటకిటలాడనున్నాయి. ఎడ్లను ఆలయాల చుట్టూ తిప్పేందుకు రైతులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.

ఎడ్లే మా దైవాలు..

ఎడ్లు పని చేయడం వల్లనే మేం వ్యవసాయం చేయగల్గుతున్నాం. జీవనం సాగించగల్గుతున్నాం. ఎడ్లే మా దేవాలు.. మేం అనాదిగా పూజలు చేస్తున్నాం.

– సేర్ల రాములు శివునూర్, జైనథ్



పొరబాడుగ..

ఉట్నూర్‌రూరల్(ఖానాపూర్): గిరిజన గ్రామాల్లో ప్రజలు వ్యవసాయం చేస్తూ జీవిస్తారు. పచ్చని ప్రకృతి నడుమ వారి పొలాలు సుందరంగా కనిపిస్తాయి. గిరిజనులు సంతోషంగా సంబరంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పొరబాడుగ. రెండు రోజులుగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. మొదటి రోజు 'పొర' అని రెండో రోజు 'బాడుగ' అని కొలాం భాషలో పిలుస్తారు. ఎడ్లను శుభ్రంగా కడిగి వాటి కొమ్ములకు రంగులు వేస్తారు. కొత్త ముకుతాడు, ఎడ్ల కాళ్లకు గజ్జెలు వివిధ వస్తువులతో అలంకరిస్తారు. ఎడ్లపై పసుపు హస్త ముద్రికలు వేస్తారు. సాయంత్రానికి నడిదమ్మ (ఊరిదేవత) వద్ద ఊరి జనం భక్తి కీర్తనాలు రాగయుక్తంగా పాడుకుంటారు. హర హర మహాదేవ్ అని వారి కొలాం భాషలో పాటలు ఉంటాయి. ప్రతి ఇంటి నుంచి హారతి నడిదమ్మ వద్దకు తీసుకొని వస్తారు. ఊరిలో పురుషులంతా కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తారు. పూజ అనంతరం ఎడ్లను 'నడిదమ్మ' వద్ద తిప్పుతారు.



పూర్వీకులు చుపిన దారిలో నడుస్తున్నాం..

ఎడ్లు రైతుకు స్నేహాలు. మా జీవితంలో వాటిని కుటుంబ సభ్యులుగా భావిస్తాం. దైవాలుగా పూజించాలని మా పూర్వీకులు చెప్పారు. మా ముందు తరాలకు మేం చెప్తాం. వారు చూపిన మార్గంలోనే నడుస్తున్నాం. వ్యవసాయం చేస్తూ ఆనందంగా జీవిస్తున్నాం.

– మడావి జంగు శివునూర్, జైనథ్

ప్రత్యేక సంప్రదాయం..

ఊరి దేలా (దేవరి) పిండితో అబ్బాలు డబ్బాలు (దీర్ఘచతురస్రాకారం)తో గీస్తారు. ఒకొక్క డబ్బాలో ఒక జత ఎడ్లను నిలబెడతారు. ఎద్దులకు మధ్య సందులో ఈ కుటుంబంలోని వ్యక్తి హారతి పట్టుకుని నిల్చుంటారు. ఊరి దేవర ముందుగా పసుపుతో తయారు చేసిన గోళాలలు (లడ్డు నిర్మాణాన్ని పోలి ఉంటాయి) పడేస్తారు. దీనిని కొలాం భాషలో (డుటి పేకాద్) అని పిలుస్తారు. దేవరి పిండి వంటలను తమ తమ ఎడ్లకు తినిపిస్తారు.

ఎడ్లకు నమస్కరించి..

ఎడ్లకు పిండి వంటలు నైవేద్యంగా పెట్టి నమస్కరిస్తారు. ఎడ్లు భుజించగా మిగిలిన ఆహారాన్ని ఊరి ప్రజలంతా 'కొందలే అంబల్'గా భక్తి భావంతో భుజిస్తారు. ఆ కార్యక్రమం ముగించిన అనంతరం తమ 'దెయ్యాల మూల' వద్ద వేదుర కర్ర (బాడియా) రెండు టేకు ఆకుల మధ్యలో బోనం (పిండి వంటలు)లను ముడికట్టి ఉంచుతారు. దానిని మురాతలే బోనంగా పిలుస్తారు. మరుసటి రోజు బాడుగ పండుగ నిర్వహిస్తారు.


అలంకరణలో బసవన్న

పండుగ ప్రత్యేకత

తెల్లవారు జామున మేలుకొని ప్రతీ ఇంటా పురుషుడు జాగేయ్ మాతారి జాగేమ్ అని నినదిస్తారు. ఇళ్ల నుంచి జాగేయ మాతరి జాగేయ్ అనుకుంటూ బోనం పట్టి తడకలను తదితర వస్తువులతో ధ్వనిచేస్తూ బాడుగలను పట్టి నడిదమ్మ వద్దకు చేరుకుంటారు. ఊరిలోని పురుషులంతా తమ ఇళ్లలోంచి జాంగేయ్ మాతారి.. జాంగేయ మాతరి అంటూ శివం దగ్గరకు వెళ్తారు. ఆ తర్వాత మహిళలు నడిదమ్మ దగ్గర ఆవుపేడతో అలుకు చల్లుతారు. కొత్త చీపురుతో ఊడుస్తారు. మిగిలిన ఆవు పేడను ఊరి ముందు వడబోస్తారు.. శివం దగ్గర బాడుగలను క్రమ పద్ధతిలో పెడతారు. అనంతరం 'మాత్తరి మూర్తుల్' అనే దేవతకు నైవేద్యం సమర్పించి బోనంను విందుగా స్వీకరిస్తారు. విందు తర్వాత ఏడు రకాల ఔషధ మూలికలను సేకరించి ఇంటికి తీసుకొస్తారు. మొక్కలను నీటితో శుద్ధి చేసి ఇంట్లో భద్రపరుస్తారు. శివంకు వెళ్లిన వారు స్నానం చేసి గృహం లోపలికి ప్రవేశిస్తారు. మహిళలు, ఆవుపేడతో తమ గృహాన్ని శుభ్రపర్చి బాడుగ రోజున అనేక గ్రామాల నుంచి బంధువులు, కొత్త మనుష్యులు వస్తూ పోతూ పలకరిస్తుంటారు. ''బడుగ దినం'' రోజున సాయంత్రం రాత్రి పితృదేవతలకు నైవేద్యాలు సమర్పిస్తారు. బాడుగ రోజున ప్రతి గృహంలో మాంసాహారంతో కూడిన విందు ఉంటుంది. ఒకరి గృం నుంచి మరొకరి గృహం వద్దకు వెళ్లి పిండి వంటలను స్వీకరిస్తారు. దేవుళ్లకు సగాల వారీగా నైవేద్యం సమర్పిస్తారు.

ఎస్సార్పీ-3లో కార్మికుడి దుర్మరణం

గనిలో టబ్బులు మీదపడి రాజయ్య మృతి ● అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదం : కార్మిక సంఘాలు





రోదిస్తున్న కుటుంబ సభ్యులు, ఇన్‌సెట్‌లో మృతదేహం వద్ద కార్మిక సంఘాల నాయకులు

శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ(శ్రీరాంపూర్)-3 భూగర్భ గనిలో టబ్బులు మీదపడి ఓ కార్మికుడు దుర్మరణం చెందాడు. తోటి కార్మికుల కథనం ప్రకారం.. చెన్నూరు సమీపంలోని ఎల్లక్కపేటకు చెందిన రత్న రాజయ్య(57)కోల్‌ఫిల్లర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి షిఫ్ట్ డ్యూటీకి వచ్చాడు. అతన్ని అధికారులు యాక్టింగ్ ట్రామర్‌గా పనులకు పురమాయించారు. దీంతో అండర్‌గ్రౌండ్‌లోని 6సీమ్ 17 లెవల్ 20 డిప్ 16 క్రాస్ కట్ వద్ద గల జంక్షన్‌లో ట్రామర్‌గా విధులకు వెళ్లాడు. ఆదివారం ఉదయం కొంతసేపు ఐతే పనులు పూర్తవుతాయన్న సమయంలో ప్రమాదానికి గురయ్యాడు. పై నుంచి వచ్చిన టబ్బులను కింద ఉన్న ఖాళీ టబ్బులకు జతచేసి లైన్ మార్చే పనిలో నిమగ్నమై ఉండగా, ఒక్క సారిగా టబ్బులు జారీ అతనిపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఇతర కార్మికులెవరూ లేరు. కొద్ది సేపటికి సమీప లెవల్‌లో పని చేస్తున్న కార్మికులు అటు వెళ్తుండగా గమనించి అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే రాజయ్యను టబ్బుల కింద నుంచి బయటికి తీసి. రామకృష్ణపూర్ ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. రాజయ్య తలకు, ఛాతీ భాగంలో తీవ్ర గాయాలయ్యాయి. మృతునికి భార్య రాజేశ్వరి, కుమారులు సత్యనారాయణ, సంతోష్, కూతురు సౌందర్య ఉన్నారు. కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు పలువురిని కలచివేశాయి.

డిపెండెంట్ ఉద్యోగం ఇప్పిస్తాం

విషయం తెలుసుకున్న వెంటనే శ్రీరాంపూర్ జీఎం ఎస్‌డీఎం సుభాని, ఎస్‌ఓటుజీఎం వీపీ సత్యనారాయణ, డీజీఎం(పర్సనల్) చిత్తరంజన్‌కుమార్, ఏజెంట్ విజయ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ రమేష్, గని సంక్షేమ అధికారి రాజు ఆస్పత్రికి చేరుకున్నారు. ప్రమాద వివరాలను తోటి కార్మికుల నుంచి అడిగి తెలుసుకున్నారు. వారితో పాటు గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, నాయకులు బంటు సారయ్య, బండి రమేష్, మహిపాల్‌రెడ్డి, పానుగంటి సత్తయ్య, నీలం సదయ్య, గోపాల్ ఆస్పత్రి వద్ద మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కంపెనీ నుంచి వచ్చే నష్టపరిహారాలు, డిపెండెంట్ ఉద్యోగం త్వరగా ఇప్పిస్తామన్నారు.

అధికారులపై కేసులు పెట్టాలి: ఏఐటీయూసీ

వీటీసీలో శిక్షణ ఇవ్వకుండా రాజయ్యను యాక్టింగ్ ట్రామర్‌గా విధులకు పంపి అతని మరణానికి అధికారులు కారణమయ్యారని, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శులు ముస్కె సమ్మయ్య, పీ భానుదాస్, బ్రాంచి సెక్రెటరీలు ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, నాయకులు హన్మంతు, హెచ్‌ఎమ్మెస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు పేరం రమేశ్, కరీముల్లా, గోల్ల సత్యనారాయణ తదితరులు ఏరియా ఆస్పత్రి వద్దకు వచ్చి అధికారులపై మండిపడ్డారు. పని స్థలం వద్ద హ్యాండ్ లివర్లు, ఇతర రక్షణ పని ముట్లు లేవన్నారు. పోస్టుమార్టం కోసం మంచిర్యాల ప్రభుత్వాసుపత్రి వద్దకు తీసుకువచ్చిన రాజయ్య మృతదేహాన్ని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య సందర్శించారు. రక్షణ చర్యల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి ప్రమాద కారకులైన అధికారులపై డీజీఎంఎస్ విచారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్కే-5బీలో కార్మికుడికి తీవ్ర గాయాలు

పరిస్థితి విషమం.. హైదరాబాద్‌కు తరలింపు



శ్రీరాంపూర్(మంచిర్యాల జిల్లా): శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఆర్కే–5బీ గనిలో ప్రమాదవశాత్తు యాక్టింగ్ ట్రామర్ దాసరి లచ్చయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. కోల్‌ఫిల్లర్‌గా పని చేస్తున్న లచ్చయ్య శనివారం రాత్రి షిఫ్ట్ విధులకు హాజరయ్యాడు. ఆయన్ను అధికారులు యాక్టింగ్ ట్రామర్‌గా విధులకు పంపారు. భూగర్భ గనిలో 4సీమ్ నుంచి 3 సీమ్‌కు వెళ్లేందుకు 10 లెవల్ వద్ద టన్నెల్ కడుతున్నారు. బొగ్గు రవాణ కోసం ట్రాక్‌లైన్ వద్ద విధుల్లో ఉన్న లచ్చయ్యను తాడుతో కాకుండా జామ్‌లతో టబ్బులను పోనివ్వాలని అండర్ మేనేజర్ ఎల్లయ్య ఆదేశాలు ఇచ్చారు. అదే పనిలో ఉండగా ఒక్క సారిగా టబ్బులు జారడంతో వాటిని జామ్‌తో ఆపబోతూ రోలర్‌పై పడ్డాడు. దీంతో అతని తలకు గాయమైంది. దవడ విరిగింది. వెంటనే ఆయన్ను తోటి కార్మికులు ఉపరితలానికి తీసుకువచ్చి అక్కడి నుంచి రామకృష్ణపూర్ ఏరియా ఆస్పత్రికి తరలించారు. గని మేనేజర్ రాజేందర్, గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఫిట్‌సెక్రెటరీలు నీలం సదయ్య, మహేందర్‌రెడ్డి తదితరులు వైద్యులను ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు వెంటనే హైదరాబాద్‌కు రిఫర్ చేశారు.

ఓసీపీ-3లో కాపర్ కేబుల్ చోరీ

యైటింక్లయిన్‌కాలనీ(పెద్దపల్లి జిల్లా): రామగుండం ఏరియా-2 పరిధిలోని ఓసీపీ-3 ప్రాజెక్టులో శనివారం రాత్రి కాపర్ కేబుల్ చోరీకి గురైంది. ప్రాజెక్టులోని డ్రిల్ యంత్రాలకు విద్యుత్ సరఫరా చేసే త్రీకోర్ ఆర్మ్‌డ్ కాపర్‌కేబుల్‌ను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించుకుని ఎత్తుకెళ్లారు. దీంతో ప్రాజెక్టు క్వారీలోని మూడు డ్రిల్‌యంత్రాలు నిలిచిపోయాయి. గమనించిన అధికారులు ఆదివారం దొంగిలించిన కాపర్ కేబుల్ స్థానంలో కొత్తదాన్ని అమర్చి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. చోరీకి గురైన కేబుల్ విలువ సుమారు రూ. 50వేల వరకు ఉంటుందని భావిస్తున్నారు. కాగా ఇటీవల కాలంలో జరుగుతున్న కాపర్ కేబుల్ చోరీ ఘటనల్లో ఇది ఐదోది.

స్పెషల్ అలవెన్స్‌కు ఒప్పుకోకుంటే సమ్మె

ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సీతారామయ్య



మాట్లాడుతున్న వాసిరెడ్డి సీతారామయ్య

శ్రీరాంపూర్, గోదావరిఖని: ఈ నెల 17,18,19వ తేదీల్లో రాంచీలో జరిగిన జేబీసీసీఐ చర్చల్లో పూర్తి స్థాయిలో వేతన ఒప్పందం జరగలేదని, కేవలం మూల వేతనం పెంపుపై మాత్రమే అంగీకారం కుదిరిందని ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వి సీతారామయ్య తెలిపారు. ఆదివారం ఆయన మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో, పెద్దపల్లి జిల్లా గోదావరిఖనిలో నిర్వహించిన విలేకరుల సమావేశాల్లో మాట్లాడారు. బేసిక్, వీడీఏ, ఎస్‌డీఏ, క్వార్టర్లీ బోనస్‌ను కలుపుకుని 21 శాతం వేతనాల పెంపునకు అంగీకరించినట్లు తెలిపారు. డీపీఈ గైడ్‌లైన్స్ ప్రకారం ఏ ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకైనా 15 శాతం మించి వేతనాలు పెంచరాదని కేంద్ర నిర్ణయం తీసుకుందని తొలుత యాజమాన్యం పేర్కొందని, అయితే తాము ఒప్పుకోలేదన్నారు. దీంతో యాజమాన్యం దిగి వచ్చి 21 శాతం పెంచేందుకు ఒప్పుకుందన్నారు. 9వ వేజ్‌బోర్డులో ఇచ్చిన 4 శాతం స్పెషల్ అలవెన్సును కూడా ఇందులో కలుపుకోవాలని ప్రతిపాదన చేయగా, తాము వ్యతిరేకించామని తెలిపారు. ఈ 4 శాతం అలవెన్సుపై ఈ నెల 24న ఢిల్లీలో సమావేశం జరగనుందన్నారు. ఇందులో 21 శాతంతో సంబంధం లేకుండా 4 శాతం స్పెషల్ అలవెన్సు ఇస్తేనే ఒప్పందంపై సంతకం చేస్తామని లేనియెడల సమ్మె నోటీసు ఇవ్వాలని జాతీయ సంఘాలన్ని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 21 శాతం వేతన పెంపు వల్ల మినిమం గ్యారెంటీ బెన్‌ఫిట్ 1వ కేటగిరీ కార్మికునికి రూ. 5140 వస్తుందన్నారు. వేజ్ బోర్డు ఒప్పందాల గురించి తెలియని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ నాయకులకు తమను విమర్శించే అర్హత లేదన్నారు.

లాభాలు తక్కువ చేసి..

సింగరేణి యాజమాన్యం ఆర్థిక సంవత్సరం రూ.395.38 కోట్లు లాభాలు వచ్చాయని తక్కువ చేసి ప్రకటించిందని సీతారామయ్య ఆరోపించారు. 2015–16 ఆర్థిక సంవత్సరంలో 60.3 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తి చేస్తే రూ.1,066.13 కోట్ల లాభం వచ్చిందని, కానీ ఈసారి 61.34 మిలియన్ టన్నులు ఉత్పత్తి జరిగిందని, సింగరేణి పవర్‌హౌస్‌లో వచ్చిన రూ.235 కోట్లు కూడా కలిపారని, అలాంటి సమయంలో ఇంత తక్కువగా లాభం ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. కార్మికులకు లాభాల్లో వాటా చెల్లించాల్సి వస్తుందనే కారణంతో లాభాలు తక్కువగా ప్రకటించిందని ఆరోపించారు. నాయకులు ముస్కె సమ్మయ్య, ల్యాగల శ్రీనివాస్, కొట్టె కిషన్‌రావు, వేణుమాధవ్, భీంరాజు, మిర్యాల రంగయ్య, డి.శేషయ్య, వేల్పుల నారాయణ, మడ్డి ఎల్లయ్య పాల్గొన్నారు.

‘1997’ డిపెండెంట్లకు న్యాయం చేయాలి

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెం): 1997 డిపెండెంట్లకు న్యాయం చేయాలని డిపెండెంట్ ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట ఉన్న తెలంగాణ తల్లి చమన్‌లో ఆదివారం వీఆర్‌ఎస్ ఫోరం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం తమను ఉద్యోగాలకు ఎంపికచేసి మెడికల్ టెస్ట్‌కు పంపించి, ఫిట్ ఆర్డర్ కూడా అందజేసి, ఉద్యోగాలు ఇచ్చినట్లే ఇచ్చి మరలా ఉద్యోగాలు జీవో మారిందని ఉద్యోగాలు లేవని చెప్పి తమకు తీవ్రంగా అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. డిపెండెంట్ ఫోరం నాయకులు వల్లాల వెంకటేశ్వర్లు, ఆవుల అంజయ్య, కూరపాటి భాస్కర్, సారయ్య, అనుమాల రవికుమార్, జి మదన మోహన్, వెంకటరాజం, బన్నీ తదితరులు పాల్గొన్నారు.

28 ఏళ్లుగా ఒకే డిజిగ్నేషన్

ప్రమోషన్ కల్పించాలని కార్మికుడి వేడుకోలు



చాల్లేటి దేవేందర్

రుద్రంపూర్(భద్రాద్రి కొత్తగూడెం): సింగరేణిలో ఓ కార్మికుడు 28 సంవత్సరాలుగా ఒకే డిజిగ్నేషన్‌లో కొనసాగుతున్నాడు. కనీసం సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్, అలవెన్స్‌లు కూడా రావడంలేదు. ఏరియాలోని కొందరు అధికారులు పదోన్నతిని అడ్డుకుంటున్నారని ఆరోపిస్తున్నాడు. బాధితుడు చాల్లేటి దేవేందర్ (ఈసీ నంబర్ 4030073) తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. 1989 సంవత్సరంలో కేటగిరీ–1 (ఎలక్ట్రీషియన్ ట్రైనీగా) మణుగూరు ఏరియాలోని ప్రకాశంఖని–2 ఇంక్లైన్‌లో ఉద్యోగంలో చేరాడు. 1991లో గోదావరిఖనికి, అక్కడి నుంచి 1995లో కొత్తగూడెం ఏరియాకు బదిలీపై వచ్చాడు. ఈ క్రమంలో 2013 సంవత్సరంలో రోడ్డు ప్రమాదానికి గురై కుడికాలు రెండు వేళ్ళ విరిగిపోయాయి. దీంతో 9 నెలలు సిక్‌లోనే ఉన్నాడు. అండర్‌గ్రౌండ్ నుంచి సర్ఫేస్‌కు దరఖాస్తు పెట్టుకోగా డిప్యూటేషన్‌పై ఏరియా వర్క్‌షాప్‌నకు పంపించారు. ఈ క్రమంలో ప్రతిమూడు నెలలకు ఒకపర్యాయం ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) ఇస్తున్నారు. కాలుకు దెబ్బతగిలి ఉండటంతో భూగర్భ గనిలో పనిచేయలేనని, తనను సర్ఫేస్‌కు బదిలీ చేయాలని ఎన్నోమార్లు వేడుకున్నా అధికారులు కనికరం చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. 2000 సంవత్సరం నుంచి వరుసగా తనకంటే జూనియర్స్‌కు, సబ్‌జూనియర్స్‌కు ప్రమోషన్‌లో అవకాశం కల్పించారు కానీ, తనకు మాత్రం అవకాశం కల్పించలేదని వాపోతున్నాడు.


గ్రేడ్స్‌కూడా రాకుండా నిలుపుదల చేశారు

2000 సంవత్సరం నుంచి వరుసగా నాలుగుసార్లు ఈపీ ఎలక్ట్రీషియన్ పరీక్ష రాశాను. ప్రాక్టికల్ పరీక్షల్లో సైతంనైపుణ్యాన్ని కనబరిచాను. నాకు సర్వీస్ లింక్‌డ్ ప్రమోషన్ పాలసీ ప్రకారం ప్రతి ఏడు సంవత్సరాలకు గ్రేడ్ మారుస్తూ, ప్రమోషన్ కల్పించి వేతనంలో కూడా కొంత మార్పు చేయాలి. 2000 సంవత్సరంలో డీ గ్రేడ్, 2007లో సీ గ్రేడ్, 2014లో బీ గ్రేడ్ రావాల్సిఉంది. నా కంటే జూనియర్స్‌కు, సీనియర్స్‌కు అండర్‌గ్రౌండ్‌లో పనిచేసేవారికి విధిగా ప్రమోషన్లు వస్తున్నాయి. నున్న మాత్రం ఉద్యోగంలో చేరిన నాటి నుంచి ఒకే గ్రేడ్‌లో పనిచేయిస్తున్నారు. సింగరేణి డైరెక్టర్లకు ఎన్నోమార్లు విన్నవించా. – దేవేందర్

లెక్కించండి.. రంగులు వేయండి


ఇక్కడ ఉన్న బొమ్మలో ఏఏ పండ్లు ఎన్ని ఉన్నాయో లెక్కించి, కింద రంగులలో ఇచ్చిన బొమ్మల దగ్గర రాయండి. అన్నిటికీ కింద ఇచ్చిన మాదిరిగా రంగులు వేయండి.





పూరించండి

పిల్లలూ... కింద గుమ్మడికాయలకు వరుసలో అంకెలు వేసి ఉన్నాయి. ఖాళీ గుమ్మడి కాయలకు ఏ అంకె ఉండాలో గుర్తించి పూరించండి.



దారి కనుక్కోండి




నాన్నా చెప్పవా?

ఒక గుంపులోని జంతువులు ఎప్పటికీ ఆ గుంపులో ఉండవా?

భూమి మీద అనేక జంతువులు, పక్షులు ఎక్కడికక్కడ సమూహాలుగా జీవిస్తూ ఉండటం సర్వ సాధారణమైన విషయం. ఇలా గుంపులో ఒక భాగంగా జీవించడం వల్ల ఆయా జంతువులకు కొన్ని లాభాలతో పాటు నష్టాలూ ఉంటాయి. ముఖ్యంగా కరువు కాటకాలు, ఆహారం తగినంతగా దొరకకపోవడం వంటి ప్రతికూల పరిస్థితుల్లో గుంపులోని కొన్ని జంతువులు బాగా నష్టపోతాయి. ముఖ్యంగా మిగతా వాటి కన్నా బలహీనంగా ఉండే జంతువులు ఎక్కువ నష్టపోతాయి. ఏదేమైనా ఒక సమూహంలో పుట్టిన జంతువులు ఎప్పటికీ ఆ సమూహంలోనే ఉండటం అనేది జరగదు. కొన్ని జంతువులు తమకు తాముగా ఆ సముహం నుంచి విడిపోయి వేరుగా జీవించడమో, లేదా మిగతా జంతువులువాటిని వెళ్లగొట్టడమో జరుగుతుంది. ఉదాహరణకు ఒక సింహం గుంపులో పుట్టిన పిల్లలు పెరిగి పెద్దయ్యాక వాటిని మిగతా సింహాలు ఆ గుంపు నుంచి తరిమేస్తాయి. అలా తరిమేయబడ్డ సింహాలు కొంత కాలంపాటు ఒంటరిగానే జీవిస్తాయి. ఆ తరువాత ఏదైనా ఒక సింహాల గుంపులో భాగంగా మారేందుకు ప్రయత్నిస్తాయి. అయితే అదేమంత సులభమైన పని కాదు సుమా. అందుకై ఆ గుంపులోని మిక్కిలి బలమైన సింహంతో (సాధారణంగా నాయకుడితో)అవి పోట్లాడవలసి ఉంటుంది. అలా పోట్లాడిన ఆ సింహాన్ని ఓడించడం గాని, చంపడంగాని జరిగితే అప్పుడు దానికి ఆ గుంపులో స్థానం దక్కుతుంది. ఒకసారి స్థానమంటూ దక్కాక ఇక అది ఆ గుంపులో ఒక భాగమైపోతుంది.



కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



మీకు తెలుసా?

ఒక్కో మేఘం బరువు దాదాపు వంద ఏనుగుల బరువుకు సమానం




అమెరికాలో మనుషులకన్నా తుపాకులే ఎక్కువగా ఉన్నాయి



సముద్రతీరాల్లో ఏటా కాలుష్యం కారణంగా పదిలక్షల పక్షులు, పదికోట్ల క్షీరదాలు మరణిస్తున్నాయి



చనిపోయాక నరకలోకం ఉంటుందని ప్రపంచంలో దాదాపు 71 శాతం నమ్ముతున్నారు



రోజూ రెండు నుంచి మూడు కప్పుల కాఫీ తాగేవారికి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు తక్కువగా వస్తాయట!



హనోకో చేప దాదాపు 250 సంవత్సరాలు బతుకుతుంది




చదవడం రాయడం రానివారు ప్రపంచంలో దాదాపు 78 కోట్ల మంది ఉన్నారు



మోనాలిసాకు కను బొమ్మలు ఉండవు



కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి.



వెండితెర



మంచిర్యాలలో..
శ్రీవెంకటేశ్వర–
జయ జానకి నాయక
ఏషియన్ శ్రీనివాస –
ఫిదా
లక్ష్మి – నేనే రాజు నేనే మంత్రి
మయూరి – నిన్నుకోరి
సీసీసీ...
తిరుమల(స్క్రీన్–1)–
జయ జానకి నాయక
దేవి(స్క్రీన్–2) –
లై

యాజమాన్యం బాధ్యత వహించాలి

- మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలి
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు



మాట్లాడుతున్న రాంబాబు

నస్పూర్: ఎస్సీర్పీ– 3 గని ప్రమాదంలో కార్మికుడు రత్నం రాజయ్య మృతికి యాజమాన్యం బాధ్యత వహించాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధికార ప్రతినిధి రాంబాబు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కుటుంబంలో ఒకరికి ఉద్యో గం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి సంపత్, విద్యార్థి విభా గం జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమొద్దీన్, బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు లక్ష్మిరాజం, నాయకులు జావిద్ పాల్గొన్నారు.

Zone Guide

నేడు డీఎస్సీ కార్యాలయ ముట్టడి

మంచిర్యాలసిటీ: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు హైదరాబాద్‌లోని డీఎస్సీ కార్యాలయ ముట్టడి తలపెట్టినట్లు తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు జాదవ్ కిరణ్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముట్టడికి జిల్లాలోని ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

కస్తూరిబాలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

దండేపల్లి: మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి మంజుల ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతిలో 14, 7వ తరగతిలో 14, 8వ తరగతిలో 03, 9వ తరగతిలో 02, 10వ తరగతిలో 13 చొప్పున సీట్లు ఖాళీ ఉన్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 24 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9959204977 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఆదర్శలో ప్రవేశాలకు..

దండేపల్లి: మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చైతన్య స్రవంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 5, బైపీసీలో 3, సీఈసీలో 1, ఎంఈసీలో 34, ద్వితీయ సంవత్సరం ఎంఈసీలో 34, పదో తరగతిలో 2, తొమ్మిదో తరగతిలో 2 చొప్పున సీట్లు ఖాళీలు ఉన్నాయని వెల్లడించారు. ఆసక్తిగల వారు ఈనెల 22లోగా పాఠశాలలో సంప్రదించాలని కోరారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



మంచిర్యాలటౌన్: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జన్నారం: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతిని ఆదివారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి వినోద్‌నాయక్ మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ అని కొనియాడారు. ఆయన ఆశయాలకనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ఎన్‌ఎస్‌యూఐ నియోజకవర్గ కార్యదర్శి మనోహర్, నాయకులు భాస్కర్‌గౌడ్, సురేశ్, నరేశ్, అఫ్జల్, సోహేల్, రమేశ్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక అనాథాశ్రమంలో కవ్వాల్ ఎంపీటీసీ రియాజొద్దీన్ ఆధ్వర్యంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, స్వామిదాస్, మోసిన్‌ఖాన్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్: రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక సాయి అందుల పాఠశాలలో కేక్ కట్ చేశారు. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్ల సత్యనారాయణ, సుంకరి రమేశ్, పట్టణ అధ్యక్షుడు గరిగంటి కొమురయ్య, వొడ్నాల శ్యాంసుందర్, రాంచందర్, నరేశ్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా మాజీ అధ్యక్షుడు నరేందర్ నాయుడు, జిల్లా ట్రైనర్ నరేడ్ల శ్రీనివాస్, లేబర్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్, రమేశ్‌నాయక్, సాయిరాం, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



జన్నారం: పండ్లు పంపిణీ చేస్తున్న వినోద్‌నాయక్

ప్రశాంతంగా ఎన్‌ఐవోఎస్ పరీక్ష

దండేపల్లి: వయోజనులకు ఆదివారం నిర్వహించిన ఎన్‌ఐవోఎస్ పరీక్ష మండలంలో ప్రశాంతంగా జరిగింది. మండలంలోని 21 పంచాయతీల్లో రెండు చొప్పున 42 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. వ్యవసాయ పనులు కొనసాగుతుండడంతో వయోజనుల హాజరుశాతం తగ్గింది. గూడెం పరీక్షా కేంద్రాన్ని డీఈవో రవికాంత్, సాక్షరభారత్ సీఆర్పీ ప్రకాశం, దండేపల్లిలో ఎంపీపీ మంజుల, ఎంపీడీవో శ్రీనివాస్ తనిఖీ చేశారు.

డీఈవో తనిఖీ...

లక్సెట్టిపేట: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని పలు పరీక్షా కేంద్రాలను డీఈవో రవికాంత్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంపూర్ణ అక్షరాస్యత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. గ్రామీణులకు చదువు నేర్పించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంఈవో రవీందర్, ప్రత్యేకాధికారి దాదారావు, ఎంపీడీవో రాంప్రసాద్, ఈవోపీఆర్డీ సత్యనారాయణ, డీఆర్పీ రెడ్డిమల్ల ప్రకాశం, ఎంసీవో అశోక్, ఐకేపీ, ఈజీఎస్, అంగన్‌వాడీ,వీసీవోలు పాల్గొన్నారు.

జన్నారంలో 2100 మంది...

జన్నారం: మండల వ్యాప్తంగా 2100 మంది వయోజనులు ఎన్‌ఐవోఎస్ పరీక్ష రాశారు. తహసీల్దార్ మనోహర్‌రావు, ఎంఈవో విజయ్‌కుమార్, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, డీఆర్పీ నాసాని రాజన్న, సూపరింటెండెంట్ రమేశ్, ఎంసీవో గూడ రమేశ్ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.



హాజీపూర్‌లో ప్రశ్నాపత్రం విడుదల చేస్తున్న డీఈవో

మంచిర్యాలరూరల్(హాజీపూర్): హాజీపూర్ మండలంలో ఎన్‌ఐవోఎస్ పరీక్ష విజయవంతమైంది. హాజీపూర్, వేంపల్లి కేంద్రాల్లో డీఈవో రవికాంత్‌రావు, తహసీల్దార్ వంగల మోహన్‌రెడ్డి, ఎంపీడీవో అబ్దుల్ హై, డీఆర్పీ రెడ్డిమల్ల ప్రకాశం తనిఖీ చేశారు. కాగా హాజీపూర్, నస్పూర్ మండలాల్లో మొత్తం 1804 మంది పరీక్ష రాసినట్లు అధికారులు తెలిపారు.

పరీక్ష రాసిన సర్పంచ్..

హాజీపూర్ సర్పంచ్ ఆకుతోట సత్తమ్మ ఎన్‌ఐవోఎస్ పరీక్ష రాశారు. నిరక్షరాస్యురాలైన సత్తమ్మ మొదట్లో వేలిముద్ర వేసేవారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అనంతరం వయోజన విద్య కేంద్రంలో చేరారు. అక్షరాలు నేర్చుకుని సంతకం చేస్తున్నారు. పరీక్ష రాసిన సత్తమ్మను డీఈవో, పలువురు అధికారులు అభినందించారు.



లక్సెట్టిపేట: కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈవో



దండేపల్లి: గూడెంలో తనిఖీ చేస్తున్న డీఈవో

'కాంట్రాక్టు కార్మికులకు చట్టాలు వర్తింపజేయాలి'

నస్పూర్: సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు కార్మిక చట్టాలు వర్తింపజేసి అమలు చేయాలని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయకు వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్‌లో కాంట్రా క్టు కార్మిక సంఘాల జేఏసీ బీఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి పులి రాజారెడ్డి, ఇఫ్టూ రాష్ట్ర అధ్యక్షుడు ఎ.వెంకన్న, ప్రధాన కార్యదర్శి కె.శంకర్, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ కేంద్ర మంత్రి దత్తాత్రేయను కలసి సమస్యలు వివరించారు. ఈఎస్ఐ సౌకర్యం, ఓసీపీల్లో పనిచేస్తున్న కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, బోనస్ చెల్లించాలని కోరారు.

కడెం కాలువ పరిశీలన

జన్నారం: కడెం ప్రాజెక్టు నీటి విడుదల నేపథ్యంలో ప్రధాన కాలువను తహసీల్దార్ మనోహర్‌రావు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిమట్టాన్ని పరిశీలించి రైతులకు నీరందేలా చర్యలు తీసుకోవాలని వీఆర్వోలకు సూచించారు. కడెం నీరు ప్రధాన కాలువకు 5.5 ఫీట్ల ఎత్తులో వస్తుందని, దీంతో ఆయకట్టు కింది రైతులు నాట్లు వేసుకునే అవకాశం ఉందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సాగునీరందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న కవి సమ్మేళనం

మంచిర్యాలఅర్బన్: సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని శిశుమందిర్‌లో ఆదివారం నిర్వహించిన కవి సమ్మేళనం ఆకట్టుకుంది. 'నా కవిత–ప్రస్థానం' అనే అంశంపై విశ్రాంత ఉపాధ్యాయుడు సదానందం ప్రసంగించారు. వివిధ సందర్భాల్లో తాను రాసిన కవితలు వినిపించారు. పాఠశాల స్థాయి నుంచే సాహిత్యాన్ని ఆకళింపు చేసుకుని ఇప్పుడు కవిత్వాన్ని రాస్తున్నానంటే అంతా వరదాచార్యుల చలువేనని గుర్తుచేశారు. ఈ సమ్మేళనంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు ముత్యబోయిన మలయశ్రీ, కవులు మల్లారెడ్డి, రాజిరెడ్డి, రంగనాధస్వామి, శ్రీనాధ్‌గౌడ్, అల్లాడి శ్రీనివాస్, రజిత, వసంత, సంతోష్, సుగుణాకర్, సంస్థ ప్రధాన కార్యదర్శి వామన్‌రావు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న కవి సదానందం

గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?



డాక్టర్ డి. సమ్మయ్య
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల.

జనరల్ స్టడీస్
బయాలజీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలు ఏవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) క్షీరదాలు

2. కింది వాటిలో ఉష్ణరక్త జీవులు ఏవి?
1) ఎగిరే బల్లి, పక్షి 2) పక్షి, గోదురుకప్ప
3) గోదురుకప్ప, కుందేలు
4) కుందేలు, పావురం

3. భూమిపై నివసించిన తొలి జీవులుగా వేటిని పరిగణిస్తారు?
1) తొండలు 2) సర్పాలు
3) కప్పలు 4) డిప్నాయ్

4. కాలేయం.. ఆహారాన్ని ఏ రూపంలో నిల్వ చేస్తుంది?
1) గ్లూకోజ్ 2) గ్లైకోజన్
3) ఆల్బుమిన్ 4) ఎ.టి.పి.

5. మానవుడిలో ఆహారం శ్వాసనాళంలోకి ప్రవేశించకుండా నిరోధించేది ఏది?
1) స్వరపేటిక 2) గ్రసని
3) కంఠబిలం 4) ఉపజిహ్వ

6. జీర్ణక్రియ, శోషణం జరిపే ఆహారనాళ భాగం ఏది?
1) జీర్ణాశయం 2) పేగు
3) పురీషనాళం 4) ఆస్య కుహరం

7. చిన్న పిల్లల్లో జీరాప్తాల్మియా, పెద్దవారిలో నిక్టోలోపియా(రేచీకటి) ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?
1) డి 2) ఎ 3) ఇ 4) కె

8. వివిధ కర్బన పదార్థాల్లో అత్యంత ఎక్కువ శక్తినిచ్చేవి ఏవి?
1) ప్రొటీన్లు 2) పిండి పదార్థాలు
3) విటమిన్లు 4) లిపిడ్లు

9. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ప్లీహంను రక్తం నిల్వ చేసే రిజర్వాయర్‌గా పేర్కొంటారు
బి) ఇది ఆర్.బి.సి., డబ్ల్యు.బి.సి.లను ఉత్పత్తి చేస్తుంది
సి) వృద్ధ, మృత ఆర్.బి.సి.లను నాశనం చేయడం వల్ల ప్లీహంను 'ఎర్రరక్త కణాల గ్రేవ్‌యార్డ్' అని పిలుస్తారు
1) ఎ, బి సరైనవి 2) ఎ, సి సరైనవి
3) సి మాత్రమే సరైంది
4) ఎ, బి, సిలు సరైనవే

10. గుండె పోషణకు, గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమని ఏది?
1) పుపుస ధమని 2) కరోనరీ ధమని
3) వృక్క ధమని 4) మహా ధమని

11. కంట్లోకి కాంతి ప్రవేశించకుండా నియంత్రించేది?
1) ప్యూపిల్ 2) బ్లైండ్‌స్పాట్
3) ఐరిస్ 4) దృఢస్తరం

12. అడ్రినలిన్ హార్మోన్ దేన్ని పెంచుతుంది?
1) హృదయ స్పందన 2) రక్తపీడనం
3) 1, 2 4) ఏదీ కాదు

13. స్త్రీ బీజ కోశ హార్మోన్లు ఏ రకానికి చెందినవి?
1) ప్రొటీన్లు 2) స్టిరాయిడ్‌లు
3) పాలీశాఖరైడ్లు 4) లిపిడ్లు

14. కింది వాటిలో పరస్పర వ్యతిరేక ధర్మాన్ని కలిగి ఉన్న హార్మోన్లు ఏవి?
1) ఇంటర్ మిడిన్, ఇన్సులిన్
2) ఇన్సులిన్, గ్లూకగాన్
3) గ్లూకగాన్, ఎడ్రినలిన్
4) ఎడ్రినలిన్, ఇంటర్‌మిడిన్

15. మూత్రంలో యూరియాను విసర్జించే జంతువు ఏది?
1) స్పిర్నా 2) అంబ్లిస్టోమా
3) కంగారు 4) డ్రాకో

16. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపు రంగు 2) పడగ
3) రాళ్లల్లో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదిఓష్ఠ పొలుసు

17. బాతు ముక్కు(డక్ బిల్డ్) ప్లాటిపస్ అనేది..?
1) విలుప్త సరీసృపం 2) పక్షి
3) మంచినీటి చేప 4) క్షీరదం

18. స్వేద గ్రంథులు లేని క్షీరదం ఏది?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది

19. ముంజేతిని కదిపే కండరాలు ఏవి?
1) నునుపు కండరాలు
2) రేఖిత కండరాలు
3) హృదయ కండరాలు 4) ఏదీకాదు

20. జతపరచండి.
a) కుంతకాలు i) 4
b) రదనికలు ii) 8
c) అగ్ర చర్వణకాలు iii) 8
d) చర్వణకాలు iv) 10
v) 12

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	i	ii	iii	iv
3)	i	iii	v	iv
4)	iv	v	iii	ii

21. జతపరచండి.
a) పుర్రె ఎముకలు i) 18
b) కపాల ఎముకలు ii) 22
c) పక్కటెముకలు iii) 24
d) రెండు కాళ్ల ఎముకలు iv) 30
v) 60

	a	b	c	d
1)	ii	i	iii	v
2)	ii	i	v	i
3)	i	ii	iii	iv
4)	iii	ii	iv	v

22. రెండు ఎముకలను, ఎముకను కండరాలతో కలిపి ఉంచే నిర్మాణాలు వరుసగా..?
1) లిగమెంట్, టెండాన్స్
2) టెండాన్స్, లిగమెంట్
3) కీలు, సహనోవియల్ ద్రవం
4) శోషరసం, నరాలు

23. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) కార్నివోర్స్ – మాంసాహారులు
బి) శాంగ్వివోర్స్ – రక్తాన్ని పీల్చేవి
సి) సూడో రూమినేట్ – కుల్లుతున్న సేంద్రియ పదార్థాలను గ్రహించేది
1) ఎ, బి
2) ఎ, సి 3) సి మాత్రమే
4) ఎ, బి, సి

24. డెంగీ వ్యాధికి గురైన వారి రక్తంలో ఏ రక్తకణాల సంఖ్య తగ్గుతుంది?
1) ఆర్.బి.సి. 2) డబ్ల్యు.బి.సి
3) ప్లేట్‌లెట్స్ 4) పైవన్నీ

25. జతపరచండి.

తెల్ల రక్తకణాలు	ఇతర పేర్లు
a) ఇసినోఫిల్స్	i) వ్యాధినిరోధక శక్తి
b) బేసోఫిల్స్	ii) యాంటీ అలర్జీ సెల్స్
c) న్యూట్రోఫిల్స్	iii) మైక్రో పోలీస్‌మెన్
d) లింపోసైట్స్	iv) గాయాలను మాన్పడం
	v) బ్లడ్ కేన్సర్‌కు కారణం

1) a-ii, b-iv, c-iii, d-i
2) a-i, b-ii, c-iii, d-v
3) a-iii, b-ii, c-i, d-iv
4) a-v, b-iv, c-iii, d-ii

26. విసర్జించిన మూత్రం వెంటనే ఎలాంటి వాసన రాదు. కానీ కొంత సమయం తర్వాత వాసన రావడానికి కారణం?
1) మూత్రంలోని యూరియా.. యూరికామ్లంగా మారడం
2) మూత్రంలోని యూరియా.. బాక్టీరియా వల్ల అమ్మోనియా మారడం
3) బాక్టీరియా వల్ల యూరియా.. యూరికామ్లంగా మారడం
4) యూరికామ్లం.. యూరియాగా మారడం

27. జతపరచండి.

శరీర భాగాలు	అధ్యయనం
A) హృదయం	i) ప్రినాలజీ
B) మెదడు	ii) నెఫ్రాలజీ
C) కాలేయం	iii) హెపటాలజీ
D) ఊపిరితిత్తులు	iv) పల్మనాలజీ
	v) కార్డియాలజీ

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	v	i	iii	iv
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

28. బొద్దింక ఆర్థోపోడా వర్గానికి చెందుతుందని తెలియజేసేవి?
1) స్పర్శశృంగాలు 2) రెక్కలు
3) వివృత రక్తప్రసరణ వ్యవస్థ
4) అతుకుల కాళ్లు

29. కింది వాటిలో రక్తాన్ని పీల్చే రెక్కలు లేని బాహ్య పరాన్న జీవి అయిన కీటకం ఏది?
1) పెడిక్యులస్ 2) దోమ
3) టిక్ 4) మైట్స్

30. కింది వాటిలో మానవుడికి మేలు చేసే కీటకాలు ఏవి?
1) తేనెటీగ, మిడత, లక్క కీటకం
2) పట్టు పురుగు, తేనెటీగ, తూనీగ, మిడత
3) లక్క కీటకం, పట్టుమాత్, తేనెటీగ
4) రైస్ వీవిల్, పట్టుమాత్, తేనెటీగ

31. ముత్యపు చిప్ప శాస్త్రీయ నామం ఏది?
1) సింక్టాడ 2) నియోఫిలైన
3) నాటిలస్ 4) జాంకస్

32. కింది వాటిలో పరాన్న జీవులు లేని వర్గం?
1) పొరిఫెరా 2) మలస్కా
3) అనిలెడా 4) ఇకైనోడర్మెటా

33. ముఖబాహ్య జీర్ణక్రియ కలిగిన జీవి ఏది?
1) సముద్ర నక్షత్రం 2) బొద్దింక
3) జలగ 4) పైలా

34. కింది వాటిలో సరికాని జత ఏది?
ఎ) ఏనుగు గర్భావధి కాలం – 600 రోజులు
బి) మానవుడి గర్భావధి కాలం – 280 రోజులు
సి) అపోజం గర్భావధి కాలం – 21 రోజులు
1) ఎ, బి 2) ఎ, సి
3) సి మాత్రమే 4) ఎ, బి, సి

35. ఆహార గొలుసులోని వివిధ పోషక స్థాయిలకు సంబంధించి కింది వాటిలో సరైన వరసక్రమం ఏది?
1) ఉత్పత్తి దారులు– ద్వితీయ వినియోగదారులు – విచ్ఛిన్నకారులు – ప్రాథమిక వినియోగదారులు
2) ఉత్పత్తి దారులు–ప్రాథమిక వినియోగదారులు – ద్వితీయ వినియోగదారులు – తృతీయ వినియోగదారులు
3) ప్రాథమిక వినియోగదారులు – ఉత్పత్తి దారులు – విచ్ఛిన్నకారులు
4) విచ్ఛిన్నకారులు – ద్వితీయ వినియోగదారులు – ప్రాథమిక వినియోగదారులు

36. కింది వాటిలో సరైంది ఏది?
ఎ) ఆల్బుమిన్, గ్లోబ్యులిన్‌లు ప్లాస్మాలో ఉండే ప్రొటీన్లు
బి) ఆప్టిన్యూరిన్ కంటిలో ఉండే ప్రొటీన్
సి) కెసిన్ పాలలో ఉండే ప్రొటీన్
1) ఎ, బి 2) ఎ, సి
3) ఎ, బి, సి 4) బి మాత్రమే

37. క్షీర గ్రంథులు ఏ గ్రంథులకు రూపాంతరాలు?
1) స్వేద గ్రంథులు
2) సెబేషియస్ గ్రంథులు
3) వాసన గ్రంథులు 4) ఏదీకాదు

38. మైటాసిస్ దేనిలో జరుగుతుంది?
1) పరాగ రేణువులు 2) శాఖీయ కణాలు
3) పిండం 4) అండం

39. కణజాల వర్ధనంలో అర్ధఘన యానకాన్ని తయారు చేయడానికి కావలసిన పదార్థం?
1) అగార్ – అగార్ 2) జిగురు
3) రెసిన్ 4) పిండి పదార్థం

40. మొక్కల్లో కేంద్రక రహిత సజీవ కణం ఏది?
1) దారునాళం
2) చాలనీ నాళ మూలకాలు
3) దృఢ కణాలు 4) దవ్వరేఖ

41. వర్గీకరణకు మూల ప్రమాణం ఏది?
1) ప్రజాతి 2) జాతి
3) కుటుంబం 4) రాజ్యం

42. ఆహారంగా తీసుకునే 'క్యాబేజీ' ఒక:
1) ఫలం 2) పుష్ప విన్యాసం
3) మొగ్గ 4) పుష్పం

43. కింది వాటిలో సరికానిది?
1) జనుము, కంది, వేరుశెనగ, చిక్కుడు.. పాబేసి కుటుంబానికి చెందినవి
2) క్యాబేజీ, కాలీఫ్లవర్, ముల్లంగి, ఆవాలు.. బ్రాసికేసి కుటుంబానికి చెందినవి
3) వంగ, టమాట, బంగాళదుంప, మిరప.. కుకుర్బిటేసి కుటుంబానికి చెందినవి
4) ఉల్లి, వెల్లుల్లి, కలబంద.. లిల్లియెసి కుటుంబానికి చెందినవి

44. మామిడి పండులో తినగలిగే భాగం ఏది?
1) మధ్య ఫలకవచం
2) అంతర ఫలకవచం
3) బాహ్య ఫలకవచం 4) విత్తనం

45. జీవానికి భౌతిక ఆధారం ఏది?
1) సైటోప్లాజమ్ 2) జీవ పదార్థం
3) కేంద్రక రసం 4) కణరసం

46. పక్వ స్థితిలో ఉన్న టమాట ఫలాన్ని సూదితో గుచ్చితే నీరు లాంటి ద్రవం వస్తుంది. ఈ ద్రవం నిల్వ ఉండే భాగాన్ని ఏమంటారు?
1) కణ ద్రవ్యం 2) ప్లాస్టిడ్
3) రిక్తిక 4) కేంద్రకం

47. క్షయకరణ విభజనలోని ఏ దశ కొత్త జాతుల ఆవిర్భావానికి, పరిణామ మార్పులకు తోడ్పడుతుంది?
1) డిప్లోటీన్ 2) డయాకైనసిస్
3) జైగోటీన్ 4) పాకిటీన్

48. జతపరచండి.
జాబితా – I.
i) వృక్ష రాజ్య ఉభయచరాలు
ii) బొటానికల్ స్నేక్స్
iii) ఫానిరోగామ్స్
iv) కవచ రహిత విత్తనాలు (నగ్న విత్తనాలు) ఉండే మొక్కలు
జాబితా – II
a) వివృత బీజాలు
b) బ్రయోఫైటా మొక్కలు
c) టెరిడోఫైటా మొక్కలు
d) పుష్పించని మొక్కలు
e) పుష్పించే మొక్కలు

	a	b	c	d
1)	i	ii	iii	iv
2)	ii	iii	v	i
3)	ii	iii	iv	v
4)	iii	iv	v	ii

49. గంగానదిలో నీటిని శుభ్రపరుస్తున్న బ్యాక్టీరియా ఏది?
1) డెలొవిబ్రియో బ్యాక్టీరియోవోరస్
2) బాసిల్లస్ డీనైట్రోఫికెన్స్
3) సూడోమోనాస్ పుటిడా
4) క్లాస్ట్రీడియం బోట్యులినమ్

50. కింది వాటిలో ఏక కణ ప్రొటీన్‌గా ఉపయోగపడని జీవి ఏది?
1) ఈస్ట్ 2) బ్యాక్టీరియా
3) వైరస్ 4) శైవలం

సమాధానాలు

1) 1	2) 4	3) 3	4) 2	5) 4
6) 2	7) 2	8) 4	9) 4	10) 2
11) 1	12) 3	13) 2	14) 2	15) 3
16) 4	17) 4	18) 3	19) 2	20) 1
21) 1	22) 1	23) 3	24) 3	25) 1
26) 2	27) 2	28) 4	29) 1	30) 3
31) 1	32) 4	33) 1	34) 3	35) 2
36) 3	37) 2	38) 2	39) 1	40) 2
41) 2	42) 3	43) 3	44) 1	45) 2
46) 3	47) 4	48) 2	49) 1	50) 3

How many persons are there..



K.M. Jaya Rao

Subject Expert, Hyderabad.

Model Questions

Directions (Q.No. 1 - 5): Read the information carefully and answer the following questions:

Seven friends A, B, C, D, E, F and G play different games - Cricket, Volleyball, Football, Basketball, Badminton, Snooker and Tennis not necessarily in the same order. Each one of them has a liking for a different character- Thor, Ironman, Hulk, Spiderman, Captain America, Deadpool and Hawk Eye not necessarily in the same order. Three of them are boys. A likes Spiderman but does not play Cricket. The one who plays Volleyball likes Hawk Eye and is a boy. C plays Tennis and does not like Hulk. D plays Football and he does not like Thor. F likes Hawk Eye and E likes Deadpool. The one who likes Ironman plays Badminton. B does not like Badminton.The boy who plays Basketball likes Captain America.

1. Who plays Volleyball?
1) A 2) G 3) F
4) Cannot be determined
5) None of these

2. Which of the following is the group of boys?
1) F, C, D 2) F, B, D
3) B, D, A
4) Cannot be determined
5) None of these

3. Which game is played by E?
1) Volleyball 2) Badminton
3) Snooker 4) Cricket
5) None of these

4. Who plays Snooker?
1) A 2) B 3) E
4) Cannot be determined
5) None of these

5. Which of the following combinations of Character - Person - Game is correct?
1) Ironman - G - Basketball
2) Captain America - D - Football
3) Dead pool - E - Volleyball
4) Ironman - G - Badminton
5) None of these

6. Which character is liked by 'B'?
1) Captain America
2) Thor 3) Hulk
4) Ironman 5) None of these

Directions (Q.No. 7 - 12): Study the following information carefully and answer the given questions.

A word and number arrangement machine when given an input line of words and numbers rearranges them following a particular rule in each step. The following is an illustration of input and rearrangement. (All the numbers are two-digit numbers.)

Input: 35 24 maintain 87 safe distance 60 12 other cats
Step-1: cats 35 24 maintain 87 safe distance 60 other 12
Step-2: 24 cats 35 maintain 87 safe 60 other 12 distance
Step-3: maintain 24 cats 87 safe 60 other 12 distance 35
Step-4: 60 maintain 24 cats 87 safe 12 distance 35 other
Step-5: safe 60 maintain 24 cats 12 distance 35 other 87

And Step 5 is the last step of the above arrangement, as the desired arrangement is obtained.

As per the rule followed in the above steps, find out in each of the following questions the appropriate

IBPS RRB Special Reasoning

steps for the given input.

Input: 35 and 15 days concept time 50 75 be 60

7. Which element is third the right of the element which is seventh element from the right end in the last step of the given arrangement?
1) 75 2) time 3) be
4) 60 5) days

8. What is the position of 'concept' from the right end in the second - last step of the given arrangement?
1) Eighth 2) Sixth 3) Ninth
4) Seventh 5) Tenth

9. Which element/s is/ are exactly between 'concept' and 'time' in the fourth step of the given arrangement?
1) Both 'and' and '35'
2) days
3) There is no element
4) Both 'days' and 'concept'
5) 35

10. What is the position of 'concept' from the left of '60' in the third step of the given arrangement?
1) Fourth 2) Sixth
3) Ninth 4) Seventh
5) Fifth

11. In which step of the given arrangement are the elements 'time 50 75 60' found in the same order?
1) Fourth 2) Second
3) Third 4) Fifth
5) The given order of elements is not found in any step

12. Which of the following is the last step of the given arrangement?
1) time 60 concept 35 and 15 be 50 days 75
2) time days concept be and 15 35 50 60 75
3) 15 35 50 60 75 time days concept be and
4) time days concept be and 15 35 50 60 75
5) time 75 concept 50 15 and be 35 days 60

Directions (Q. No. 13 - 18): Study the following information carefully and answer the given questions.

There are six sports persons A, D, O, P, Q and R whose earnings are different based on their performance. Each one has a different pet name - Viru, Tillu, Bannu, Fani, Chinna and Pari but not necessarily in the same order. Each one has a car of different colour- blue, white, green, violet, yellow and black, again not necessarily in the same order. Bannu earns less than Chinna. Tillu owns black car. There is only one in between the person who has green colour car and Tillu in the order of earnings. Chinna has blue colour car. The person who has white colour car is the highest earner. There are two persons between D and P in the order of earnings. Neither D nor P owns white car. Q, who is Bannu, earns more than Viru and the one who owns black car. There are two persons between Bannu and A in the order of earnings. A is not the least earner. O earns less than only P and Pari. The person who owns violet car is earning least.

13. How many persons are there between A and R in the order of earning?
1) One 2) Two 3) Three
4) Four 5) None

14. Who earns more than only the least earner?
1) A 2) O 3) Q
4) Tillu 5) None of these

15. Who among the following earns maximum?
1) A 2) O 3) Q
4) The person whose pet name is Chinna
5) None of these

16. Which of the following is not correct?

1) A	Pari	White
2) P	Chinna	Blue
3) R	Viru	Violet
4) O	Fani	Yellow
5) D	Tillu	Black

17. Who is Fani?
1) A 2) O 3) R
4) D 5) None of these

18. Who is ranking third in the descending order of earning?
1) A 2) O 3) Q
4) P 5) None of these

Directions (Q.No. 19 - 22): Study the following arrangement of letters, digits and symbols carefully to answer the questions given below.

A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?

19. If all the numbers are deleted from the above arrangement, and the remaining set of elements is reversed, then which of the following will be fourth to the left of the 10th element from the left end?
1) £ 2) E 3) Z
4) = 5) None of these

20. If every third element is dropped from the first in the above series till the end, then how many symbols, letters and numbers respectively which remain in the series?
1) 6,6,4 2) 5,5,6
3) 6,4,6 4) 4,6,6
5) None of these

21. How many such symbols are there in the arrangement each of which is not immediately followed by a number?
1) Five 2) Four 3) One
4) Two 5) None of these

22. If 1©5 is related to P8Z in a certain way, then in the same way G9A is related to:
1) 8=P 2) £L?
3) 87L 4) 8=@
5) None of these

Key with Explanations

(1-6):

Person	***Gender***	***Character***	***Game***
A	–	Spiderman	Snooker
B	+	Captain America	Basketball
C	–	Thor	Tennis
D	+	Hulk	Football
E	–	Deadpool	Cricket
F	+	Hawk Eye	Volleyball
G	–	Ironman	Badminton

1) 3 **2) 2** **3) 4** **4) 1**
5) 4 **6) 1**

(7-12):
Words have been picked up alphabetically and numbers have been picked up in ascending order.

In the first step, Word and number have been arranged in the first position and last position respectively.

In the second step word and number have been arranged in the last and the first position respectively, and the process is repeated.

Input: 35 and 15 days concept time 50 75 be 60
Step-1: and 35 days concept time 50 75 be 60 15
Step-2: 35 and days concept time 50 75 60 15 be
Step-3: concept 35 and days time 75 60 15 be 50
Step-4: 60 concept 35 and time 75 15 be 50 days
Step-5: time 60 concept 35 and 15 be 50 days 75

and Step 5 is the last step.

7) 3; be **8) 3;** ninth
9) 1; both 'and' and '35'
10) 2; sixth
11) 2; second
12) 1; time 60 concept 35 and 15 be 50 days 75

(13 -18):

Order of Earnings	Persons	Pet name	Colour of car
Highest earner	A	Pari	White
	P	Chinna	Blue
	O	Fani	Green
	Q	Bannu	Yellow
	D	Tillu	Black
Least earner	R	Viru	Violet

13) 4; Four
14) 4; Tillu **15) 1;** A
16) 4; O Fani Yellow
17) 2; O **18) 2;** O

(19 - 22):
19) 3; Z (? @ P L £ Z)
20) 1; 6,6,4
Symbols: $, ©, β, =, £, @
Letters: A, H, N, Y, Z, P
Numbers: 9,5,3, 8,

21) 2; Four
Symbol immediately followed by letter: © G, β, T, =, Z
Symbol immediately followed by Symbol: @ ?

22) 2; £L?
A $ 1 9 © G H 5 6 N β T Y 3 7 = Z 2 £ 8 L P @ ?
The relation between 1©5 and P8Z is as follows:
(3rd from left) 1 © 5 :
+2 +3
(3rd from right) P 8 Z
–2 –3
'+' indicates counting in the forward direction
'–' indicates counting in the backward direction
(6th from left) G 9 A :
–2 –3
(6th from right) £ L ?
+2 +3



నిర్లక్ష్యం నీడలో డిస్పెన్సరీ

- రోగులకు అందని వైద్యసేవలు
- పట్టించుకోని అధికారులు



మాదారం టౌన్‌షిప్‌లోని సింగరేణి డిస్పెన్సరీ

తాండూర్(బెల్లంపల్లి) : బెల్లంపల్లి ఏరియాలోని మాదారంటౌన్‌షిప్ సింగరేణి డిస్పెన్సరీకి సమస్యల సుస్తి చేసింది. డిస్పెన్సరీలో ఉన్న అసౌకర్యాలు రోగులను తీవ్రంగా వేధిస్తున్నాయి. ఏళ్లు గడుస్తున్నా సదుపాయాలు కల్పించకుండా నిర్లిప్తత ప్రదర్శిస్తున్నారు. బొగ్గుగనుల ఏర్పాటుతో మాదారంటౌన్‌షిప్ కేంద్రంగా సింగరేణి యాజమాన్యం 1982లో డిస్పెన్సరీ నిర్మించింది. 16 పడకల సామర్థ్యం, ముగ్గురు వైద్యులు, ఆరుగురు నర్సులు, 15 మంది ఇతర సిబ్బందిని నియమించింది. 2000 సంవత్సరం వరకు కూడా ఈ డిస్పెన్సరిలో రోగులకు వైద్యం అందించేందుకు పడకలు సరిపోని పరిస్థితి ఉండేది.

డిస్పెన్సరీని కుదించడంతో..

మాదారం ప్రాంతంలో బొగ్గు గనులు అంతరించడంతో అనివార్యంగా సింగరేణి యాజమాన్యం డిస్పెన్సరీని కుదించింది. వైద్య సౌకర్యాలు, సిబ్బందిని కుదించడంతో వైద్యం కూడా కుంచించుకుపోయింది. ప్రస్తుతం రెగ్యూలర్ వైద్యుడు లేకుండా పోయాడు. ప్రస్తుతం రెండు పడకలు, పది మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. ఆపరేషన్ థియేటర్, ల్యాబ్‌ను కొన్నాళ్ల క్రితమే తరలించారు. ప్రతి బుధవారం నిర్వహించే గైనిక్ వైద్యసేవలు కూడా లేకుండా పోయాయి. గైన కాలజిస్ట్ లేకపోవడంతో గర్భిణులు అనివార్యంగా ప్రైవేట్ వైద్యులను ఆశ్రయిస్తున్నారు. గని బయట ప్రమాదాలకు గురై వచ్చిన కార్మికులకు కూడా అత్యవసర వైద్యసేవలు అందించే పరిస్థితిలో డిస్పెన్సరీ లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం రోజు 50 నుంచి 60 మంది రోగులు వైద్యం కోసం డిస్పెన్సరీకి వస్తున్నా వారికి సరైన వైద్యం అందడం లేదు. ప్రతీనెల 217 మంది మధుమేహ, రక్తపోటు, థైరాయిడ్ వ్యాధిగ్రస్తులకు నెలవారీగా మందులు పంపిణీ చేసేందుకు మాత్రమే డిస్పెన్సరీ ఉపయోగపడుతుందనే విమర్శలు వస్తున్నాయి.

శిథిలమైపోతున్న భవనం

డిస్పెన్సరీ భవనం చాలామట్టుకు శిథిలమైపోయింది. రోజువారీగా పైకప్పు పెచ్చులు ఊడి కిందపడుతున్నాయి. భవనానికి ఏటేటా మరమ్మతులు చేయించకపోవడంతో సిబ్బంది భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు. డిస్పెన్సరీకి అనుబంధంగా ఉన్న అంబులెన్స్ రోగులకు పూర్తిస్థాయి సేవలు అందించడం లేదు. డిస్పెన్సరీ ఇంతదారుణంగా ఉన్నా ఎవరూ స్పందించకపోవడం పలువురికి విస్మయం కలిగిస్తోంది. ఇప్పటికైనా సింగరేణి ఉన్నతాధికారులు స్పందించి కార్మిక కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించేందుకు శ్రద్ధ వహించాలని పలువురు కోరుతున్నారు.

న్యూస్ బాక్స్

హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలి

ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.భానుదాస్



సమావేశంలో మాట్లాడుతున్న భానుదాస్

శ్రీరాంపూర్(మంచిర్యాల): సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.భానుదాస్ డిమాండ్ చేశారు. ఆదివారం సీసీసీ కార్నర్‌లోని నర్సయ్య భవన్‌లో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్ట్ కార్మికుల హక్కులను సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వం కాలరాస్తున్నాయన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మినిమం వేజేస్, హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించకుండా యాజమాన్యం కార్మికుల శ్రమను దోపిడి చేస్తోందన్నారు. ఏఐటీయూసీ వర్కింగ్ కమిటీ సభ్యుడు ఎం.నారాయణ, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కడారి సునీల్, నాయకులు మల్లేశ్, ప్రభాకర్, రవి, పిట్టల రాంచందర్, కొమురయ్య, రామస్వామి, సతీశ్, మొగిలి, వీరేశం, మహేందర్ పాల్గొన్నారు.

మొక్కుబడిగా వైద్యశిబిరాలు

మందమర్రిరూరల్(చెన్నూర్): సింగరేణి యాజమాన్యం సేవాభావంతో ఏరియాలోని పరిసర ప్రాంతాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలు మొక్కుబడిగా ఉంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజలకు ఉచితంగా వైద్యపరీక్షలు చేసి మందులు అందించాలనే ఉద్దేశ్యంతో సింగరేణి యాజమాన్యం కార్యక్రమాన్ని ప్రారంభించింది. కానీ వైద్యశిబిరాన్ని నిర్వహించే వైద్యులు, సిబ్బంది మా త్రం కార్యక్రమాన్ని ఏరోజు ఏగ్రామంలో నిర్వహించేది మాత్రం అక్కడికి వెళ్లేంత వర కు చెప్పడం లేదు. ఫలితంగా వైద్యశిబిరం నిర్వహించే గ్రామంలో ప్రజలకు విషయం తెలియక పనుల్లోకి వెళ్లడంతో అవకాశాన్ని వినియోగించుకోలేక పోతున్నారు. ఇకనుంచైనా వైద్యశిబిరం ఏగ్రామంలో నిర్వహించేది ఒకరోజు ముందుగానే నిర్ణయిం చుకుని గ్రామ సర్పంచులకు విషయాన్ని తెలియజేయాలని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. అలాచేస్తే వారు గ్రామంలో చా టింపు చేయించి ఎక్కువ మంది హాజరయ్యే లా చూడవచ్చునని, దీంతో సింగరేణి యాజమాన్యం చేపట్టిన సేవా కార్యక్రమానికి సార్ధకత ఉంటుందని పేర్కొంటున్నారు.

కార్మికుడికి ఎమ్మెల్యే పరామర్శ

శ్రీరాంపూర్(మంచిర్యాల): ఆర్కే 5బి గనిలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికుడు దాసరి లచ్చయ్యను ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే ఎన్ దివాకర్ రావు పరామర్శించారు. లచ్చయ్య గనిలో ప్రమాదానికి గురై చికిత్స పొందుతుండగా ఆయన ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

వేజ్‌బోర్డు సాధనలో జాతీయ సంఘాలు విఫలం

టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి

శ్రీరాంపూర్(మంచిర్యాల): పదోవేజ్‌బోర్డు సాధనలో జాతీయ సంఘాలు విఫలమయ్యాయని గుర్తింపు సంఘం టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి ఆరోపించారు. ఆదివారం శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ వేజ్‌బోర్డులో 50 శాతం వేతనాలు పెంచుకువస్తామని గనులపై బీరాలు పలికిన నేతలు ఇప్పుడు కేవలం 21 శాతం పెరుగుదలకు ఒప్పుకొని వచ్చారన్నారు. ఇది కూడా అంకెల గారెడేనన్నారు. బేసిక్‌పైనే పెంచుతున్నారా? బేసిక్, వీడీఏ, ఎస్‌డీఏ, క్వార్టర్లీ బోనస్‌లను కలిపి దానిపై 21 శాతం పెంచుతున్నారా స్పష్టం చేయడం లేదన్నారు. అంతేకాకుండా గత వేజ్‌బోర్డులో సాధించిన స్పెషల్ అలవెన్సు 4 శాతంను ఈ సారి సాధించకపోవడం సిగ్గుచేటన్నారు. అధికారులకు ఇది కోల్‌ఫీల్డ్ అలవెన్సు పేరుతో చెల్లిస్తున్నారని గుర్తుచేశారు. 21 శాతం పెరుగుదలకు ఏఐటీయూసీ, బీఎంఎస్ అంగీకరించాయని మిగిలిన సంఘాలు దీన్ని వ్యతిరేకించాయన్నారు. ఆయూనియన్ ఎన్నికల కమిటీ సభ్యులు బంటు సారయ్య, మంద మల్లారెడ్డి మాట్లాడుతూ గనులపై కార్మికులు చనిపోతే వచ్చి లక్షల్లో ఎక్స్‌గ్రేషియా డిమాండ్ చేసే జాతీయ సంఘాల నాయకులు వేజ్‌బోర్డులో దీనిపై ఎందుకు చర్చించలేదన్నారు. తమ కృషి వల్లే నేడు మృతుల కుటుంబాలకు రూ.25 లక్షల వరకు మ్యాచింగ్ గ్రాంట్ అందుతోందన్నారు. ఏడురోజుల పనిదినాలు నడుపాలన్న కోలిండియా ప్రతిపాదనను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. మళ్లీ జరిగే వేజ్‌బోర్డు చర్చల్లో కనీసం 30 శాతంకు తగ్గకుండా వేతనాలు పెంచుకుని రావాలని, అలా కుదరకపోతే ఫెయిల్యూర్ రిపోర్టు తీసుకొని సమ్మె నోటీసు ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు బండి రమేశ్, సీహెచ్ అశోక్, లెక్కల విజయ్, పానుగంటి సత్తయ్య, మోతె రాఘవరెడ్డి, కాశీరావు పాల్గొన్నారు.

పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతోంది

ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షుడు కృష్ణ

నస్పూర్(మంచిర్యాల): దేశంలో బూర్జువా పెట్టుబడిదారీ వ్యవస్థ కొనసాగుతోందని ఇఫ్టూ జాతీయ ఉపాధ్యక్షుడు డివి.కృష్ణ అన్నారు. ఆదివారం సీసీసీలోని మల్లారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరుగుతున్న ఇఫ్టూ రాజకీయ శిక్షణ తరగతులకు హాజరైన ఆయన మాట్లాడారు. కార్మికుల కనీసవేతనాల అమలు, ప్రావిడెంట్ ఫండ్, ఈఎస్ఐ, గ్రాట్యూటీ అమలు తదితర హక్కుల సాధనకు పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇఫ్టూ రాష్ట్ర కార్యదర్శి కె.సూర్యం, ఉపాధ్యక్షులు టి.శ్రీనివాస్, బి.సంపత్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు ఎండి.చాంద్‌పాషా, కార్యదర్శి కె.రాజన్న, నాయకులు డి.బ్రహ్మానందం, ఎండి.జాఫర్, దేవరాజ్, మైసూసింగ్, జ్యోతి, నర్సయ్య, పోషం, రాజకళ, శోభ, సుగుణ, మంగ, అరుణోదయ కళాకారులు మల్లయ్య, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాల పెంపుపై హర్షం



విగ్రహానికి పూలమాల వేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు

నస్పూర్(మంచిర్యాల): కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తూ యాజమాన్యం జీవో జారీచేయడంతో ఆదివారం శ్రీరాంపూర్ ఓపెన్‌కాస్టు ఓబీ కాంట్రాక్ట్ కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం శ్రీరాంపూర్ బస్టాండ్ వద్ద సింగరేణి కార్మికుడి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యుడు బండారి సుధాకర్, కాంట్రాక్ట్ కార్మిక సంఘం అధ్యక్షుడు గుమ్మడి శ్రీనివాస్, టీఆర్ఎస్ సింగాపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి తిరుపతి, వార్డు సభ్యుడు రమణాచారి, కాంట్రాక్ట్ కార్మికులు ఐతె శేఖర్, కొండిల్ల కిరణ్, ఐతె అబ్రహం, పుల్ల రమేష్, సంగె శ్రీనివాస్, ఐత క్రిష్ణ, దాసరి నవీన్, కర్ర శ్రీనివాస్, దాసరి లింగయ్య, పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు పి.భూమయ్య



ప్రదర్శనలో పాల్గొన్న ఉపాధ్యాయులు

మంచిర్యాలసిటీ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ వర్గాలకు నష్టం కలుగజేస్తున్న సీపీఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం అద్వర్యంలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు ప్రదర్శన చేపట్టారు. ఈ ప్రదర్శన స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఐబీ చౌరస్తా వరకు కొనసాగింది. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు పోగుల భూమయ్య, ప్రధాన కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ సీపీఎస్ విధానం లోపభూయిష్టంగా ఉందని, ఉద్యోగ విరమణ పొందిన వారికి పింఛన్ పొందే అవకాశాలు కూడా తక్కువగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ విధానం రద్దు చేసి పాత విదానాన్నే కొనసాగించాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్త విధానం రద్దు చేసేంత వరకు తమ సంఘం అద్వర్యంలో నిరంతరం శాంతియుతంగా పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో గాదె మహిపాల్, రత్న లక్ష్మీనారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, ఎస్ శ్రీనివాస్‌రావు, పర్వతాల నర్సయ్య, దబ్బెట రాజమల్లు, చీర సమ్మయ్య, ఉడెం శ్రీనివాస్, నాగరాజు, విజయ్‌కుమార్, అంజనేయులు, భూమయ్య ఉన్నారు.

రక్తదానానికి యువత ముందుకు రావాలి

• డీసీపీ జాన్‌వెస్లీ


రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న జాన్‌వెస్లీ

లక్సెట్టిపేట(మంచిర్యాల): రక్తదానం చేయడానికి యువకులు ముందుకు రావాలని డీసీపీ జాన్‌వెస్లీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సివిల్ ఆస్పత్రిలో మండల ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారిని ఆదుకున్నవారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని రక్తదానంతో ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. చాలా మంది రోగులు రక్తం కోసం ఎదురు చూస్తున్నారని, ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం చాలా అవసరమన్నారు. ఈ శిబిరంలో 35మంది రక్తదానం చేశారు. అనంతరం డీసీపీని మండల ఫొటోగ్రాఫర్లు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కట్ల చంద్రయ్య, సీఐ ప్రతాప్, ఎస్సై సమ్మయ్య, ఫొటోగ్రాఫర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు మైలారపు శ్రీనివాస్, టీయూడబ్ల్యూజే కార్యదర్శి చెట్ల రమేష్, అధ్యక్షుడు గంధం సత్యనారాయణ, వైద్యులు శేఖర్, సభ్యులు అనిష్, నాగరాజు, కిరణ్, రాజేందర్, తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, కుమారస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

మూఢ నమ్మకాల నిర్మూలన చట్టం తీసుకురావాలి

సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్


నరేంద్ర దబోల్కర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బెల్లంపల్లి: మూఢ నమ్మకాల నిర్మూలనకు ప్రభుత్వం ప్రత్యేకంగా చట్టం తీసుకురావాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎస్ఎస్ఎఫ్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగ ప్రశాంత్ కోరారు. ఆదివారం మతున్మాదుల కాల్పుల్లో మృతి చెందిన మూఢ నమ్మకాల నిర్మూలన ఉద్యమకారుడు నరేంద్ర దబోల్కర్ 4వ వర్ధంతిని ఎస్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పాతుకుపోయిన మూఢ నమ్మకాల నిర్మూలనకు నరేంద్ర దబోల్కర్ అవిశ్రాతంగా పోరాడారని తెలిపారు. మహారాష్ట్రలో ఎన్నో సామాజిక ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. అంధ శ్రద్ధ నిర్మూలన సమితి పేరుతో మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేయడంతో మత ఉన్మాదులు దాడి చేయడంతో మూడు రోజుల తర్వాత నరేంద్ర దబోల్కర్ చెందాడని తెలిపారు. ఆయన ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. దబోల్కర్‌పై దాడిచేసిన నిందితులను ప్రభుత్వం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇందులో ప్రజా నాస్తిక సమాజం రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీహరి, సహాయ కార్యదర్శి రవి, లెక్చరర్ల సంఘం జిల్లా కార్యదర్శి బి.ప్రసాద్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ కార్యదర్శి వెంకన్న, నాయకులు మిరియాల ఆదినారాయణ, రవిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా మేరు సంఘం కార్యవర్గం ఎన్నిక


నూతనంగా ఎన్నికైన వారిని సన్మానిస్తున్న మేరు సంఘం సభ్యులు

మంచిర్యాలఅర్బన్: స్థానిక మేరుభవనంలో మంచిర్యాల జిల్లా మేరు సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి జిల్లాలోని 18 మండలాలకు చెందిన మేరు సంఘం సభ్యులు హాజరయ్యారు. జిల్లా అధ్యక్షుడిగా గట్ల రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా రామగిరి రాజబాపు, కోశాధికారిగా రాపర్తి ఆనంద్‌కుమార్, ఉపాధ్యక్షులుగా మంతెన గట్టయ్య, జనార్దన్, పెండ్యాల నరేందర్, సోమ శ్రీనివాస్, కార్యదర్శులుగా సోమ ప్రదీప్‌రావు, ఎన్న వెంకటిస్వామి, సారంగపాణి, రవి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా రాజబాపు, కీర్తి లక్ష్మణ్, ముపుడి మల్లేష్ ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన గట్టయ్య, మాజీ జిల్లా అధ్యక్షుడు నాంపెల్లి ప్రకాశ్ వ్యవహరించారు. నూతన కమిటీ సభ్యులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు.

జిల్లాలో 30.3 మి.మీ వర్షంపాతం నమోదు

మంచిర్యాలఅగ్రికల్చర్: జిల్లాలో శనివారం ఉదయం నుంచి అదివారం ఉదయం వరకు 30.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. జిల్లాలో ఇప్పటి వరకు సాధారణ వర్షపాతం 735.6 మిల్లీవీంటర్లు కాగా 466.5 మిల్లీమీటర్లు పడింది. జిల్లాలో సగటున 37 శాతం లోటుగానే నెలకొంది.

మండలం	వర్షపాతం (మిల్లీ మీటర్లలో)
కోటపల్లి	57.47
భీమిని	51.4
కన్నెపల్లి	45.4
చెన్నూర్	37.8
దండేపల్లి	35.4
జన్నారం	34.2
మందమర్రి	32.6
నెన్నెల	30.75
బెల్లంపల్లి	26.7
తాండూర్	25.2
వేమనపల్లి	25.1
కాసిపేట	24.1
లక్సెట్టిపేట	23.7
జైపూర్	22
భీమారం	21.2
మంచిర్యాల	18.55
హాజీపూర్	16.6
నస్పూర్	16.6

భూదాన బోర్డు లేఖను విరమించుకోవాలి

అఖిలపక్ష సభ్యుల నిరసన

మంచిర్యాలటౌన్: మంచిర్యాలలోని భూదాన బోర్డు భూమిని రియల్టర్లకు కట్టబట్టేందుకు కలెక్టర్‌కు లేఖ రాయడాన్ని నిరసిస్తూ అఖిలపక్ష కమిటీ భూదాన యజ్ఞ బోర్డు సభ్యులు ఆదివారం మంచిర్యాలలోని ఐబీ చౌరస్తా వద్ద ఆందోళన చేపట్టారు. భూదాన గ్రామదాన చట్టం 1965కి వ్యతిరేకంగా తెలంగాణ భూదాన బోర్డు కార్యదర్శి పదెకరాలను తిరిగి అప్పగిస్తున్నట్లు రాయడం దారుణమన్నారు. వెంటనే బోర్డు కార్యదర్శిని సస్పెండ్ చేయాలని నల్ల బ్యాడ్జీలతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బోర్డు కార్యదర్శి ఇచ్చిన క్లారిఫికేషన్ లెటర్‌ను వెంటనే రద్దు చేసి, తిరిగి భూమిని స్వాదీన పరుచుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఇందులో టీఆర్ఎస్ నాయకుడు తులా మధుసూదన్ రావు, వీఏపీ నాయకుడు గుంటుక సత్యనారాయణ రెడ్డి, బీఎస్పీ నుంచి ఎస్ఆర్ బోస్, కాంగ్రెస్ పార్టీకి చెందిన పడాల శ్రీనివాస్, ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన రాజేంద్ర ప్రసాద్, బీసీ విద్యార్థి సంఘ జేఏసీ ప్రవీణ్ కుమార్, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు గుమ్మల నాగరాజు, వెంకటేశ్వర్లు, ప్రదీప్ కుమార్, స్వచ్ఛంద పౌరసేవా సంస్థ సురేంద్ర చారి, సదానందం పాల్గొన్నారు.



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్షం సభ్యులు

నేడు కలెక్టరేట్ ఎదుట టీఎస్ఎస్‌ఏ ధర్నా

మంచిర్యాలసిటీ: సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు ప్రాతిపదికన నియామకమైన వారిని పర్మినెంటు చేయాలని సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించనున్నట్లు టీఎస్ఎస్‌ఏ సంఘం మంచిర్యాల జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.భారతీదేవి, టి.రాజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన నిర్వహించిన అనంతరం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తామని, జిల్లాలోని కాంట్రాక్టు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ముమ్మరంగా వ్యవసాయ పనులు



కిష్టంపేటలో జంబు కొడుతున్న ట్రాక్టర్

చెన్నూర్‌రూరల్: గత నాలుగు రోజులుగా కురుస్తున్న అడపా,ద డపా వర్షాలకు మండలంలో వ్యవసాయ పనులు ఊపందుకు న్నాయి. రైతులు ఇన్ని రోజులుగా వరి పంట సాగు చేసేందుకు వర్షాల కోసం ఎదిరి చూశారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరినాట్లు పెట్టేందుకు పంట పొలాలను సిద్ధం చేస్తు న్నారు. ట్రాక్టర్లతో పంట పొలాల్లో జంబు కొట్టిస్తున్నారు.

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- నడవడానికి నరకమే..!
- పట్టించుకోని పాలకులు
- ఇబ్బందుల్లో ప్రజలు

చెన్నూర్: రోడ్ల నిర్మాణాలతో రవాణా సౌకర్యం మెరు గుపడి గ్రామాల అభివృద్ధి చెందుతాయి. గ్రామాల అ భివృద్ధి కోసం రోడ్లు నిర్మించాల్సి ఉన్నప్పటికీ అధికారు లు నిర్లక్ష్యం, పాలకుల అలసత్వంతో నియోజకవర్గ ప్ర జలు రోడ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ని యోజకవర్గంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా మారా యి. వర్షాలు పడితే ఇళ్ల నుంచి కాలు బయట పెట్టలేని దుస్థితి నెలకొంది. రోడ్లన్నీ బురదమయంగా మారడం తో రాత్రి వేళల్లో 108 వాహనాలు సైతం రాలేని పరిస్థి తి దాపురించింది. ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు అవు తున్న నియోజకవర్గంలోని చెన్నూర్, మందమర్రి, కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల్లోని రోడ్ల నిర్మా ణాలకు నేటికి మోక్షం రా లేదు. నియోజకవర్గంలో 70 గ్రామ పంచాయతీలు 2, 29,969 జనాభా, 1,49,679 ఓటర్లు ఉన్నారు. చెన్నూర్ అసెంబ్లీ నియోజకవ ర్గంలోని ఐదు మండలాల్లోని రోడ్ల నిర్మాణానికి నోచు కోక పోవడం దారుణమని ప్ర జలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



చేతిపంపు చుట్టూ నిలిచిన నీరు



బురదలో ఆటోను తోస్తున్న గ్రామస్తులు

నియోజకవర్గంలో పరిస్థితి ఇదీ..

చెన్నూర్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీ, కొత్తగూ డెం, శివాలయం, దుబ్బాగూడెం, పాత బస్టాండ్ నుం చి జగన్నాధాలయం వీధి వరకు లైనగడ్డలతో పాటు మండలంలోని కత్తరశాల, లంబాడిపల్లి, రచ్చపల్లి బు ద్దారం, సంకారం, దుగ్నెపల్లి, సుందరశాల గ్రామాల్లో ని అంతర్గత రోడ్లన్నీ మట్టి రోడ్లే కావడంతో వర్షా కాలంలో ఎక్కడ చూసినా బురదమయమే, అడుగు తీసి వెయ్యలేని దుస్థితి నెలకొంది. మందమర్రి మండ లంలోని వెంకటాపూర్, కోటపల్లి మండలంలోని రావ న్పల్లి, రాంపూర్, అర్జునగుట్ట, మల్లంపేట, కొండంపే ట, పుల్లగామ, రాజారం . భీమారం మండలంలోని న ర్సింగాపూర్, ఎల్‌బీపేట, భీమారం, జైపూర్ మండలం లో కాన్కూర్, ఇందారం, రామారావుపేట, షెట్‌పల్లి, రసూల్‌పల్లి, గ్రామాల్లో రోడ్లు లేక ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నారు.

అడుగడుగునా ఇబ్బందులే..

చెన్నూర్ నియోజకవర్గానికి 3 కిలోమీటర్ల దూరంలో లంబాడిపల్లి ఉంది. గ్రామం నుంచి చెన్నూర్‌కు రావా లన్న పోవాలన్న అడుగు తీసి అడుగు వేయ లేని దుస్థితి నెలకొంది. చిన్నారులు బడికి వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో 108 వాహనం సైతం వచ్చేలా లేదు. రోడ్లు నిర్మిస్తారని ఆశ పడితే నిరాశే మి గిలింది. ఇప్పటికైనా అధికారు లు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్లు నిర్మించాలి.
–మహేశ్‌నాయక్, విద్యార్థి, లంబాడిపల్లి

వయోజనులకు పరీక్షలు



పరీక్ష రాస్తున్న వయోజనులు

మందమర్రిరూరల్: మండలంలోని గ్రామ పంచాయతీలోని నిరక్షరాస్యు లైన వయోజనులకు సాక్షరభారత్ ఆధ్వర్యంలో ఆదివారం ఆయా కేంద్రా ల్లో పరీక్షలు నిర్వహించారు. సాక్షరభారత్, అంగన్‌వాడీ, అమ్మానాన్న చదువు, ఐకేపీ ద్వారా గ్రామ పంచాయతీ పరిధిలో 120 మంది నిరక్ష రాస్యులైన వయోజనులు చదువు నేర్చుకుని పరీక్షలు రాశారు. సారంగప ల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పరీక్షా కేంద్రాలను సర్పంచ్ కమలా మనోహర్ రావు, జనశిక్షణ సంస్థ రాష్ట్ర డైరెక్టర్ శ్యామల, మండల అభి వృద్ధి అధికారి ప్రవీణ్ కుమార్ మంచిర్యాల జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తం నాయక్ సందర్శించారు. సారంగపల్లి గ్రామంలో 65 ఏళ్ల పైబడిన వృద్ధుడు సాక్షర భారత్ వయోజన విద్య ద్వారా చదువు నేర్చుకుని పరీక్ష రాసిన తీరు అధికారులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో సాక్షరభారత్ మండల కో ఆర్డినేటర్ తోకల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ఫొటోగ్రాఫర్ల సమస్యల పరిష్కారానికి కృషి

మందమర్రి: ఫొటోగ్రఫీనే జీవనాధారం చేసుకున్న ఫొటో గ్రాఫర్ల సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. ప్రపంచ 178వ ఫొటో, వీడియోగ్రఫీ డేను పురస్కరించుకుని ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్‌లో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లుగా సేవలందిస్తున్న వారికి విప్ నల్లాల ఓదె లు సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న సమస్యలను తన పరిధిలో ఉన్నవాటిని తక్షణమే పరిష్క రిస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రా ఫర్లు వడ్లకొండ కనకయ్య, ఎంవీ సత్యనారాయణ, బద్రీ సతీశ్, తిరుపతి, జయశంకర్, జాడి ముకుందం, ఎండీ రజాక్, రాజేంద్రప్రసాద్, అశోక్‌కుమార్‌ను విప్ సన్మా నించారు. ఎంపీపీ బొలిశెట్టి కనకయ్య, జె.రవీందర్, ఫొ టో, వీడియోగ్రాఫర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు దా సరి రమేశ్, ప్రధాన కార్యదర్శి పసుల వెంకటేశ్, కావేర గ ణేశ్, వెంకటస్వామి,రవి,ప్రసాద్, కృష్ణ తదితరులున్నారు.



జ్ఞాపికలు అందజేస్తున్న విప్ నల్లాల ఓదెలు

ఢిల్లీకి తరలిన జేఏసీ నాయకులు



ఢిల్లీ వెళుతున్న జేఏసీ నాయకులు

జైపూర్: జైపూర్ మండలం ఇందారం ఓపెన్ కాస్టు ప్రాజెక్టుకు నిరసనగా తెలంగాణ జేఏసీ ఢిల్లీలో తలపెట్టిన ధర్నాకు ఇందారం జేఏసీ నాయకులు ఆదివారం ఢిల్లీకి బలుదే రారు. ఇందారంలో ఓపెన్‌కాస్టు ప్రాజెక్టుకు సింగరేణి యాజమాన్యం ఆమోదం తెలప డంతో తెలంగాణ జేఏసీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తున్నారు. ప్రభు త్వం ఓసీలకు ఆమోదం తెలపడం దారు ణమన్నారు. కార్మికుల ప్రయోజనాలను దెబ్బ తీసే పనులు చేయవద్దన్నారు. ఓపెన్ కాస్టులతో ప్రజలు తీవ్రంగా నష్టపో తున్నారని చెప్పారు. పేదల భూములను లాక్కోవద్దని హితవు పలికారు. ఓపెన్‌కాస్టు లకు వ్యతిరేకంగా ఢిల్లీలో ధర్నా నిర్వహణకు జేఏసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ ఫయాజ్, నాయకులు రేగంట రాకేశ్, ఎండీ షరీఫ్ తదితరులు తరలివెళ్లారు.

ఘనంగా మహంకాళి బోనాల జాతర

చెన్నూర్: మహంకాళమ్మ తల్లి ప్రజలందరిని చల్లంగా చూడాలని జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక మహంకాళి వాడలో గల మహంకాళి ఆలయంలో అమ్మవారి బోనాల జాతరను కాలనీ వాసు లు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి అమ్మ వారికి భక్తులు పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎంపీపీ మైదం కళావతి, జెడ్పీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి బోన మెత్తి బోనాల జాతరను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడారు. ప్రతి ఏటా శ్రావణ మాసం లోని చివరి ఆదివారం రోజును అమ్మవారి బోనాల జాతర జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. పంటలు బాగా పండి రైతులు సుఖసంతోషాలతో ఉండా లని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.



బోనమెత్తిన ఎంపీపీ కళావతి



నక్షత్రం
శ్రీనివాసటాకీస్
11.00,2.00,6.00, 9.00

బురద రోడ్డుతో ఇబ్బందులు



ఆరకుళ్ల వాగు వద్ద బురదలో ఇబ్బంది పడుతున్న ఆటోలు

భీమారం: భీమారం – ఆవడం రోడ్డులో పోతన్‌పల్లి ఆరకుళ్ల వాగుదగ్గర బురదలో ఆటోలు నానా కష్టాలు పడుతున్నాయి. ఇటీవలే వాగుపై వంతెన నిర్మించినప్పటికి రెండువైపుల బురద ఏర్పడడంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. బైపాస్ రోడ్డులో వ్యాన్ దిగ బడటంతో వాహనాలు నిర్మాణంలో ఉన్న వంతెనపై వెళ్తున్నాయి.అయితే వర్షాలతో పెద్ద ఎత్తున బురద ఏర్పడడంతో ఆటోలు కూడా కష్టంగా బయట పడుతున్నాయి.

Zone Guide

ఓపెన్ స్కూల్ ప్రవేశాలు ప్రారంభం

చెన్నూర్: పట్టణంలో సరస్వతీ జ్ఞాన విద్యాలయంలో ఓపెన్ స్కూల్స్ విద్యా విధానంలో పది, ఇంటర్‌లో ప్రవేశాలు ప్రారంభమయ్యాయని సరస్వతీ జ్ఞాన విద్యాలయం ప్రధానోపాధ్యాయుడు చల్లా సుధాకర్ రెడ్డి తెలిపారు. సామాన్య రుసుంతో సెప్టెంబర్ 4వ తేదీ నాటికి ప్రవేశాలు పొందాలని పేర్కొన్నారు. అప రాధ రుసుంతో సెప్టెంబర్ 14 వరకు గడువుందని పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్‌లో చేరే విద్యార్థులు వివ రాల కోసం 9912178343లో సంప్రదించాలని కోరారు.

అర్హత పరీక్షలను పరిశీలించిన అధికారులు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

చెన్నూర్: మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో ఆదివారం జాతీయ అక్ష రాస్యత అర్హత పరీక్షలను నిర్వహించారు. పరీక్ష కేంద్రాలను ఎంపీడీవో మల్లేశం, తహసీల్దార్ దిలీప్‌కుమార్ పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మండలంలో 34 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అమ్మనాన్నకు చదువు, ఉపాధి చదువు, అంగన్‌వాడీ చదువు కార్యక్రమంలో భాగంగా వయోజనలకు అక్షరాలు నేర్పించాలనే ఉద్దేశంతో అర్హత పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. సాక్షర భారత్ కేంద్రాల్లో నేర్చుకున్న అక్షరాలతోనే పరీక్షలు రాయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రాధాకృష్ణమూ ర్తి, ఏపీఎం ప్రమీల, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర, డీఆర్పీలు సుంచిళ్ల రమేష్, అంగన్‌వాడీ కార్యకర్త సరిత పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఏక్కాహం



భజన చేస్తున్న భక్తులు

భీమారం: భీమారం మండల కేంద్రంలోని శ్రీహ నుమాన్ ఆలయం లో సాయిరాం యూత్ ఆధ్వర్యం లో హనుమాన్ ఏక్కాహం భక్తి శ్రద్ధ లతో నిర్వహించా రు. ప్రతి సంవత్స రం ఈ నెలలో హనుమాన్ ఏక్కాహం 24 గంటల పాటు నిర్వహించడం ఆన వాయితీగా వస్తుంది. ఈసందర్భంగా స్వామికి ప్రత్యేక పూజలు చేశారు శని వారం సాయంత్రం ప్రారంభమైన అఖండ భజన ఆదివారం సాయంత్రం ము గిసింది. అనంతరం స్వామికి శోభాయాత్ర నిర్వహించారు.

గణేశ్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



మాట్లాడుతున్న సీఐ వెంకటరమణ

చెన్నూర్: మండలంలో గణేశ్ నవరాత్రి ఉత్స వాలను శాంతియుత వాతావరణంలో ప్రశాం తంగా జరుపుకోవాలని సీఐ వెంకటరమణ అన్నారు. ఆదివారం స్థానిక పోలీసు స్టేషన్‌లో వివిధ కుల సంఘాలు, వివిధ పార్టీల నాయకు లతో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 25 నుంచి గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ప్రా రంభమవుతాయని పేర్కొన్నారు. నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నా రు. గణేశ్ మండళ్ల నిర్వాహకులు రాత్రి వేళల్లో భజన, భక్తి పాటల కార్యక్రమాలను నిర్వహిం చారు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. గణేశ్ మండళ్ల నిర్వాహకులు విద్యుత్ సరఫరా కోసం అనుమతి పొందాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై ప్రవీణ్‌కు మార్, సర్పంచ్ సాధనబోయిన కృష్ణ, ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్, ఎంపీటీసీ నవాజ్, బత్తుల స మ్మయ్య, టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ప్రభా కర్‌రెడ్డి వివిధ కుల సంఘాల నాయకులు తగ రం వెంకటి, బషీరొద్దీన్ తదితరులు పాల్గొ న్నారు.

తెగిన తాత్కాలిక రోడ్డు

చెన్నూర్‌రూరల్: మండలంలోని కత్తరశాల వా గుపై నిర్మించిన తాత్కాలిక రోడ్డు గత రెండు రోజులుగా మండలంలో కురుస్తున్న వర్షాలకు ఆదివారం తెగిపోయింది. దీంతో వాగు అవత ల ఉన్న సుమారు 25 గ్రామాల ప్రజలకు రాక పోకలు నిలిచిపోయాయి. ఉదయం వర్షం తగ్గు ముఖం పట్టిన తర్వాత రోడ్డుకు మరమ్మతులు చేయడంతో గ్రామాలకు రాకపోకలు యాథా విధిగా కొనసాగాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిస్తే రాకపోకలు పూర్తిగా స్తంభించి పోయే ప్రమాదం ఉందని ప్రజలు ఆవేదన వ్య క్తం చేశారు. గడువు పూర్తి అయిన వంతెన ని ర్మాణం పూర్తి కాలేదని, అధికారులు, ప్రజాప్ర తినిధులు స్పందించి త్వరితగతిన వంతెన ని ర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



రామకృష్ణాపూర్: పండ్లు అందజేస్తున్న దృశ్యం

మందమర్రి: పట్టణంలోని ఐఎన్‌టీయూసీ కార్యాలయంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 73వ జయంతి వేడుకలను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా ని ర్వహించారు. ముందుగా ఏర్పాటు చేసిన కేక్ ను యువజన కాంగ్రెస్ చెన్నూర్ నియోజక వర్గ అధ్యక్షుడు నూకల రమేశ్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నడిగోట నరేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అర్సె శ్రీనివాస్, కమటం శ్రీనివాస్, రామగిరి రఘుపతి, గుజ్జుల రాజేశ్, శరత్, రవి తదితరులున్నారు.

రామకృష్ణాపూర్: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 73వ జయంతిని ఆదివారం రామకృష్ణా పూర్‌లో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పా ర్టీ ఆధ్వర్యంలో స్థానిక రాజీవ్‌చౌక్‌లో గల రాజీ వ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులర్పించారు. అనంతరం పండ్లు పంపిణీ చే శారు. వైస్‌ఎంపీపీ గోపతిరాజయ్య,యూత్ కా ంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షుడు ఢీకొండ శ్యాంగౌడ్, పల్లెరాజు, యమహా శ్రీనివాస్, బ త్తుల శ్రీనివాస్, సురేశ్, తోటసత్తయ్య, గోపతి శ్రీనివాస్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వాసవీ క్లబ్ సేవలు అభినందనీయం



చీర అందజేస్తున్న విప్ ఓదెలు

మందమర్రి: వాసవీ కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు అన్నారు. ఆదివారం వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిరుపేద మహిళలకు చీరలను అందజేశారు. ఈ సంద ర్భంగా విప్ మాట్లాడుతూ దీనస్థితిలో ఉన్న నిరుపేదల ఇబ్బందులను గుర్తించి వారికి కావల్సిన సామగ్రిని అందిస్తూ సహాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తు న్నారని కొనియాడారు. ఈ సందర్భంగా విప్ ఓదెలును శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో రాసర్ల రవికు మార్, జగదీశ్వర్, పట్టణ అధ్యక్షుడు ఉప్పాల కృష్ణ, బండ ప్రసాద్, కాంతయ్య, చంద్రకాంత్, కేదారి, అనిల్, జైన ఆగయ్య, ఎన్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నజీర్‌పల్లెలో స్వచ్ఛభారత్



పిచ్చిమొక్కలు తొలగిస్తున్న యువకులు

జైపూర్: జైపూర్ మండలం ఇందారం గ్రామంలో గల నజీర్‌పల్లిలో ఆదివారం స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా యువకులు, స్థానికులు రోడ్డు పక్కన గల పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. అదేవిధంగా హరితహారం కార్యక్రమంలో భాగంగా పిచ్చిమొక్కలను తొలగించి మొక్కలు నాటారు. చెట్లు మానవుల జీవనోపాధికి దోహదపడతాయని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతతో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఇంటి పరిసరాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకోవడం మూలంగా ఆరోగ్యకరమైన జీవితం పొంద వచ్చని అందరూ పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్ర మంలో స్థానికులు గుండాని సతీశ్, బాలకృష్ణ, రవివర్మ, శేఖర్, సతీశ్, శ్రావణ్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



ఒక్క వర్షానికే..

చిత్తడిగా మారిన రోడ్లు
నడక కూడా కష్టమే
పట్టించుకోని నాయకులు

బురద రోడ్డుపై నడిచేదెలా.?



అధ్వానంగా మారిన రోడ్డు

బెల్లంపల్లి: మండల కేంద్రం నుంచి కొత్తపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదగా మారింది. వర్షానికి రోడ్డు బురదతో నిండి పోవడంతో రాకపోకలు సాగించడానికి గ్రామీణులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి రోడ్డు బాగు చేయించి పక్కా రోడ్డు నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

కొత్తపల్లికి దారేది..



కొత్తపల్లికి వెళ్లే రోడ్డు దుస్థితి

తాండూర్: మండలంలోని కొత్తపల్లికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురదమయంగా మారింది. శనివారం కురిసిన వర్షానికి రాకపోకలు సాగించేందుకు వీలులేకుండా పోయింది. మండల కేంద్రం నుంచి గ్రామానికి వెళ్లేందుకు గుంతలను ఇటీవల పూడ్చివేశారు. ఇదే సమయంలో ముసురు పడడంతో రోడ్డు పూర్తిగా చెడిపోయింది. అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితి ఉన్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పక్కా రోడ్డు నిర్మించాలని డిమాండ్ చేస్తున్నారు.

రాకపోకలు షురూ..

వేమనపల్లి: రెండు రోజుల విరామం తర్వాత వేమనపల్లికి పల్లె వెలుగు బస్సు మళ్లీ వచ్చింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి నీల్వాయి వాగు తాత్కాలిక వంతెన బురదమయంగా మారింది. ఎస్సై భూమేష్ స్పందించి తాత్కాలిక వంతెనపై మట్టి కంకర పోయించారు. నీల్వాయి వాగు వంతెన కాంట్రాక్టర్ జేసీబీ ఏర్పాటు చేశారు. దీంతో పోలీసులు దగ్గరుండి మట్టి, కంకర పోయించారు.



తాత్కాలిక వంతెనకు మరమ్మతులు

వీగాంలో అధ్వానం..

భీమిని: మండలంలోని వీగాం పంచాయతీలో రోడ్లు అస్తవ్యస్తంగా మారాయి. వీగాం గ్రామానికి తాగునీటిని అందించే డైరెక్ట్ పంపింగ్ వ్యవస్థ వద్ద బురద పేరుకుపోతుంది. డైరెక్ట్ పంపింగ్ సిస్టమ్ వద్ద కాలువలు పూడుకుపోయింది. అధ్వానంగా మారిన రోడ్లపై రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా ఉందని చెబుతున్నారు.



రోడ్లపై మురుగు గుంతలు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9701909596

న్యూస్ బాక్స్

గణేశ్ ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి

నెన్నెల: వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండపం నిర్వాహణకు అనుమతులు తీసుకోవాలని ఎస్సై భూక్య చందర్ సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్సవాల నిర్వాహకులు మైక్ పరిమిషన్‌తో పాటు స్థల యజమాని అనుమతులు తప్పక తీసుకోవాలన్నారు. చుట్టు పక్కల నివసించే వారికి ఇబ్బందులు కలగకూడదని, మండపాలకు విద్యుత్ కనెక్షన్‌కు విద్యుత్ శాఖ అనుమతులు తీసుకోవాలన్నారు. మండపం వద్ద ప్రతిరోజు ఇద్దరు చొప్పు ఉండాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకున్నా మండప కమిటీలే బాధ్యత తీసుకోవాలన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమి పూజ



కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ సునీతారాణి

బెల్లంపల్లి: మున్సిపాలిటీ 12వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ పసుల సునీతారాణి ఆదివారం భూమిపూజ చేశారు. కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.3 లక్షల అంచనాతో ఈ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ సరిత, నాయకులు శంకర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని జోన్ వార్తలు 12వ పేజీలో

ప్రభుత్వ సలహాదారు వివేక్‌కు సన్మానం

బెల్లంపల్లి: గంగమ్మతల్లి బోనాల జాతర సందర్భంగా ఆదివారం బెల్లంపల్లికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జి.వివేకానందను మాలమహానాడు సంఘం నాయకులు సన్మానించారు. పూలమాలలు, శాలువాతో సత్కరించారు. అంతకు ముందు రైల్వే స్టేషన్‌లో వివేక్‌కు స్వాగతం పలికి పాత బస్టాండ్ వరకూ మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని రాజనర్సు, పట్టణ అధ్యక్షుడు కాసర్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి మధూకర్, మహిళ విభాగం నియోజకవర్గ అధ్యక్షురాలు లింగాల అమృత తదితరులు పాల్గొన్నారు.



వివేక్‌ను సన్మానిస్తున్న మాలమహానాడు నాయకులు

చైనా వస్తువులు బహిష్కరించాలి

- ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బాపురావు

బెల్లంపల్లి: దేశంలో చైనా వస్తువులను బహిష్కరించాలని ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు బాపురావు పిలుపునిచ్చారు. పట్టణంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న ఏబీవీపీ శిక్షణ తరగతులు ఆదివారంతో ముగిశాయి. చివరిరోజు ముగింపు తరగతులకు హాజరయిన బాపురావు మాట్లాడుతూ సైద్ధాంతిక కార్యకర్తలు పరిణతి సాధించాలని సూచించారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణదేవరాయలు, నాయకులు భరత్‌కుమార్, అశ్విన్‌రెడ్డి, ప్రదీప్, మురళీశ్రావణ్, ప్రశాంత్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నేల కూలిన వృక్షం

వేమనపల్లి: మండలంలోని నాగారం అటవీ ప్రాంతంలో రోడ్డుకు అడ్డంగా భారీ నారేప వృక్షం నేల కూలింది. ఈ వృక్షం 60 సంవత్సరాలకు చెందినదిగా గ్రామాల ప్రజలు తెలుపుతున్నారు. రెండు రోజుల నుంచి మండలంలో విస్తారంగా వర్షాలు కురవడం, జోరుగా వీచిన గాలులతో చెట్టు కింద పడిపోయింది. దీంతో మండల కేంద్రం నుంచి నాగారం, లింగాల వైపు వెళ్లే వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.



నాగారం అటవీ ప్రాంతంలో రోడ్డుపై నేల కూలిన వృక్షం

లోకల్ వాయిస్

చేలకు పోకటెట్ల..



వేమనపల్లి: ముక్కిడిగూడెంలో ట్రాన్స్‌ఫార్మర్ వాడ బురదమయంగా ఉంది. ఈ వాడ నుంచే చేన్లకు, ప్రాణహిత నదికి తోవ ఉన్నది. చేన్లకు ఎరువు మందుబస్తాలు, ఎడ్లు వెళ్లటం కష్టంగా మారుతుంది. బురదమయంగా ఉండటంతో రోడ్డుపై నీళ్ల నిలిచి దోమలు, ఈగలకు స్థావరంగా మారుతుంది. అధికారులు, సర్పంచ్ స్పందించి పనులు చేయించాలే.

– భీమేష్, ముక్కిడిగూడెం

మొరం పోయించుండ్లి



వేమనపల్లి: వేమనపల్లి మండలం కేంద్రం నుంచి పాత కల్మలపేట వెళ్లే దారి వెంట ఎడ్ల కమ్మలాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. దానిపై మొరం పోయించుండ్లి. ఉపాధిహామీల మట్టి పోయించిండ్లు. వర్షపు నీరు చేరి బురదగా ఉంది. ఎడ్లబండ్లు ఎల్లటం కష్టమైతదని ముందు జాగ్రత్తగా ఎండలల్ల చేన్లకే మందుబస్తాలు పెట్టుకున్నం. కానీ నడవటం కష్టంగా ఉంది.

– లేగల వెంకటేష్



నేనే రాజు నేనే మంత్రి
రామకృష్ణ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
బాలాజీ (బెల్లంపల్లి)
11.15, 2.15, 6.15, 9.15
జయ జానకి నాయక
వెంకటరమణ 70ఎంఎం
(కాగజ్‌నగర్)11.00,2.00,
6.00, 9.00

భక్తి,శ్రద్ధలతో గంగమ్మతల్లి బోనాల జాతర

బెల్లంపల్లి: పట్టణంలో ఆదివారం నిర్వహించిన గంగమ్మతల్లి బోనాల జాతర వైభవంగా జరిగింది. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జాతరలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు గడ్డం వివేకానంద, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, ఏఎంసీ చైర్మన్ సిలువేరు నర్సింగం హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. గంగపుత్రుల అభివృద్ధికి చెరువుల్లో చేపల పెంపకం చేపట్టినట్లు తెలిపారు. గంగపుత్రుల కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థలం, రూ.5 లక్షలు నిధులు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే చిన్నయ్య ప్రకటించారు.



పూజలు చేస్తున్న ప్రభుత్వ సలహాదారు వివేక్, ఎమ్మెల్యే చిన్నయ్య



బోనాలతో పట్టణంలో ర్యాలీ తీస్తున్న మహిళలు

బోనాలతో ర్యాలీ..

జాతరను పురస్కరించుకుని మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ర్యాలీ నిర్వహించారు. టేకులబస్తీ నుంచి ప్రారంభమైన ర్యాలీ బజారు ఏరియా, కాంటా చౌరస్తా మీదుగా పోచమ్మ చెరువు వరకూ సాగింది. డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేసుకుంటూ ర్యాలీ చేపట్టారు. అనంతరం పోచమ్మ చెరువు వద్ద గంగమ్మతల్లికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి, టీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆర్.ప్రవీణ్, గంగపుత్రుల సంఘం అధ్యక్షుడు పోతరాజు, నాయకులు మునిమంద రమేష్, లక్ష్మీనారాయణ, చక్రపాణి, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

Zone Guide

నేడు మండల సర్వసభ్య సమావేశం

కాసిపేట: మండల సర్వసభ్య సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అబ్దుల్ హై ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే సమావేశానికి అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు. అధికారులు సంబంధిత శాఖ నివేదికలతో హాజరుకావాలని సూచించారు.

పొలాల అమవాస్య ఘనంగా జరుపుకోవాలి

- నేతకాని మహర్ కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్

కాసిపేట: నేతకాని మహర్ కులస్తుల ఆత్మగౌరవ, సాంప్రదాయ, సాంస్కృతికి అద్దం పట్టే పొలాల అమవాస్య ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని నేతకాని కులసంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం గోపాల్ కోరారు. ఆదివారం సోమగూడెంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఐదు రోజుల పాటు సాగే పండుగ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుగుతాయని వెల్లడించారు. మండల కేంద్రంలో ఈనెల 24న జరిగే మహావేడుకలకు సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గోమాస శ్రీనివాస్, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యతో పాటు ముఖ్యులు హాజరుకానున్నట్లు తెలిపారు. సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు జాడి రాంచందర్, దాగం మల్లేష్, రాంటెంకి వాసుదేవ్ తదితరులున్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి



బెల్లంపల్లి: పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కాసిపేట: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దం తిరుపతి, నాయకులు రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 18 సంవత్సరాలకే ఓటుహక్కు కల్పించి యువతను రాజకీయాల్లోకి తీసుకొచ్చిన ఘనత రాజీవ్‌కే దక్కుతుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగడానికి రాజీవ్ అలోచనలే కారణమన్నారు. కార్యక్రమంలో యూత్‌కాంగ్రెస్ జిల్లా నాయకుడు వేముల కృష్ణ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి ప్రవీణ్‌బాబు, నాయకులు గాదం గట్టయ్య, శివ, స్వామి, రాజేశ్, రమేష్, ఆంజనేయులు, స్వామి తదితరులున్నారు.

బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు పోటాపోటీగా నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఇరువర్గాలు కేక్ కట్ చేసి నివాళులర్పించారు. ఈ క్రమంలో ఇరువర్గాల నాయకుల మధ్య స్వల్పంగా మాటల యుద్ధం జరిగింది.రాజీవ్‌గాంధీ చిత్ర పటం విషయంలో వాగ్వివాదం చేసుకున్నారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సూరిబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి శంకర్, నాయకులు ఎండీ అఫ్జల్, ముచ్చర్ల మల్లయ్య, నయీమ్, శ్రీనివాస్, మున్సిపల్ కౌన్సిలర్లు రొడ్డ శారద, లావణ్య, రమణమ్మ, చిన్నరాజం, తుల సీదాస్, శ్రీనివాస్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.



కాసిపేట: నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రశాంతంగా ఎన్ఐవోఎస్ పరీక్ష

తాండూర్: మండల వ్యాప్తంగా ఆదివారం నిర్వహించిన ఎన్ఐవోఎస్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని ఆదర్శ వయోజన విద్యా కేంద్రం, తంగళ్లపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు శ్యామలదేవి పరిశీలించారు. పరీక్ష జరుగుతున్న తీరును గమనించారు. మండల వ్యాప్తంగా 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆమె వెంట వయోజన విద్యా జిల్లా ఇన్‌చార్జి పురుషోత్తంనాయక్, డీఆర్పీ కె.రామన్న, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంఈవో ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



తాండూర్: పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు శ్యామలదేవి

నెన్నెలలో 1732 మంది...

నెన్నెల: మండలంలో మొత్తం 1732 మంది వయోజనులు ఎన్ఐవోఎస్ పరీక్ష రాసినట్లు ఎంపీడీవో రాధాకృష్ణ తెలిపారు. పలు పరీక్ష కేంద్రాలను ఆయన పర్యవేక్షించారు. 53 శాతం వయోజనులు పరీక్షలకు హాజరయినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సాక్షర భారత్ మండల కో ఆర్డినేటర్ సమ్మయ్య, గ్రామ కో ఆర్డినేటర్లు కుమార్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వేమనపల్లిలో 1144 మంది...

వేమనపల్లి: మండలంలో మొత్తం 1144 మంది వయోజనులు పరీక్ష రాశారు. సాక్షరభారత్‌కు చెందిన 511 మంది, అంగన్‌వాడీల ద్వారా 117, అమ్మానాన్నకు చదువు ద్వారా 107 మంది, ఉపాధి చదువు ద్వారా 409 మంది పరీక్ష రాశారు. పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో రమేష్‌చంద్ర, ఎంఈవో తిరుపతిరెడ్డి, ఏపీవో సత్యప్రకాష్, ఎంపీడీవో మల్లయ్య పర్యవేక్షించారు.

కాసిపేట: మండల వ్యాప్తంగా మొత్తం 2570 మంది వయోజనులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 1732 మంది రాసినట్లు ఎంపీడీవో అబ్దుల్ హై తెలిపారు. పరీక్షా కేంద్రాలను ఎంపీడీవో పరిశీలించారు. మండల కోఆర్డినేటర్ రాజ్‌కుమార్, గ్రామ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.



కాసిపేట: పరీక్ష రాస్తున్న వయోజనులు



వేమనపల్లి: ఎంపీడీవో తనిఖీ..

ఇంటర్వ్యూ

పత్తిలో సస్యరక్షణ తప్పనిసరి

అంశం : పత్తికి చీడపీడలు

ఆనందరావ్, వ్యవసాయాధికారి, వేమనపల్లి



వేమనపల్లి: పత్తిలో సస్యరక్షణ చర్యలు పటిష్ఠంగా చేపడితేనే అధిక దిగుబడి సాధ్యమవుతుందని మండల వ్యవసాయాధికారి ఆనంద్‌రావ్ సూచిస్తున్నారు. పంట ఏపుగా పెరిగిన నేపథ్యంలో సస్య రక్షణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'సాక్షి' ఆయనను పలకరించింది.

సాక్షి: పత్తి పంటకు సస్య రక్షణ చర్యలు.?

ఏవో: పత్తిలో కలుపులు తీయుట, అంతరకృషిలో భాగంగా దౌరలు తోలించటం, ఎరువులు వేయటం, పై మందులు పిచికారీ చేయించాలి.

సాక్షి: దోమ, గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గేందుకు.?

ఏవో: పత్తి చేలల్లో కలుపు లేకుండా ఉంటేనే దోమ, గులాబీ రంగు పురుగు ఉధృతి తగ్గుతుంది. గడ్డి అధికంగా ఉంటే ఆకులపై గుడ్లు పెట్టి పైరును ఆశించి పంటకు నష్టం కలుగజేస్తాయి. ఎప్పటికప్పుడు దౌర కొట్టించి చదునుగా ఉంచాలి.

సాక్షి: పిచికారీ మందులు ఏవి వాడొచ్చు.?

ఏవో: దోమ, గులాబీరంగు పురుగు నివారణకు క్లోరోపైరిపాస్ లేదా మోనోక్రోటాపాస్ ఎకరాకు 250- 300 గ్రాములు సరిపోయేలా పిచికారీ చేయించాలి.

సాక్షి: ఎరువుల వాడకంలో యాజమాన్యం పద్ధతులు.?

ఏవో: దౌర కొట్టిన అనంతరం యూరియా డీఏపీ వేయాలి. ఇప్పుడు రెండో దశలో ఎకరాకు ఒక బస్తా కాంప్లెక్స్ ఎరువు వేసుకోవాలి. సూక్ష్మ పోషకాలు అందేలా స్వర్ణఫాల్ లాంటివి పిచికారీ చేయించాలి.

గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వాలి

నెన్నెల: గ్రామీణ వైద్యులకు ప్రథమ చికిత్సలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి చట్టబద్ధత కల్పించాలని ఆర్ఎంపీల సంఘం జిల్లా సలహాదారులు కాచం పురుషోత్తం, అజీజ్, నియోజకవర్గ సభ్యుడు రాంసాగర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులకు ప్రత్యేక అనుమతులతో కూడిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.

428 జీవోలో ఉన్న 14,15, 16 కాలంలో పేర్కొన్న అంశాలు పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో నిరుపేదలకు సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు తిరుపతిరెడ్డి, నరేష్, రమేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గురువులకు ప్రణామం..

• జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఇద్దరు ఉపాధ్యాయుల ఎంపిక
• మంచిర్యాల నుంచి యోగేశ్వర్ • ఖానాపూర్ నుంచి కిషన్ • రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు • సెప్టెంబర్ 5న ప్రదానం

విద్యార్థులకు బంగారు భవితనిస్తూ.. సమాజ సేవలో భాగస్వామ్యమవుతూ.. పర్యావరణాన్ని పరిరక్షిస్తూ.. నిత్యం సమాజసేవలో భాగస్వాములవుతున్నారు.. ఆ ఉపాధ్యాయులు.. ప్రభుత్వం వారిని గుర్తించి జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసింది. వారి సేవలకు తగిన గుర్తింపు లభించింది. రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకోనున్న ఉమ్మడి జిల్లా నుంచి ఇద్దరు ఉపాధ్యాయులపై 'సాక్షి' ప్రత్యేక కథనం.

సేవ.. ఆయన తోవ

మంచిర్యాలసిటీ: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జీవశాస్త్రం స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు గుండేటి యోగేశ్వర్ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రాష్ట్రపతి చేతుల మీదుగా ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని వచ్చేనెల 5తేదీన అవార్డు అందుకోనున్నారు. జాతీమ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన యోగేశ్వర్‌కుడీఈవో డాక్టర్ కె.రవికాంత్‌రావు, ఎంఈఓ దాసరి శ్రీనివాస్, డీఈఓ కార్యాలయం ఉద్యోగులు, సిబ్బంది, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న యోగేశ్వర్

కుటుంబ నేపథ్యం..

యోగేశ్వర్ స్వగ్రామం మంచిర్యాల జిల్లాలోని చెన్నూర్. తండ్రి బసవయ్య చేనేత కార్మికుడు. తల్లి సమ్మక్క గృహిణి. భార్య అరుణ మంచిర్యాల ఆర్‌అండ్‌బీ శాఖలో సీనియర్ అసిస్టెంట్. పెద్ద కుమారుడు సాహిత్ యుఎస్‌ఏలో ఉద్యోగం చేస్తున్నారు. రెండో కుమారుడు వినీత్ సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్నారు.

చదువు–ఉద్యోగం..

ఇంటర్ వరకు చెన్నూర్, డిగ్రీ (బీఎస్సీ–బీజెడ్సీ) మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల, టీటీసీ వికారాబాద్, బీఎడ్ అన్నామలై యునివర్శిటీ(88–89), ఎంఈడీ అన్నామలై యునివర్శిటీ(90–91)లో విద్యనభ్యసించారు. 1987న ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిగా రామకృష్ణాపూర్ బాలుర హైస్కూల్‌లో మొదటిసారిగా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. స్కూల్ అసిస్టెంట్ జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా 2001లో పదోన్నతితో బెల్లంపల్లి టేకులబస్తీ ఉన్నత పాఠశాలలో నియామకమయ్యారు.

అవార్డులు..

- 2008లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిగా అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.
- 2006లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు.
- 2012లో జీవవైవిద్య అంతర్జాతీయ అవార్డు.
- పర్యావరణంపై మానవ అభివృద్ధి శాఖచే 2014, 2017లో అవార్డు
- 2009లో ఉత్తమ గ్రీన్‌కోర్ అవార్డు.
- 2010లో ఆదిలాబాద్ జిల్లా ఉత్తమ రంగస్థల నటుడి అవార్డు
- 2009లో హెచ్ఐవీ ప్రచారంపై జిల్లా స్థాయి అవార్డు
- 2008లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ డెలిగేట్ అవార్డు
- ఎన్‌సీసీ ఉత్తమ అధికారిగా 2003లో అవార్డు
- 2008లో గోల్డ్‌మెడల్, స్కాట్స్ అండ్ గైడ్స్ విభాగంలో 1991,1996లో వెండి పథకం అవార్డుతో ఉత్తమ అధికారిగా ఎంపిక.
- మన టీవీలో పర్యావరణ పరిరక్షణపై మట్టి వినాయకులనే పూజించాలనే అంశంపై ప్రసంగించే అవకాశం రావడం విశేషం.

బాధ్యత పెరిగింది..


గుండేటి యోగేశ్వర్

చేనేత కార్మికుడి కొడుకుగా జాతీయ స్థాయిలో అవార్డు అందుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. నా తల్లిదండ్రుల నాకోసం పడిన కష్టానికి తగిన ప్రతిఫలం వచ్చిందని భావిస్తున్నాను. అవార్డు నా వృత్తికి మరింత బాధ్యతను పెంచింది. విద్యార్థులకు సేవ చేయడంతోనే నాకు తృప్తి. నా వద్ద చదువుకుంటున్న విద్యార్థులు కూడా నాలాగే జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవాలని కోరుకుంటున్నాను.

సేవా దృక్పథం.. ఆయన నైజం


2014లో హోంమంత్రి చేతులమీదుగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటున్న కిషన్


కిషన్, పాతఎల్లాపూర్ పాఠశాల

ఖానాపూర్: ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తూ మరోవైపు సామాజిక సేవా రంగంలో రాణిస్తున్నారు ఖానాపూర్ మండల కేంద్రంలోని శాంతినగర్ కాలనీకి చెందిన ఉపాధ్యాయుడు వాల్గోట్ కిషన్. పాత ఎల్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. కడెం మండలంలోని దేవునిగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 1998లో ఉపాధ్యాయుడిగా మొదటిసారి విధుల్లో చేరి అనంతరం జరిగిన బదిలీల్లో కడెం మండలంలోని కొండుకూరు, లక్ష్మీసాగర్, పాత మద్దిపడగ పాఠశాలలో పని చేసి ప్రస్తుతం ఖానాపూర్ మండలంలోని పాత ఎల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.


అవార్డులు..

2009 నుంచి 2017 వరకు కిషన్ 10 అవార్డులు పొందారు.

- 2009లో ఏయిర్ ఇండియా ముంబై వారిచే ఏయిర్ ఇండియా బోల్ట్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2010లో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ రత్న అవార్డు.
- 2011లో రాష్ట్ర దళిత కళామండలి ఆధ్వర్యంలో ''ట్రూ ఇండియా '' అవార్డు.
- 2012లో తిరుపతికి చెందిన చెదలవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2013లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2014లో హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2015లో 'గ్లోబల్ టీచర్ రోల్ మోడల్ ' అవార్డు.
- 2015లో సర్వేపల్లి సంస్థ వారి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు.
- 2015 రాష్ట్ర అవతరణ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ సామాజిక ఉపాధ్యాయ అవార్డు.



శనివారం వరకు బాసర వద్ద గోదావరిలో నీటిమట్టం..



ఆదివారం సాయంత్రం ఉధృతంగా గోదావరి..

ఒక్కరోజులో ఎంత మార్పు..!

నిర్మల్‌రూరల్: కాలం కలిసి వస్తే.. క్షణంలో ఏదైనా జరగొచ్చు. ఇదిగో ఈ గోదారమ్మను చూడండి. మొన్నటిదాకా నీళ్లు లేక.. ఆకాశానికేసి ఆశగా చూసింది. రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షంతో ఒక్కసారిగా నిండిపోయింది. ఒడ్లను తాకుతూ పరవళ్లు తొక్కుతోంది. శనివారం వరకు ఎండినట్లున్న నది.. ఆదివారం సాయంత్రానికి నిండుగా మారింది.


సారంగాపూర్‌లో భారీ వర్షం


సారంగాపూర్‌లోని పంట పొలాల్లో నిలిచిన వర్షపు నీరు.. స్వర్ణ ప్రాజెక్టులో 1177 అడుగులకు చేరిన వరద నీరు(ఇన్‌సెట్లో)

సారంగాపూర్(నిర్మల్): సారంగాపూర్ మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో మండలంలోని ప్రధాన చెరువులు, కుంటల్లో భారీగా వరదనీరు వచ్చి చేరింది. స్వర్ణ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1183 అడుగులు. ఎగువప్రాంతం మహారాష్ట్రలోనూ కురిసిన భారీ వర్షానికి 5వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. దీంతో నీటిమట్టం ప్రస్తుతం 1177 అడుగులకు చేరుకుంది. మరో ఆరు అడుగుల నీరు చేరితే పూర్తిస్థాయి నీటిమట్టంతో ప్రాజెక్టు కళకళలాడనుంది. మండలంలోని బోరిగాం, ఆలూరు చెరువులు పూర్తిగా నిండుకుని అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆయా గ్రామాల్లో చెరువులు జలకళను సంతరించుకున్నాయి.


భైంసా: గతేడాది పొలాల సందడి(ఫైల్)


కెరమెరి: ఎడ్ల అలంకరణ సామగ్రి కొనుగోలు చేస్తున్న రైతులు


జైనూర్: పొలాల సందర్భంగా మార్కెట్లో రైతుల సందడి..

ఎడ్ల పండుగ..

• నేడు పొలాల అమావాస్య • ఎడ్లకు పూజలు, ప్రత్యేక అలంకరణ
• గ్రామాల్లో ఊరేగింపు • మార్కెట్లో పండుగ సందడి

ఆరుగాలం వ్యవ'సాయం' చేస్తూ.. రైతాంగానికి తోడుగా ఉండే మూగ జీవం ఎద్దు.. సాగు పనుల్లో ఎద్దు పాత్ర కీలకం.. ఆ కష్టాన్ని గుర్తించిన రైతులు ఎడ్లను దైవంగా భావించి ఏటా శ్రావణమాసం బహుళ అమావాస్య రోజు ప్రత్యేక పూజలు చేస్తారు. ఈ సంప్రదాయం పురాతన కాలం నుంచి వస్తోంది. ఎద్దును పూజించే పండుగ పొలాల సందర్భంగా 'సాక్షి' ప్రత్యేక కథనం..

భైంసా(ముథోల్)/కెరమెరి(ఆసిఫాబాద్)/జైనూర్(ఆసిఫాబాద్): శ్రావణమాసంలో వచ్చే చివరి పండుగ పొలాల. ఈ పండుగను గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు అత్యంత ఘనంగా జరుపుకుంటారు. పండుగకు ఒక రోజు ముందుగానే పల్లెల్లో ఎడ్లను శుభ్రంగా కడిగి ఇళ్లకు తీసుకువస్తారు. కొమ్ములకు రకరకాల రంగులు, వీపుపై రంగుల బొమ్మలు వేస్తారు. వీపుపై జూలు, మెడలో గంటలతో పాటు బహు సుందరంగా ఎడ్లను అలంకరిస్తారు. పొలాల పండుగ రోజు సాయంకాలం ఆంజనేయస్వామి ఆలయం చుట్టూ ఎడ్లను ఐదు సార్లు తిప్పుతారు. గ్రామ పటేల్ తోరణం తెంపితే గానీ ఎడ్ల జతలు గ్రామాల్లోకి వెళ్లే అనుమతి ఉండదు.

ఎడ్లకు నైవేద్యంగా...

దేవాలయాల్లో ప్రదక్షిణల అనంతరం ఇళ్లకు తీసుకువచ్చిన ఎడ్ల జతలకు రైతులు పూజలు చేసి ఆ రోజు చేసిన వంటకాల్ని నైవేద్యంగా తినిపిస్తారు. ఎడ్లు తిన్న వాటిని కుటుంబ సభ్యులు ఆరగిస్తారు. ఇది పురాతన కాలం నుంచి వస్తున్న ఆచారంగా పెద్దలు చెబుతున్నారు. ఎడ్లు లేని రైతులు కూడా తమతమ బంధువుల ఎడ్ల జతలను తీసుకవచ్చి పూజలు నిర్వహస్తారు. మరికొన్ని చోట్ల మట్టితో చేసిన ఎడ్లను పూజిస్తారు.

వ్యాధులు తీసుకు పోరా 'బడిగ'..

పొలాల అమావాస్య మరుసటి రోజు బడిగ పండుగ చేయడం ఆనవాయితీ. శ్రావణమాసంలో నెల రోజులు మాంసాహారాన్ని భుజించకుండా నియమ నిష్టలు పాఠించిన వారు మంగళవారం రోజు బడుగ పండుగ జరుపుకుని మాంసాహారం భుజిస్తారు. అనంతరం మాంసాహారం స్వీకరిస్తారు. ''ఈగలు, దోమలు, రోగాలు, తీసుకపోరా బడిగా'' అంటూ ఇంటి నుంచి కేకలు వేస్తూ.. రాత్రి చేసిన పిండివంటల నైవేద్యాన్ని తీసుకొని గ్రామ పొలిమెరకు వెళ్తారు. అక్కడ జమ్మిచెట్టుకు పూజలు చేసి నైవేద్యాన్ని ఆరగిస్తారు. ఆ రోజు నుంచి ఈగలు, దోమలు, వ్యాధులు పారిపోతాయని నమ్మకం.

బరువులు దించే కార్యక్రమం..

పొలాలకు ముందు రోజు భైంసా, నిర్మల్ ప్రాంతంలో బరువులు(ఉప్పులు) దించే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. బసవన్నలపై మోతుకనారలతో బరువులు దించుతారు. జీలకర్ర, ఎల్లిపాయలతో తయారుచేసిన కషాయాన్ని బసవన్నలకు తాగిస్తారు.

భువిపైకి శివుడు..

బసవన్నలను చూసేందుకు ఈ రోజు కైలాసనాథుడైన శివుడు, పార్వతీ, గంగాదేవీలతో భువిపైకి వస్తారని భక్తుల నమ్మకం. ప్రతీ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శివపార్వతులు ఉంటారని, బసవన్నలను చూసి వాటి బాధలను తొలగిస్తారని భక్తుల విశ్వాసం.

బసవన్నలకు హారతులు..

బసవన్నలను శుభ్రంగా కడిగిన తర్వాత గ్రామదేవతల చుట్టూ తింపుతూ 'హరహరమహాదేవ శంభోశంకరా'.. పార్వతీ ప్రతిహర మహాదేవ్'... అంటూ దేవుళ్లను రైతులు గుర్తుచేసుకుంటూ ముందుకువెళ్తారు. హనుమాన్ ఆలయాల వద్ద సామూహిక కల్యాణాలు జరిపించి బసవన్నలకు హారతులు ఇస్తారు. ఇళ్లలోనూ పూజలు చేస్తారు.

మార్కెట్‌లో సందడి...

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మార్కెట్లో పండుగ సందడి కనిపిస్తోంది. బసవన్నలకు అలంకరించే సామగ్రిని రైతులు కొనుగోలు చేస్తున్నారు. రైతులతో మార్కెట్ కళకళలాడుతోంది.

ఆలయాల్లో జనసందోహం..

పొలాల పండుగ సందర్భంగా ఉమ్మడిజిల్లా వ్యాప్తంగా ఆలయాలు కిటకిటలాడనున్నాయి. ఎడ్లను ఆలయాల చుట్టూ తిప్పేందుకు రైతులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు.

ఎడ్లే మా దైవాలు..

ఎడ్లు పని చేయడం వల్లనే మేం వ్యవసాయం చేయగల్గుతున్నాం. జీవనం సాగించగల్గుతున్నాం. ఎడ్లే మా దేవాలు.. మేం అనాదిగా పూజలు చేస్తున్నాం.

– సేర్ల రాములు శివునూర్, జైనథ్



పొరబాడుగ..

ఉట్నూర్‌రూరల్(ఖానాపూర్): గిరిజన గ్రామాల్లో ప్రజలు వ్యవసాయం చేస్తూ జీవిస్తారు. పచ్చని ప్రకృతి నడుమ వారి పొలాలు సుందరంగా కనిపిస్తాయి. గిరిజనులు సంతోషంగా సంబరంగా జరుపుకునే అతి పెద్ద పండుగ పొరబాడుగ. రెండు రోజులుగా ఈ ఉత్సవం నిర్వహిస్తారు. మొదటి రోజు 'పొర' అని రెండో రోజు 'బాడుగ' అని కొలాం భాషలో పిలుస్తారు. ఎడ్లను శుభ్రంగా కడిగి వాటి కొమ్ములకు రంగులు వేస్తారు. కొత్త ముకుతాడు, ఎడ్ల కాళ్లకు గజ్జెలు వివిధ వస్తువులతో అలంకరిస్తారు. ఎడ్లపై పసుపు హస్త ముద్రికలు వేస్తారు. సాయంత్రానికి నడిదమ్మ (ఊరిదేవత) వద్ద ఊరి జనం భక్తి కీర్తనాలు రాగయుక్తంగా పాడుకుంటారు. హర హర మహాదేవ్ అని వారి కొలాం భాషలో పాటలు ఉంటాయి. ప్రతి ఇంటి నుంచి హారతి నడిదమ్మ వద్దకు తీసుకొని వస్తారు. ఊరిలో పురుషులంతా కొబ్బరికాయలు కొట్టి పూజలు చేస్తారు. పూజ అనంతరం ఎడ్లనును 'నడిదమ్మ' వద్ద తిప్పుతారు.


అలంకరణలో బసవన్న

ప్రత్యేక సంప్రదాయం..

ఊరి దేలా (దేవరి) పిండితో అబ్బాలు డబ్బాలు (దీర్ఘచతురస్రాకారం)తో గీస్తారు. ఒకొక్క డబ్బాలో ఒక జత ఎడ్లను నిలబెడతారు. ఎద్దులకు మధ్య సందులో ఈ కుటుంబంలోని వ్యక్తి హారతి పట్టుకుని నిల్చుంటారు. ఊరి దేవర ముందుగా పసుపుతో తయారు చేసిన గోళాలలు (లడ్డు నిర్మాణాన్ని పోలి ఉంటాయి) పడేస్తారు. దీనిని కొలాం భాషలో (డుటి పేకాద్) అని పిలుస్తారు. దేవరి పిండి వంటలను తమ తమ ఎడ్లకు తినిపిస్తారు.

ఎడ్లకు నమస్కరించి..

ఎడ్లకు పిండి వంటలు నైవేద్యంగా పెట్టి నమస్కరిస్తారు. ఎడ్లు భుజించగా మిగిలిన ఆహారాన్ని ఊరి ప్రజలంతా 'కొందలే అంబల్'గా భక్తి భావంతో భుజిస్తారు. ఆ కార్యక్రమం ముగించిన అనంతరం తమ 'దెయ్యాల మూల' వద్ద వేదుర కర్ర (బాడియా) రెండు టేకు ఆకుల మధ్యలో బోనం (పిండి వంటలు)లను ముడికట్టి ఉంచుతారు. దానిని మురాతలే బోనంగా పిలుస్తారు. మరుసటి రోజు బాడుగ పండుగ నిర్వహిస్తారు.

పండుగ ప్రత్యేకత

తెల్లవారు జామున మేలుకొని ప్రతీ ఇంటా పురుషుడు జాగేయ్ మాతారి జాగేమ్ అని నినదిస్తారు. ఇళ్ల నుంచి జాగేయ మాతరి జాగేయ్ అనుకుంటూ బోనం పట్టి తడకలను తదితర వస్తువులతో ధ్వనిచేస్తూ బాడుగలను పట్టి నడిదమ్మ వద్దకు చేరుకుంటారు. ఊరిలోని పురుషులంతా తమ ఇళ్లలోంచి జాంగేయ్ మాతారి.. జాంగేయ మాతరి అంటూ శివం దగ్గరకు వెళ్తారు. ఆ తర్వాత మహిళలు నడిదమ్మ దగ్గర ఆవుపేడతో అలుకు చల్లుతారు. కొత్త చీపురుతో ఊడుస్తారు. మిగిలిన ఆవు పేడను ఊరి ముందు వడబోస్తారు.. శివం దగ్గర బాడుగలను క్రమ పద్ధతిలో పెడతారు. అనంతరం 'మాత్తరి మూర్తుల్' అనే దేవతకు నైవేద్యం సమర్పించి బోనంను విందుగా స్వీకరిస్తారు. విందు తర్వాత ఏడు రకాల ఔషధ మూలికలను సేకరించి ఇంటికి తీసుకొస్తారు. మొక్కలను నీటితో శుద్ధి చేసి ఇంట్లో భద్రపరుస్తారు. శివంకు వెళ్లిన వారు స్నానం చేసి గృహం లోపలికి ప్రవేశిస్తారు. మహిళలు, ఆవుపేడతో తమ గృహాన్ని శుభ్రపర్చి బాడుగ రోజున అనేక గ్రామాల నుంచి బంధువులు, కొత్త మనుష్యులు వస్తూ పోతూ పలకరిస్తుంటారు. ''బడుగ దినం'' రోజున సాయంత్రం రాత్రి పితృదేవతలకు నైవేద్యాలు సమర్పిస్తారు. బాడుగ రోజున ప్రతి గృహంలో మాంసాహారంతో కూడిన విందు ఉంటుంది. ఒకరి గృం నుంచి మరొకరి గృహం వద్దకు వెళ్లి పిండి వంటలను స్వీకరిస్తారు. దేవుళ్లకు సగాల వారీగా నైవేద్యం సమర్పిస్తారు.

పూర్వీకులు చుపిన దారిలో నడుస్తున్నాం..



ఎడ్లు రైతుకు స్నేహాలు. మా జీవితంలో వాటిని కుటుంబ సభ్యులుగా భావిస్తాం. దైవాలుగా పూజించాలని మా పూర్వీకులు చెప్పారు. మా ముందు తరాలకు మేం చెప్తాం. వారు చూపిన మార్గంలోనే నడుస్తున్నాం. వ్యవసాయం చేస్తూ ఆనందంగా జీవిస్తున్నాం.

– మడావి జంగు శివునూర్, జైనథ్